అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 16-2-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 8 సంచిక : 362 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల: 6.50

వశ్శిమ త్రిపురలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమైన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు...

జీఎస్టీ కార్యాలయం ముందు పోలీసుల పహారా...

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌పై విశ్వసనీయత కన్నా ఎక్కువే..

- ఐటీ దాడులు..అమెదనీయం కాదు : ప్రముఖ పాత్రికేయుడు ఎన్.రామ్
- ఇవి కచ్చితంగా ప్రతీకార దాడులే..

న్యూఢిల్లీ : బీబీసీపై ఐటీ దాడుల్ని ప్రముఖ పాత్రికేయుడు, 'ద హిందూ' మాజీ ఎడిటర్ ఇన్ చీఫ్ ఎన్.రామ్ తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయంగా మోడీ సర్కార్‌కు ఉన్న విశ్వసనీయత కన్నా..బీబీసీ విశ్వసనీయత చాలా చాలా గొప్పదని చెప్పారు. ప్రపంచ మీడియాలో బీబీసీ లాంటి సంస్థ మరోటి లేదన్నారు. ఇంతటి ప్రముఖ సంస్థను ఐటీ దాడులతో బెదిరించటాన్ని, వేధించటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. 'ఇండియా : ద మోడీ క్వశ్చన్' డాక్యుమెంటరీ చిదుదలను సహించలేక, కేంద్రం బీబీసీపై ప్రతీకారదాడులకు దిగిందని అన్నారు. బుధవారం ప్రముఖ ఆంగ్ల న్యూస్ పోర్టల్ 'ద వైర్'తో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బీబీసీని లక్ష్యంగా చేసుకొని కేంద్ర దర్యాప్తు సంస్థలు సాగిస్తున్న ఐటీ సర్వే..ప్రతీకార, కక్షసాధింపు తప్ప మరోటి కాదన్నారు. "ఇదెంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదు. ఐటీ సర్వే సోదాల పేరుతో జరిగేదంతా కూడా మీడియాపై సెన్సార్‌షిప్ తప్ప మరోటి కాదు. బీబీసీని బెదిరించడానికి జరిగిన దాడి. ఇలాంటి చర్యలకు బెదిరిపోయే సంస్థ కాదు బీబీసీ. సెన్సార్‌షిప్ కోసం జరుగుతున్న తతంగం ఇది. మూర్ఖుల ..9వ పే

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ హౌరాలోని త్యోతిబసునగర్ (శరత్‌చంద్ర ఆడిటోరియం)లోని కుమార్ షిరాల్కర్, సారంగధర్ హాజ్వాన్ వేదికపై బుధవారం ఘనంగా ప్రారంభమయ్యింది. అంతకుముందు సంఘం పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షులు రాఘవన్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. బెంగాల్లో వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభమైన అమరవీరుల టార్చ్ ర్యాలీలు ప్రదర్శనగా ఉదయం సభా ప్రాంగణానికి చేరుకున్నాయి. వాటిని నాయకులు విజయరాఘవన్, జిమన్‌బసు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య, ఏఐఏఎస్ నాయకులు హన్నన్ మొల్లా, విజూకృష్ణన్, సీవీటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అందుకున్నారు.

హౌరా నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

కార్మికవర్గం పేదలపై కేంద్రం నిరంతరం దాడి చేస్తున్నదనీ, దేశాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతూ కార్మికులు, వ్యవసాయ కార్మికులను అణగదొక్కుతున్నదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు విజయ రాఘవన్ విమర్శించారు. అధికారంలో ఉన్న బీజేపీ అనుసరిస్తున్న కుట్రపూరిత విధానాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. అప్పుడే సామాన్య ప్రజల మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కరోనా కాలాన్ని ప్రధాని మోడీ పెట్టుబడిదారులకు లాభాలు కుమ్మరించుకునేందుకు ఉపయోగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం

మాట్లాడుతున్న వెంకట్

కష్టజీవులపై దాడి

మోడీ సర్కార్ విధానాలపై ప్రజలు తిరగబడాలి

- విస్తృత పోరాటాలతోనే సామ్యాల మనుగడ
- వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలో వక్తలు

మాట్లాడుతున్న విజయరాఘవన్

వెంకట్ అధ్యక్షతలో పాల్గొన్న ప్రతినిధులు

ప్రధాన కార్యదర్శి వి.వెంకట్ మహాసభ నిర్వహణ కమిటీలను ప్రతిపాదించి వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. నాలుగు సంఘాల నుంచి సోహన్ర్ర (ప్రతినిధులు హజరయ్యారు. ఈ సందర్భంగా విజయరాఘవన్ అధ్యక్షోపన్యాసం చేశారు. మోడీ విధానాలతో దేశవ్యాప్తంగా పేదలు మరింత అట్టడుగు స్థాయికి వెళ్లిపోతున్నారని, వీరివునీర్లు అంతకంతకూ పెరుగుతున్నారని తెలిపారు. ఉపాధిలేనివారి సంఖ్య 17 కోట్ల నుంచి 35 కోట్లకు చేరిందని వివరించారు. కోవిడ్ కాలం పేదల జీవనంపై తీవ్ర ప్రభావం చూపిందనీ, పెట్టుబడిదారులు దోచుకునేందుకు మోడీ ప్రభుత్వం ఈ కాలాన్ని ఉపయోగించిందని అన్నారు. పేదలు, కూలీలు నరకయాతన అనుభవించారనీ, వారిని కేంద్రం ఆదుకోకపోగా వారిపట్ల అమానవీయ పద్ధతులు అనుసరించిందని విమర్శించారు. ఉపాధి కోల్పోయిన పేదలకు రాయితీలు ఇవ్వకపోగా వారి మరణాలకు కారణమైందని అన్నారు. ఇదేకాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ధనవంతుడిగా అదానీ ఎదిగాడని, మోడీ పూర్తి సహాయ సహకారాలతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వంపజీ వ్యవస్థను దెబ్బతీస్తున్నదనీ, ఉపాధి హామీని నీర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. ప్రవంచీకరణ విధానాలను మరింత వేగవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వరంగాన్ని పూర్తిగా అమ్మేస్తున్నారనీ, ఒకరిద్దరి చేతుల్లో పెడుతున్నారని అన్నారు. దీనికోసం పార్లమెంటరీ వ్యవస్థను నీర్వీర్యం చేస్తున్నారని తెలిపారు.

మతోన్మాద ఎజెండాతో దోపిడీ..

ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలను అన్ని రంగాల్లోకి తొచ్చిస్తున్నారని తెలిపారు. దోపిడీకి సహకరిస్తున్న బీజేపీ ప్రభుత్వం దాన్ని బయటకు రానీయకుండా ఉండేందుకు మత ఘర్షణలు రెచ్చగొడుతోందని వివరించారు. ఒకవైపు దేశంలో బీజేపీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే కేరళలోని వామపక్ష ప్రభుత్వం అక్కడి ప్రజలను ఆదుకునేందుకు ముందుకొచ్చిందని గుర్తుచేశారు. నగరు బదిలీ ద్వారా ఆకలి సమస్య లేకుండా చేసిందనీ, ఉపాధి కల్పించిందని అన్నారు. దీన్ని కూడా కేంద్రంలోని బీజేపీ తట్టుకోలేకపోతున్నదనీ, రకరకాల వేధింపులకు దిగుతున్నదని తెలిపారు. బీజేపీని గద్దె దించడమే ఏకైక ఎజెండాగా వ్యవసాయ కార్మికులు పోరాటం నిర్వహించాలనీ, ఈ క్రమంలో అందరినీ ..10వ పే

కొండగట్టుకు రూ.500 కోట్లు

ప్రపంచాన్ని ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుతాం..

- 850 ఎకరాల్లో విస్తరణ పనులు.. 86ఎకరాల్లో సువిశాల పార్కింగ్
- వేలాది మంది ఒకేసారి దీక్ష విరమించేలా వసతులు
- ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సూచనలు
- 25ఏండ్ల తరువాత తొలిసారి కొండగట్టును దర్శించుకున్న సీఎం కేసీఆర్
- కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు... మీడియా సహా అందరికీ అనుమతి నిరాకరణ

నవతెలంగాణ - కరీంనగర్
ప్రాంతీయ ప్రతినిధి / మల్యాల

"ప్రపంచాన్నే ఆకర్షించే ఆధ్యాత్మిక క్షేత్రంగా కొండగట్టు అంజన్న కేంద్రాన్ని రూపుదిద్దుతాం.. దేశంలో అతిపెద్ద హనుమాన్ క్షేత్రం ఎక్కడ ఉందంటే కొండగట్టు పేరు తలుచుకునేలా మారుస్తాం. మరో రూ.500 కోట్లు మంజూరు చేస్తాం. వేలాది మంది ఒకేసారి దీక్ష విరమించేలా వసతులు కల్పిస్తాం. 850 ఎకరాల్లో ఆలయ విస్తరణ, అభివృద్ధి చేపడుతాం. సువిశాలమైన పార్కింగ్ కోసం 86 ఎకరాలు కేటాయిస్తాం. ప్రమాదాలకు తావులేకుండా ఘాట్‌రోడ్డు నిర్మాణం సహా వుపుర్తి, అన్నదాన సత్రం, ..9వ పే

త్రిపురలో స్వేచ్ఛగా ఎన్నికలు జరపాలి

వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలి

- ఆస్తులు కోల్పోయినా, హత్యలకు గురైనా కార్యకర్తలు, ప్రజలు ఎర్రజెండాను వదల్లేదు
- వారి నుంచి మనమంతా స్ఫూర్తి పొందాలి : తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్రిపురలో నేడు జరిగే ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరపాలని కేంద్ర ఎన్నికల కమిషనర్‌ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. వామపక్షాలపై బీజేపీ హింసాదాడులను అరికట్టాలన్నారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి ఎస్సీకేలోని దొడ్డి కొమరయ్య హాల్‌లో సభ జరిగింది. నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో తమ్మినేని మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో బీజేపీ ప్రభుత్వం త్రిపురలో అప్రజాస్వామిక పద్ధతులు అనుసరిస్తోందని, ఆ పార్టీ దమనకాండను అరికట్టాలన్నారు. త్రిపురలో ప్రతిపక్షాలతోపాటు వారిని అభిమానే శక్తులను లేకుండా చేయాలని బీజేపీ దుర్మార్గపు ఆలోచన చేస్తుందన్నారు. ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి పట్టిన గతే బీజేపీ టీతకి వరిపానకు వదుతుందని హెచ్చరించారు. అదానీ ఆర్థిక అవకతవకలపై హిండెన్ బర్గ్ వెల్లడించినా.. బీజేపీ ..9వ పే

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ : అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణకు ఆదేశించాలంటూ సుప్రీంకోర్టులో వరు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఈ తరుణంలో కాంగ్రెస్ నాయకురాలు జయా ఠాకూర్ వేసిన పిటిషన్‌నూ పరిగణలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం ఈ నెల 17న విచారించేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరుతూ ఆమె తరుపు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, ..9వ పే

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

మార్చి 13న పోలింగ్

- ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీసర్ల నియామకం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్‌ను గురువారం జారీచేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. ఈనెల 23న నామినేషన్ల చివరి తేదీ కాగా, 24న స్క్రూటీ, 27న నామినేషన్ ..9వ పే

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

కర్నాటక బీజేపీ చీఫ్ నళిన్ కుమార్ కాతీల్ విద్వేష ప్రసంగం

- వారిని వెంటాడి...వెంటాడి చంపాలని పిలుపు

న్యూఢిల్లీ : కర్నాటకలో విద్వేష ప్రసంగాలకు బీజేపీ నాయకులు ఆజ్యం పోస్తున్నారు. ఒక వర్గం వారిని లక్ష్యంగా చేసుకొని హింసువుల్ని రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్‌ను వెంటాడి...వెంటాడి చంపాలని కర్నాటక రాష్ట్ర బీజేపీ నళిన్ కుమార్ కాతీల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొప్పాల జిల్లాలో యెల్‌బుర్గాలో బుధవారం జరిగిన ఒక సభలో కాతీల్ మాట్లాడుతూ, "మనమంతా (శ్రీరాముడి భక్తులం. టిప్పు సుల్తాన్‌కు కాదు. మీరంతా టిప్పు సుల్తాన్‌ను ఆరాధిస్తారా? (శ్రీరాముడ్ని ఆరాధిస్తారా? చెప్పండి. ఈ రాష్ట్రానికి కావాల్సింది హనుమంతుడి భక్తులు. టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ కాదు. టిప్పు సుల్తాన్ భక్తులు, ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు. వెంటాడి చంపేయండి" అంటూ తీవ్రమైన ..9వ పే

పట్టాలు తప్పిన గోదావరి

తప్పిన పెనుముప్పు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అంకుషాపూర్‌వద్ద ఘటన

నవతెలంగాణ - ఘట్‌కేసర్

గోదావరి ఎక్స్‌ప్రెస్ (12727) రైలుకు పెను ప్రమాదం తప్పింది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న రైలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్‌కు చేరుకోగానే పట్టాలు తప్పింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరిపీల్చుకున్నారు. వివరాల్లోకెళ్తే.. మంగళవారం సాయంత్రం 5.25 గంటలకు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం ఉదయం 6.09 గంటలకు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలోని అంకుషాపూర్ వద్దకు చేరుకోగా ప్రమాదవశాత్తు 6 బోగీలు అదుపు తప్పాయి. ఎస్1 నుంచి ఎస్4 తో పాటు 2 జనరల్ బోగీలను పట్టాలు తప్పాయి. రైలు పట్టాలు తప్పగానే పెద్ద శబ్దం రావడంతో ప్రయాణికులంతా ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. సమాచారం తెలుసుకున్న రైల్వే అధికారులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అదుపు తప్పిన 6 బోగీలను ఉదయం 8 గంటలకు రైల్వే అధికారులు విడదీసి ..9వ పే

నవతెలంగాణపై స్పందన ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పిన సూచనగా, సూచనా, కుప్పుగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న వివరాలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అజ్ఞాతాయం పంపవలసిన మా అడ్రస్ : సుందర, నవతెలంగాణ తెలుగు పైలీ, ఎం.పాక్ భవన్, షాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీస్ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ధరణి పేరుతో భూ దందాలు

సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలి

- దొంగల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి : హాత్ సే హాత్ పాదయాత్రలో రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ జోన్
రాష్ట్రంలో ప్రజా సంక్షేమ సంపదనంతా అందించేం దుకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రాబోవు ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రేవంత్ రెడ్డి చేవట్టిన 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల, కొత్తవాడ, ధర్మాపురం, విసునూరు, పాలకుర్తి వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అధ్వర్యంలో పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మోసగాళ్ళ, దొంగలు పాలిస్తున్నారని ఆరోపించారు. పొరుపులు గడ్డ పాలకుర్తి నేడు అవమాన నికి గురవుతుందని అన్నారు. టీపీసీలో అన్ని పదవులు అనుభవించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు.. నమ్మిన వ్యక్తులను, పార్టీని మోసం చేయడంలో ఘనుడని విమర్శించారు.

ధరణి పేరుతో భూ దందాలకు పాల్పడి వేలాది ఎకరాల భూములను ఆక్రమించుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇందిరాను పాలకుర్తిలో ఎగురవేసి ఎర్రబెల్లిని ఇంటికి సాగనంపడంపై ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన రిజర్వాయర్ పనులు నేడెవి పూర్తి కాలేవని, కుమ్మక్క కోసమే నిధులను రెడ్డింపు చేశారని ఆరోపించారు. పాలకుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తే ఇప్పుడు యువతకు ప్రభుత్వేతర్వ వస్తుందనే అక్కసుతో మంజూరుకు కృషి చేయడం లేదన్నారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేస్తామని, ఏకకాలంలో రూ.2 లక్షల వంట రుణాలను మాఫీ చేస్తామని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అందిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తామని, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు. చివరలో.. పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మి శోభారాణి, కుమారిరావు, డీసీసీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి, టీపీసీసీ మెంబర్ డాక్టర్ ఆకుల లక్ష్మీనారాయణ నాయక్, సీనియర్ నాయకులు దొమ్మాటి సాంబయ్య బల్ల్యూరి వెంకట్, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రమణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక నర్సయ్యారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

HDFC BANK
We understand your world
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్(వెస్ట్), ముంబయి-400 013 మరియు మీ యొక్క ఒక కార్యాలయం : సెక్షన్ 9(3)(బి)లో మినీమమంటే ఎమ్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్, పెండలే అండస్ట్రు ఇ-సేంబ్ బిల్డ్ స్థానమ్, కంజుమార్గ్ (ఈస్ట్), ముంబయి-400 042.

మెహదీపట్నం బ్యాంగ్ బాబులిట్ మిద్ద జాతకాలు వెల్లిన మెహబూబాబాద్ మెలబలబడిన సమీపంలం మలబడి బహిరంగ ప్రకటన

నగర పిల్లాళ్ల హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్ ("ది బ్యాంక్") యొక్క రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వద్ద తనఖాపెట్టి రుణ సౌకరాలనిమిత్తమైన ప్రస్తుత ఆస్తులకు ప్రస్తుతం రుణంలో రూపంలో రుణం కొరకుగా పొందిన నిమిత్తమైనట్లు సంబంధించి నగర పిరంగా చూపబడినది.
లోన్ ఆఫీసులో ప్రవాసం బాలా ఉన్న మెలాన్ని తిరిగి చెల్లించలేదని రుణగ్రహీత విధంచిన అరకలంగా, నగర పిల్లాళ్ల రుణ భాత సంబన్ధ పిలిబిల్లలో ప్రకటించగలదు. నగర పిల్లాళ్ల రుణగ్రహీతలకు బ్యాంక్ నుండి అనేక నోటీసులు మరియు ఆగినవి, దినాంగా మరియు ఫోన్ కాల్స్ ద్వారా మాట్లాడిన విషయం వారికి తెలియచేసినప్పటికీ బకాయిలు బాకాయి ఉన్నందున ఈ నగర పిల్లాళ్ల రుణ భాతాలను సంబంధించి నగర పిల్లాళ్ల రుణ భాతాలను ఆగస్టు 16 మెలాన్ని 7 రోజులపైన తిరిగి చెల్లించకపోయినట్లయితే బ్యాంక్ వారు ఈక్రిం వారాలి వారీ రోజుకుంగా తప్పకుండా చెల్లించవలసిందిగా తెలియజేయడమైనది. ఇట్లు
తేదీ: 16-02-2023 సం/-
ప్రదేశం: తెలంగాణ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్

క్ర.సం.	లోన్ అకౌంట్ నంబర్	రుణగ్రహీత పేరు	EMI, ఫిబ్రవరి,2023 నాటికి కలిగి ఉన్న మొత్తం రూ.లో	తేదీ నోటీసు జారీ
1	XXXX3004	పల్లపోరు సత్యనారాయణ రావు	75,159.67	14, ఫిబ్రవరి,2023
2	XXXX3099	తోట వెంకట నాగ భాస్కర రావు	306,585.13	14, ఫిబ్రవరి,2023
3	XXXX0276	ఎన్ సోమశేఖర్	90,714.61	14, ఫిబ్రవరి,2023
4	XXXX1483	ప్రవీణ్ కుమార్ సిద్ధాంతి	2,025.15	14, ఫిబ్రవరి,2023
5	XXXX0115	బండిరా ప్రసాద్ కొంపు	311,319.81	14, ఫిబ్రవరి,2023
6	XXXX2570	కుమార్ బ్యాంకుంబర్ అల్లాని	123,270.48	14, ఫిబ్రవరి,2023
7	XXXX9329	గొల్ల కేల	70,677.97	14, ఫిబ్రవరి,2023
8	XXXX2406	నరేష్ కుమార్ మహేశ్వరి	896,922.30	8, ఫిబ్రవరి,2023
9	XXXX4797	ఎన్ ని గీతా సుధా	248,377.03	14, ఫిబ్రవరి,2023
10	XXXX2692	బొల్ల వల్లరి	1,774,376.40	14, ఫిబ్రవరి,2023

బిజినెస్

ఎగమతులు డీలా



- ఎగిసిన వాణిజ్య లోటు

న్యూఢిల్లీ: భారత ఉత్పత్తులకు విదేశాల్లో గిరాకీ తగ్గుతోంది. మరో వైపు ప్రపంచ దేశాల ఉత్పత్తులలో పోటీ పడలేకపోవడం, గ్లోబల్ డిమాండ్ లోనూ స్తబ్ధత నేపథ్యంలో ప్రస్తుత ఏడాది జనవరిలో దేశ ఎగుమతులు 6.58 శాతం వతనమై 32.91 బిలియన్ డాలర్లకు పరిమిత మయ్యాయి. దిగుమతులు 3.63 శాతం తగ్గి 50.66 బిలియన్ డాలర్లుగా వోటు చేసుకున్నాయి. దీంతో వాణిజ్య లోటు 17.75 బిలియన్ డాలర్ల కు ఎగిసి.. 12 మాసాల గరిష్ట స్థాయికి చేరింది. 2022 జనవరిలో వాణిజ్య లోటు 17.42 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఏప్రిల్ నుంచి జనవరి కాలంలో భారత నరుకు ఎగుమతులు 8.51 శాతం పెరిగి 369.25 బిలియన్ డాలర్లుగా నమోదు య్యాయి. ఇదే కాలములోని దిగుమతులు ఏకంగా 21.89 శాతం ఎగిసి 602.20 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో గడిచిన వవి మాసాల్లో దేశ వాణిజ్య లోటు 233 బిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. 2022 డిసెం బర్‌లో ఎగుమతులు 12.2 శాతం తగ్గి 34.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గడిచిన పవి మాసాల్లో ముఖ్యంగా ఇంజనీరింగ్, ముడి ఇనుప ఖనిజం, ప్లాస్టిక్, లినోలియమ్, రత్నాలు, ఆభరణాల ఎగుమతుల్లో ప్రతికూల వృద్ధి చోటు చేసుకుంటే వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గడిచిన ఏప్రిల్- జనవరి కాలంలో బంగారం దిగుమతులు 11.26 శాతం తగ్గి 29 బిలియన్ డాలర్లుగా వోటు చేసుకున్నాయి. ఇంతకుముందు ఏడాది ఇదే కాలం లో వసిడి దిగుమతులు 40.35 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

రుణాలపై వడ్డీ రేట్లు పెంపు

- ఎస్బీఐ పైసా సవరింపు • ఎస్బీఐ వెల్లడి

న్యూఢిల్లీ : రేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) రుణాలపై వడ్డీ రేట్లను పెంచింది. ఆదే విధంగా సిక్స్‌డ్ డిపాజిట్లపైనా వడ్డీ రేట్లను సవరించుతూ నిర్ణయం తీసుకుంది. గతవారం ఆర్బీఐ రెపోరేటును మరో 25 బేసిస్ పాయింటు పెంచి 6.50 శాతానికి చేర్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఎస్బీఐ తాజా రుణాలపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు (0.10%) పెంచింది. ఈ రేట్లు తక్షణమే అమల్లోకి వస్తాయని ఎస్బీఐ బుధవారం వెల్లడించింది. దీంతో ముడు నెలల గడువు గల రుణాలపై ఎంసీఎల్‌ఆర్ 8 నుంచి 8.10 శాతానికి పెరిగింది. ఆరు నెలలు, ఏడాది గడువు గల రుణాలపై ఎంసీఎల్‌ఆర్ 8.40, నుంచి 8.50 శాతానికి చేర్చింది. గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ఈ రేట్లు అమల్లో ఉంటాయి. సిబిల్ స్కోర్ ఆధారంగా ఆయా వ్యక్తులకు బ్యాంక్‌లు వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. సిబిల్ స్కోర్ 800 పాయింట్లు అంతకంటే ఎక్కువగా ఉంటే గృహ రుణాలపై కనిష్ట వడ్డీరేటు 9.15 శాతం అమలు అవుతుంది. రిన్యు పెరిగినా కొద్ది వడ్డీ రేట్లు పెరుగుతాయి. సిబిల్ స్కోర్ 750 -799 మధ్య ఉంటే వడ్డీరేటు 9.25 శాతం, సిబిల్ స్కోర్ 700-749 మధ్య ఉంటే వడ్డీరేటు 9.35 శాతం, 650-699 మధ్య ఉంటే వడ్డీరేట్లు 9.45 శాతంగా నిర్ణయిస్తారు. మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ఆఫర్లలో వడ్డీ రేట్లలో తగ్గుదల ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్(ఎఫ్‌డీ) ను ఆశ్రయించడానికి ఇష్టపడని వారికి ఎస్బీఐ వడ్డీ రేట్లను పెంచింది. రూ.2 కోట్ల లోపు ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. బ్యాంకు 400 రోజుల నిర్దిష్ట కాలావ్యవధి ఎఫ్‌డీ పథకంపై గరిష్ఠంగా 7.10 శాతం వడ్డీ అందించనున్నట్లు వెల్లడించింది. ఈ పథకం 2023 మార్చి 31 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల కాలవ్యవధి గల ఎఫ్‌డీలపై 3 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీని అందిస్తోన్నట్లు ఎస్బీఐ పేర్కొంది. సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.5 శాతం వడ్డీ రేటును అందించాలని నిర్ణయించింది.

రెండేండ్లలో జీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ విలీనం

న్యూఢిల్లీ : వచ్చే ఏడాది మధ్యంత నాటికి ప్రభుత్వ రంగ టెలికం కంపెనీలు బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌లు విలీన ప్రక్రియ పూర్తి కావొచ్చని టెలికం శాఖ తెలిపింది. ఇందుకోసం న్యాయ సమ్మతం ఎదుర్కోవడానికి కన్సల్టింగ్ సంస్థ అడ్డైజరీను నియమించుకోనున్నట్లు తెలిపింది. ఈ విలీన ప్రక్రియ ముందుకు సాగడానికి ఎంటీఎన్ఎల్‌లను డిలిస్టింగ్‌ను చేయనున్నట్లు పేర్కొంది. ఈ రెండు సంస్థలను విలీనం చేయడానికి రశ్మ్ర కాలం నుంచి టెలికం శాఖ ప్రయత్నిస్తోంది. ఎంటీఎన్ఎల్ ప్రస్తుతం ఢిల్లీ, ముంబయిలో మొబైల్ నెటవర్క్ సేవలనందిస్తుంది.

దక్షిణాఫ్రికా టూరిజంలో హైదరాబాద్ కీలకం

హైదరాబాద్ : దక్షిణాఫ్రికా వ్యాపారాభివృద్ధిలో హైదరాబాద్ కీలకంగా ఉందని దక్షిణాఫ్రికా టూరిజం ఎంతశఉంటుందని హెడ్ సౌత్ సీసీస్పా ఎన్నాని పేర్కొన్నారు. భారత దేశ మార్కెట్‌లో తమకు హైదరాబాద్ మూడో అతిపెద్ద ఆధారంగా ఉందని పేర్కొన్నారు. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణాఫ్రికా 2022లో భారతీయులకు ప్రముఖ ప్రయాణ గమ్యస్థానాలలో ఒకటిగా అవతరించిందన్నారు. తమ దేశాన్ని తదువరి పాపుల గమ్యస్థానంగా ఎంచుకుంటున్నారన్నారు. గత ఏడాదితో పోలిస్తే భారత్ నుంచి ప్రయాణికులు 200 శాతానికి పైగా పెరిగారన్నారు. గతేడాది నవంబర్ వరకు దాదాపు 50,000 మంది భారతీయులకు స్వాగతం పలికా మన్నారు. ఈ వృద్ధిని మరింత పెంచడానికి, దక్షిణాఫ్రికా టూరిజం ప్రభువరి 19 నుంచి 16 మధ్య ప్రధాన నగరాలైన కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, ముంబయిలలో రోడ్ షోలను నిరహిస్తుందన్నారు.

పిట్టీ ఇంజనీరింగ్ లాభాల్లో వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో పిట్టీ ఇంజనీరింగ్ నికర లాభాలు 5 శాతం పెరిగి రూ.12.13 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.11.60 కోట్ల లాభాలు నమోదు చేసినట్లు ఆ కంపెనీ పేర్కొంది. ఇదే సమయంలో రూ.265 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ3లో 10 శాతం తగ్గి రూ.239 కోట్లుగా వోటు చేసుకుంది. కాగా ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ.1.50 డివిడెండ్‌ను ప్రతిపాదిస్తూ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపారు.

మేక్ మై ట్రిప్ 300 పైగా ప్యాకేజీలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ మేక్ మై ట్రిప్ షెషన దంపతుల కోసం 300 పైగా కస్టమైజ్ హనీమూన్ ప్యాకేజీలను అందు బాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 26 గమ్యస్థానాలు ఉన్నాయని పేర్కొంది. ఇందులో విభిన్నరకాల బడ్జెట్ ప్యాకేజీ లున్నాయని పేర్కొంది. దేశీయంగా రూ.24,999 నుంచి, అంతర్జాతీయం గా రూ.44,999 నుంచి ప్యాకేజీలు ప్రారంభమవుతాయని పేర్కొంది.

పెరిగిన ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ అమ్మకాలు

హైదరాబాద్ : ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ 2022 డిసెంబర్‌లో ముగిసిన త్రైమాసికంలో 248.87 శాతం వృద్ధితో రూ.4.43 కోట్ల లాభాలు సొంచింనట్లు తెలిపింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో 1.27 కోట్ల లాభాలు ఆర్జించింది. ఇదే సమయంలో రూ.48.86 కోట్లుగా ఉన్న నికర అమ్మకాలు.. క్రితం త్రైమాసికంలో 36.48 శాతం పెరిగి రూ.66.68 కోట్లకు చేరాయి.

లఖింపూరి ఖేరి కేసు

మరో 8మందికి మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ : లఖింపూర్ ఖేరి కేసులో 8మంది నిందితులకు అలహాబాద్ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అక్టోబర్ 3, 2021న లఖింపూర్ వద్ద చోటుచేసుకున్న హింసలో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు హత్యకు గురయ్యారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 8మంది నిందితులకు అశ్వి బెంచ్ దర్శనానం మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. కేంద్ర సహాయ మంత్రి కుమారుడు, ప్రధాన నిందితుడు ఆశిష్ మిశ్రా సైతం ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నాడు. ఉత్తరప్రదేశ్, న్యూఢిల్లీలో ఎండరూడు సుప్రీంకోర్టు ఆదేశాలతో కూడిన బెయిల్ మంజూరుచేసిన. తాజాగా బెయిల్ పొందిన వారిలో మాజీ కేంద్రమంత్రి అఖిలేష్ దాస్ మేనల్లుడు అంకిత్ దాస్ కూడా ఉన్నాడు. ఆశిష్ మిశ్రాకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల్ని ఆధారంగా చేసుకొని నిందితులు అలహాబాద్ కోర్టులో పిటిషన్ వేశారు. దీన్ని విచారణ జరిపిన జస్టిస్ రాకేశ్ సింగ్ చౌహాన్ ధర్మాసనం 8మంది నిందితులకు కూడా మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేసింది. బాధితుల తరపు వారెలు వినిపించిన న్యాయవాదుల బృందం నిందితులకు బెయిల్ ఇవ్వరాదంటూ కోర్టును కోరింది. కేసును తదువరి విచారణలో మధ్యంతర బెయిల్‌పై విచారణ జరుపుతామని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు నిందితుల బెయిల్ గడువు పెంచాలా? లేదా? అన్నది నిర్ణయిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. పాగు చట్టాలకు వ్యతిరేకంగా లఖింపూరి వద్ద అక్టోబర్ 3, 2021న రైతులు పెద్ద సంఖ్యలో నిరసనలు చేపట్టారు. శాంతియుతంగా నిరసనలు చేపడుతున్న రైతులు, అక్కడికి వచ్చిన జర్నలిస్టులపైకి కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా, అతడి అనుచరులు దాడికి తెగబడ్డారు. తాను నడుపుతున్న మహీంద్రా థార్ వాహనంతో నిరసనకారులపైకి దూసుకెళ్లాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ అనేకమంది రైతులు చనిపోయారు. దీంతో అశ్లడ ఉద్రిక్త వాతావరణం నెలకొని..పెద్ద ఎత్తున హింసకు దారితీసింది. ఈ కేసులో ఆశిష్ మిశ్రా, ఆయన మద్దతుదారులు నిందితులుగా చేర్చొంటూ పోలీసులు అరెస్టు చేశారు.

ఇటుక బట్టీల్లో దారుణం

- బాలికలపై లైంగిక వేధింపులు
- జీతాలివ్వకుండా ఇబ్బందులు
- 72 మంది ఒడిషా లేబర్‌తో వెట్టిచాకిరీ
- ఒడిషా సీఎంకు ఫిర్యాదు చేసిన కార్మికులు
- అక్కడి నుంచి సంగారెడ్డి కలెక్టర్‌కు ఈ-మెయిల్
- విచారించిన లేబర్ అధికారులు

నవతెలంగాణ-షెంకర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇటుకబట్టీల్లో దారుణం జరిగింది. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం దర్గాతండాలో ఇటుకబట్టీ నిర్వహించే యజమాని దాష్టీకానికి ఒడిషా కార్మికులు బలిపశువులయ్యారు. కార్మికులతో వెట్టి చేయిస్తూ ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వైల్డ్ ప్రొటక్షన్, కార్మిక శాఖ అధికారులు వెలిసి విచారణ ప్రారం.. దర్గా తండాకు చెందిన నర్సంచ్ ఎస్ఆరోకే (బ్రిక్) పేరిట నిర్వహించే ఇటిక బట్టీల్లో పనిచేసేందుకు ఒడిషాకు చెందిన 72 మంది కార్మికులను తీసుకొచ్చారు. ఏడు నెలలుగా బట్టీల్లో పనిచేయిస్తున్నారు. నాలుగు నెలలుగా కార్మికులకు జీతాలివ్వకుండా యజమాని ఇబ్బందులకు గురి చేశారు. ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికుల కుటుంబాల్లో మైనర్ పిల్లలు కూడా ఉన్నారు. వేసవాలివ్వకపోవడమే కాకుండా మైనర్లు అయిన అవివాహిత పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడటంతో విసుగు చెందిన కార్మికులు ఒడిషా సీఎంకుకు ఫిర్యాదు చేశారు.

కార్మికుల ఫిర్యాదుకు స్పందించిన ఒడిషా అధికారులు.. తెలంగాణ రాష్ట్ర సీఎస్, కార్మిక శాఖ అధికారులకు మెయిల్ రూపంలో ఫిర్యాదు చేశారు. దీంతో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.శరత్‌కు రాష్ట్ర అధికారుల నుంచి మెయిల్ వచ్చింది. వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా లేబర్ అధికారులు, ఛైల్డ్ సంక్షేమ, ఛైల్డ్ ప్రొటక్షన్ అధికారులు యాదయ్య, రత్నం, నవనీతతో పాటు నారాయణఖేడ్ పోలీసులు బుధవారం ఇటుకబట్టీ వద్ద విచారించారు. ఒడిషా కార్మికుల్ని కలిసి యజమాని పెట్టిన ఇబ్బందుల గురించి ఆరా తీశారు. జీతాలివ్వకుండా ఇబ్బందుల కు గురి చేయడం, బెదిరింపచేయడం కాకుండా ఏడుగురు బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కార్మికులు వివరించారు. విచారణకు వచ్చిన అధికారులు ముందు బాధిత కార్మికులు గోదు వెళ్లకోసుకున్నారు. కార్మికులు చెప్పిన వివరాలను పరిశీలించిన అధికారులు ఎస్ఆరోకే (బ్రిక్) ఇటుకబట్టిని సీజ్ చేశారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నసీంకి ఫిర్యాదు మేరకు ఇటుకబట్టి యజమానితో పాటు మరో ముగ్గురిపై బాల కార్మిక చట్టాల ఉల్లంఘనతో పాటు లైంగిక వేధింపులకు సంబంధిం చిన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇటుకబట్టిలో పనిచేస్తున్న 72 మంది కార్మికుల్ని అధికారులు ఒడిషాకు పంపారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా ఖనిజ రాయల్టీయము, వరంగల్
ఇ-ఆక్షన్ ప్రకటన

ఖనిజ అభివృద్ధి చరుగుల 2022-23లో నర్సంపేట రేంజ్ పరిధిలో జిల్లా ఆళ్ళగిర నల్లపల్లి పెద్దపల్లి వల్లిపల్లి/ చిట్యాల్ రేంజ్ పరిధిలో కొండ ఇసుక క్వారీల నిర్వహణ కోసం ఇ-ఆక్షన్‌ను ఆన్‌లైన్‌లోనుంచుచున్నది. పూర్తి వివరమ ప్రకటన కొరకు, ఇ-ఆక్షన్ తేదీలకు https://tender.telangana.gov.in ఎడి సైట్ ను తేది 16.02.2023 నుండి 24.02.2023 వరకు సంప్రదించగలరు. ఆతర వివరమల కొరకు సూపరింటెండెంట్ - 98485 19551, డిక్కిలకి అధికారి - 9398810058 చూచగలరు.
సం/- జిల్లా ఖనిజ అభివృద్ధి అధికారి
DIPR R.O.No. 3519 - DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
ఖనిజాభివృద్ధి శాఖ డైరెక్టరేట్, హైదరాబాద్
ఎగుమతిదారుల ఎంపిక ప్రకటన

ఖనిజాభివృద్ధి చట్టం 1957 మరియు ఖనిజాభివృద్ధి నిబంధనలు 2015 ప్రకారం ఖనిజాల ఎగుమతి కొరకు ఎగుమతిదారుల ఎంపిక కొరకు ఆన్‌లైన్ ఇ-ఆక్షన్ ప్రకటన జారీ చేయడమైనది. ఆసక్తి గల ఎగుమతిదారులు ఈ ప్రకటనకు సంబంధించిన వివరాలను https://tender.telangana.gov.in అనే వెబ్‌సైట్ నందు చూడగలరు. ఆసక్తి గల ఎగుమతిదారులు ఈ ప్రకటనకు సంబంధించిన వివరాలను https://tender.telangana.gov.in అనే వెబ్‌సైట్ నందు చూడగలరు. ఆసక్తి గల ఎగుమతిదారులు ఈ ప్రకటనకు సంబంధించిన వివరాలను https://tender.telangana.gov.in అనే వెబ్‌సైట్ నందు చూడగలరు.
సం/- డైరెక్టర్, ఖనిజాభివృద్ధి
DIPR R.O.No.3518-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
ఇ-వేలం/ఇ-టెండర్ ప్రకటన

ఎన్‌ఐటి నెం.09/ఇఓ/ఎడిఓ/ఇఇ/ఇఇ&ఎడిఓ/2022-23 తేదీ:09-02-2023
ఎన్‌ఐటి నెం.01 నుండి 02/2022-23 ఇ-వేలం/ఇ-టెండర్ తేదీ:09-02-2023
1.ఖమ్మం జిల్లాలు కొత్తగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలో అటవీయం కిన్నెసాని పాయ అప్‌స్ట్రీమ్ ఇసుకలో గుర్తించబడిన 0.03 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు పాల్వంచ రెవెన్యూ డివిజన్ పరిధిలో పాల్వంచ మండలంలో గుర్తించబడిన 0.03 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు కొత్తగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలో కొత్తగూడెం మండలంలో గుర్తించబడిన 0.03 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు అశ్వారావుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో అశ్వారావుపేట మండలంలో గుర్తించబడిన 0.03 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ రెవెన్యూ డివిజన్ పరిధిలో పాల్వంచ మండలంలో గుర్తించబడిన 0.03 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు కొత్తగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలో కొత్తగూడెం మండలంలో గుర్తించబడిన 0.03 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు అశ్వారావుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో అశ్వారావుపేట మండలంలో గుర్తించబడిన 0.03 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ రెవెన్యూ డివిజన్ పరిధిలో పాల్వంచ మండలంలో గుర్తించబడిన 0.03 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం మరియు కొత్తగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలో కొత్తగూడెం

'ఎమ్మెల్సీ' ఫైట్..

హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

- 29,591 ఓటర్ల గుర్తింపు
- టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యే ప్రధాన పోటీ
- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి : మాణిక్‌రెడ్డి
- ఉద్యమ నాయకుడు మాణిక్‌రెడ్డిని గెలిపించండి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మరో ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే ఓటర్ లిస్టును తయారు చేసి ఎన్నికల నియమావళిని ప్రకటించగా.. గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎన్నికల్లో 29,591 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవాలన్న లక్ష్యంతో టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి పోటీలో ఉండగా.. పీఆర్టీయూ, మరికొన్ని ఇతర ఉపాధ్యాయ సంఘాలు సైతం ఎన్నికల బరిలో నిలుస్తున్నాయి. ప్రజాసంఘాలను కాపాడుకోవాలని ఉద్యమాలు చేసే సంఘం టీఎస్ యూటీఎఫ్ సంఘమని నాయకులు తెలిపారు.

హైదరాబాద్- రంగారెడ్డి - మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికకు సంబంధించి గురువారం నోటిఫికేషన్ రానుండటంతో ప్రచారం తారాస్థాయికి చేరుకున్నది. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో 29,501 ఓటర్లు ఉన్నారు. ప్రతి మండలానికీ ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.మార్చి 13న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు చాలా రోజుల నుంచి ప్రచారాన్ని చేస్తున్నారు. టీఎస్ యూటీఎఫ్ నుంచి మాణిక్‌రెడ్డి, పీఆర్టీయూ నుంచి చెన్నకేశవరెడ్డి ప్రచారంలో ఉన్నారు. ఎన్నిక నుంచి భుజంగరావు, తాజాగా కొనసాగుతున్న కాటేపల్లి జనార్దన్ రెడ్డి సైతం తలపడనున్నారు. ఇంకా హర్షవర్ధన్‌రెడ్డి. మరికొంత మంది పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. వివరి నిమిషంలో వీటికే తన అభ్యర్థిగా వెంకట నారాయణరెడ్డిని ప్రకటించింది. ఎంతమంది పోటీ చేసినా టీఎస్ యూటీఎఫ్, పీఆర్టీయూ మధ్యనే ప్రధాన పోటీ ఉండే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగం బలోపేతం కోసం కృషి చేయనున్నారు. ఇప్పటికే యూటీఎఫ్ నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఆయనకు తోడుగా మాణిక్‌రెడ్డిని శాసన మండలికి పంపిస్తే.. విద్యారంగానికి విశిష్ట సేవలు అందించే అవకాశాలుంటాయని ఉపాధ్యాయ నాయకులు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని మాణిక్‌రెడ్డి కోరారు.

విద్యారంగ పరిరక్షణకు కృషి: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య

ఉపాధ్యాయ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్సీలు విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలి. ముఖ్యంగా బడ్జెట్‌లో అధిక నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. విద్యారంగానికి కేరళ తరహాలో బడ్జెట్‌లో నిధులు అధికంగా కేటాయించాల్సి ఉంది. ముఖ్యంగా కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల్లో విద్యార్థిలోకం విలవిలలాడుతోంది. లక్షల్లో ఫీజులు చెల్లించలేని దుస్థితిలో విద్యార్థులు ఉన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు కౌన్సిల్ సమావేశంలో విద్యారంగానికి అధిక నిధులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. మార్చిలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యం కలిగిన మాణిక్‌రెడ్డిని ఆశ్యర్యక ఓట్లతో గెలిపించి విద్యారంగ పరిరక్షణకు సహకరించాలని వలుపుకు మేధావులు, ఉపాధ్యాయులు కోరారు.

కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్

నవతెలంగాణ-నల్లగొండ

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని.. ఇకనైనా ఆ విధానాలు మానుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం రెండో రోజు బుధవారం నల్లగొండ పట్టణంలోని స్టే బన్ హోటల్‌లో రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న హామీ ప్రకారం రెండు కోట్ల ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కొత్త ఉద్యోగాల కల్పన మీద దృష్టి పెట్టకపోగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికమాంద్యం ముంచుకొస్తుందని, ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు. కార్పొరేట్ల మీద అజమాయిషీ లేకపోవడంతో రాత్రికి రాత్రే ఉద్యోగాలు తొలగిస్తున్నారన్నారు. దేశంలో అధిక శాతం ఉన్న యువత అభివృద్ధిపై ప్రభుత్వానికి ప్రణాళిక లేదన్నారు. యువజన వ్యతిరేక విధానాలపై ఇతర యువజన సంఘాలను కలుపుకొని మార్చి నెలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లనిండిని భర్తీ చేయాలని కోరారు. నల్గొండ, ఇతర జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ఐటీ నిర్మాణపనులను వెంటనే పూర్తి చేసి ఉద్యోగాలు కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మల్లం మహేష్, జిల్లరుట్టిన్, గద్దరు వెంకటేశ్, జూన్, శివవర్మ, వివిధ జిల్లాల కార్యదర్శులు ప్రవీణ్, శ్రీకాంత్, నవీన్, జానీబీ, తిరుపతి, చింతల రమేష్, మద్దెల ప్రభాకర్, నాగటి ఉపేందర్, నల్లగొండ జిల్లా నాయకులు గుండాల నవీన్, జిట్టు రమేష్, వడ్లగాని మహేష్, పాలాది కార్తీక్, కాళ్లపాటి రాము, ప్రసాద్,ఆమనగంటి వేణు, గద్ద కన్నీనర్సు నంద్యం రేణుక, మమత పాల్గొన్నారు.

కోమటిరెడ్డిది అబద్ధపు ప్రచారం

- చిట్‌చాట్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రంలో హంగ్ వస్తుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటిరెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీటీఎస్ మీడియా సంస్థలపైన ఐటీ దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు. మీడియాను అణచివేతకు గురిచేయడాన్ని కేంద్రం ఆలోచన నరైంది కాదన్నారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాయని తెలిపారు. దేశంలో, రాష్ట్రాల్లో నెలకొన్న తాజా పరిస్థితిపై సీఎం కేసీఆర్ ప్రసంగంలో సమగ్ర సమాచారం లభించిందన్నారు. సామాన్య ప్రజలకు బడ్జెమయ్యే విధంగా సీఎం దేశంలో నెలకొన్న పరిస్థితులను వివరించారని చెప్పారు. రాష్ట్రంలో అద్భుతమైన పథకాల అమలు చేస్తున్నట్లు ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సెస్సుల పేరుతో రాష్ట్రం నుంచి రూ.20 లక్షల కోట్ల మేరకు వసూలు చేసిన కేంద్ర ప్రభుత్వం.. నిధుల విడుదలలో రాష్ట్రంపై వివక్ష చూపడంలో ఆవేదన వ్యక్తం చేశారు. భారీ మెజార్టీతో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు.

కొండగట్టులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు.. లారీ ఢీ
- బస్ కండక్టర్ మృతి.. 8మందికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ- జగిత్యాల టౌన్

కొండగట్టు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున జగిత్యాల జిల్లా మల్యాల మండలం బస్సుంతాపూర్ క్రాస్ రోడ్డుపై ఆర్టీసీ బస్సు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్ కండక్టర్ అక్కపెకపల్లి ప్రాణం కోల్పోయారు. ఎనిమిది మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారు జామున జగిత్యాల డిపో ఆర్టీసీ బస్సు వరంగల్‌కు బయలుదేరింది. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు కలప లోడ్‌తో వెళ్తున్న లారీ మల్యాల మండలంలోని బస్సుంతాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లికి చెందిన బస్ కండక్టర్ బొల్లం సత్తయ్య(55) అక్కపెకపల్లి మృతిచెందారు. బస్సులో ఉన్న ఎనిమిది మందికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108లో జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సీఐ రమణమూర్తి ఘటనా స్థలంలో పరిశీలించారు. రోడ్డుకు అడ్డుగా పడిన వాహనాలను జేసీబీ సహాయంతో తొలగించారు. మృతుని కొడుకు బొల్లం ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం కండక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే..

చర్చలకు పిలవాలి

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)

నవతెలంగాణ-జనగామ డెస్క్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర హైదరాబాద్ చేరకముందే ముఖ్యమంత్రి పాదయాత్ర ఖుందాన్ని చర్చలకు పిలవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాండుగు భాస్కర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తగిన బుద్ధి చెప్పమని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర బుధవారం జనగామ పట్టణానికి చేరుకుంది. జనగామ కలెక్టరేట్ వద్ద పాదయాత్ర బృందానికి గ్రామపంచాయతీ కార్మికులతో పాటు ఆయా ప్రజా సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల కార్మికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి బంద సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రావర్రి రాజు అధ్యక్షతన జరిగిన సభలో పాండుగు భాస్కర్ మాట్లాడారు. జనగామ జిల్లాలో నాలుగు రోజులపాటు మూడు నియోజకవర్గాల్లోని 4 మండలాల్లో 26 గ్రామాల్లో పాదయాత్ర కొనసాగిం దని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించే కార్మికులను 2011 జనాభా లెక్కల ప్రకారం 500 మందికి ఒకరిని నియమించారని, ఈ 12ఏండ్లలో జనాభా పెరిగినా వారికి తగ్గట్టుగా కార్మికులను పెంచలేదని ఆరోపించారు. తెలంగాణ లో మల్టీవర్కర్స్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల కాలో బార్ల పరిస్థితి దీనంగా మార్పిందని విమర్శిం చారు. ఆయా రంగాల్లో పదోన్నతులు, గ్రేడింగ్‌లు ఉన్నట్లుగానే గ్రామపంచాయతీల్లోనూ పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం జీపీ కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు సీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలుచేసి వారి పనికి భద్రత కల్పించాలన్నారు.

పాదయాత్ర ముగి సేలోగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి, లేకుండి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. పాదయాత్రలో ఖుందం సభ్యులు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, నాయకులు పి.గబహరి రెడ్డి, తునికి మహేష్, పి.వినోద్ కుమార్‌తోపాటు సీపీటీయూ రాష్ట్ర కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, (శ్రీకాంత్, పాండుగు సుధాకర్, వైస్రోమన్న, వైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెకు భరత రెడ్డి, సీపీటీయూ జిల్లా అధ్యక్షులు బొల్ల శ్రీనివాస్, బద్యా రాష్ట్ర నాయకులు ఇరి అహల్య, కేపీఈఎస్ జిల్లా కార్యదర్శి బొల్ల శేఖర్, వివిధ ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దేవ్ మోహన్, సమంత

త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా శాకుంతలం

'మధుర గతమా..కాలాన్ని ఆపకా..ఆగావే సాగవా అంగరిశమా..జాలైనా చూపకా చేజారావే వంచికా..'అని దుష్యంతుడికి దూరమైన శకుంతల మనసులోని బాధను పాట రూపంలో వక్తం చేస్తుంది. దుర్వాసుడి శాపం కారణంగా దుష్యంతుడి వారి ప్రేమకు, గంధర్వ వివాహానికి గుర్తుగా ఇచ్చిన ఉంగరాన్ని పోగొట్టుకుంది శకుంతల. శాపం కారణంగా దుష్యంతుడు కూడా తన భార్యను మరచిపోతాడు. అలాంటి పరిస్థితుల్లో అసహాయురాలైన ఆమె ఏం చేస్తుంది?, శకుంతల మనసుకి తగిలిన గాయాన్ని కాలం ఎలా మాన్పించింది అనే విషయాలు తెలుసుకోవాలంటే 'శాకుంతలం' సినిమా చూడాల్సిందే అని అంటున్నారు దర్శక, నిర్మాత గుణశేఖర్.

ఆయన దర్శకత్వంలో త్రీడీ టెక్నాలజీతో విజువల్ వండర్‌గా రూపొందుతున్న పౌరాణిక ప్రేమ కథా చిత్రం 'శాకుంతలం'. దుష్యంత మహారాణగా దేవ్ మోహన్ నటించగా, శకుంతల పాత్రలో అగ్ర నాయక సమంత ఒదిగిపోయింది. శ్రీ వెంకటేశ్వరక క్రియేషన్స్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాలం పరిగెడుతున్నా ఇప్పటికీ ఎప్పటికీ నిత్య మానవాళి ఉంచేలా అభిజ్ఞాన శాకుంతలంలో దుష్యంతుడు, శకుంతల ప్రేమను కవి కాళిదాసు అద్భుతంగా వర్ణిస్తే, దాన్ని మించిపోయేలా అబ్బుర పరిచే సాంకేతిక విలువలతో.. ప్రతి ప్రేమను కళ్లప్పగించి చూసేంత గొప్పగా తెరకెక్కించారు డైరెక్టర్ గుణశేఖర్. ఈ విషయం ఇటీవల విడుదలైన పాటలు, టీజర్‌తో క్లియర్‌గా తెలిసింది. ఇటీవల ఈ విజువల్ వండర్ నుంచి 'మధుర గతమా..' అనే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. పాట విందుంటే ఓ ఎమోషనల్ ఒడిలో సాగుతూ భార్యాభర్తల మధ్య ఉండే అనుబంధాన్ని పాట తెలియజేసేలా ఉంది. మణిశర్మ సంగీత సారథ్యం వహించిన ఈ సినిమాలోని పాటను శ్రీమణి రాయగా, అర్మాన్ మాలిక్, శ్రేయా ఘోషల్ పాడారు. ఈ చిత్రాన్ని ఏకకాలంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 14న భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.

నవచిత్రం

ఈ తరం ప్రేమకథా చిత్రం

యశస్వి, హర్షశంకర్, దీపక్ సరోజ్

బాలకృష్ణ, ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్ బాబు, రవితేజ వంటి స్టార్ హీరోలతో పాటు త్రివిక్రమ్ శ్రీనివాస్, సుకుమార్, బోయపాటి శ్రీను వంటి అగ్ర దర్శకుల చిత్రాలు 'అతడు, ఆర్య, పోకిరి, భద్ర, రెబెల్'లో వనిసేన పాపులర్ లైన్ ఆర్ట్స్ దీపక్ సరోజ్. శ్రీ రాధా దామోదర్ సూడియోస్, విహాస్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంతో హీరోగా అరంగేట్రం చేస్తున్నారు. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల దగ్గర పనిచేసిన వి.యశస్వి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.

ఈ సినిమా ట్రైలర్, ఫస్ట్‌లుక్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ చిత్రానికి సిద్ధార్థ్ రాయ్' అనే ట్రైటిల్ పెట్టారు. కాన్సెప్ట్ పోస్టర్‌ను హరీష్ శంకర్ ఆవిష్కరించగా, అల్లు అరవింద్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'ఎస్ ఎక్ సెంబ్రిక్ బ్రెవ్ స్టోర్' అనేది సినిమా ట్యాగ్‌లైన్. అలాగే ఇది న్యూ జనరేషన్ లవ్ స్టోరీ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ చిత్రం ఇప్పటికే హైదరాబాద్, వైజాగ్‌లోని రిచ్, బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో మూడింగ్ పూర్తి చేసుకుంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సమ్మర్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. తమ అభ్యర్థనను అంగీకరించి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసినందుకు నిర్మాత అల్లు అరవింద్‌కి, అలాగే సినిమాకి సిద్ధార్థ్ రాయ్' అనే ట్రైటిల్ పెట్టడమే కాకుండా కాన్సెప్ట్ పోస్టర్‌ని రిలీజ్ చేసిన హరీష్ శంకర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం' అని మేకర్స్ చెప్పారు.

'కొంచెం చూసి ప్రేమించు డూడ్' చిత్ర ఫస్ట్‌లుక్

కొంచెం చూసి ప్రేమించు డూడ్

వేద ఎంటర్‌టైజెస్ పతాకం పై గోదావరి రెసిడెంట్ దుబాయ్ సహనిర్మాణంలో గౌతమ్ మన్నవ దర్శకత్వ సారథ్యంలో కార్తికెరెడ్డి, వరుణ్ దగ్గుబాటి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'కేసీపీడీ' (కొంచెం చూసి ప్రేమించు డూడ్). చాలెంజెస్ డే శుభ సందర్భంగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేసింది.

ఈ ఫస్ట్‌లుక్‌లో మార్నింగ్ మూడింగ్ స్టార్ట్ చేసి, సమ్మర్‌కి విడుదలకి సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజెంట్ జనరేషన్‌లో యువత మనస్తత్వం, వారి ఆలోచనల ధోరణి నేపథ్యంలో రొమాంటిక్ కామెడీ జోనర్‌లో ఈ సినిమా తెరకెక్కనుందని మేకర్స్ తెలిపారు.

తనీష్ అల్లరి, శ్రీరామ్ రెడ్డి , దాగుడ మడిఎన్ (బంది), సుభశ్రీ రాయగురు, ప్రియాంక పానల, దివ్య దిల్‌శేకర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి రచన : బంకుపల్లి నాగ భరద్వాజ్, లింగాచారీ, సినిమాటోగ్రఫీ: శ్రీకరబాబు, కథనం : దర్శకత్వం గౌతమ్ మన్నవ.

ఉపేంద్ర, శ్రీయా

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్

ఉపేంద్ర హీరోగా నటిస్తున్న మూవీ 'కబ్జ'. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈ చిత్రం మార్చి 17న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ అవుతుంది. ఆర్.చంద్రు దర్శక, నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం తెలుగులో నిర్మాత ఎన్.సుధాకర్ రెడ్డి సమర్పకుడిగా, హీరో నిఖిన్ సొంత బ్యానర్స్ రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ సినిమాస్ పతాకాలపై తెలుగులో రిలీజ్ కానుంది. ఈ సినిమా ట్రైలర్ సాంగ్‌ను ఇటీవల విడుదల చేశారు.

అందర్నీ కనెక్ట్ చేసే నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్

కశ్మీర పరదేశి

అల్లు అరవింద్ సమర్పణలో కిరణ్ అబ్బవరం, కాశ్మీర పరదేశీ జంటగా నటించిన చిత్రం 'ఏనరో భాగ్యము విష్ణు కథ'. మురళి కిషోర్ దర్భకత్వంలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. 'భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మెన్స్ ఎరిజబుల్ బ్యాచిలర్, 18 'పేజెస్' లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జీఏ 2 పిక్చర్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమా ఇది. మహా శివరాత్రి కానుకగా తనెల 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కాబోతున్న సందర్భంగా కథానాయక కశ్మీర పరదేశీ మీడియాతో ముచ్చటించారు.

'మహారాష్ట్ర రాజ్‌పుత్ వంశానికి చెందిన నేను ఫ్యాషన్ స్టూడెంటిని. నటనపై ఉన్న ఇష్టంతో థియేటర్ ఆర్ట్స్ చేశాను. ఆ తర్వాత నాకు 2018లో నాగశౌర్య హీరోగా నటించిన 'కర్తనాకం' సినిమాలో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా తర్వాత దాన్స్ వరంగా, యాక్టింగ్ పరంగా ఇలా అన్ని రకాలుగా నాలో చాలా ఇంప్రూమెంట్ వచ్చింది. 'కర్తనాకం' సినిమా తర్వాత తిరుపతి నేపథ్యంలో ఉన్న ఈ సినిమా కథ వినగానే నాకు నచ్చింది. అంతేకాదు నాకు తిరుపతితో ఎక్కువ ఎటాచ్‌మెంట్ ఉంది. ఈ సినిమా చేయడం వలన అవకాశాలవరంగా నాకు పాజిటివ్ వైబ్రేషన్స్ రావడం ఒక ఎత్తయితే, గీతాఆర్ట్స్‌లో సినిమా చేసే అవకాశం రావడం మరో ఎత్తు. ఈ బ్యానర్‌లో చేయడం నాకు చాలా కంఫర్టబుల్‌గా ఉంది. వాళ్ళు నన్ను చాలా బాగా చూసుకున్నారు. ఈ సినిమాలో నేను దర్శన పాత్రలో మంచి స్కోప్ ఉన్న పాత్రలో నటించాను. నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులందరినీ కచ్చితంగా అలరిస్తుందనే నమ్మకం ఉంది. అలాగే ఈ సినిమా కోసం షూటింగ్ మధ్యలో, షూటింగ్ తర్వాత కూడా సినిమా ప్రమోషన్‌లో భాగంగా మురళీ శర్మ లాంటి సీనియర్ యాక్టర్‌తో రీల్స్ చేయటం చాలా సంతోషంగా అనిపించింది.

నేను మరాఠి అయినా నాకు తెలుగు సినిమాలు అంటే చాలా ఇష్టం. ఎందుకంటే తెలుగు సినిమాలు మంచి కంటెంట్‌తో పాటు కమర్షియల్ యాంగిల్‌లో (ప్రేక్షకులందరినీ అలరిస్తాయి. ఇలా చేయడం చాలా రిస్క్ అయినా ఛాలెంజింగ్‌గా తీసుకుని చాలా చక్కగా తెరకెక్కిస్తారు. అయితే మరాఠీ సినిమాలు ఇంకుకు ప్రిన్సుగా ఉంటాయి. అక్కడ సినిమాలు కమర్షియల్‌గా కాకుండా ఎక్కువ రియలిస్టిక్‌కు బేస్ చేసుకొని సినిమాలు తీస్తారు. ఈ సినిమా తర్వాత తెలుగులో ఒక సినిమా కోసం కథాచర్చలు నడుస్తున్నాయి. అలాగే తమిళంలో ఓ సినిమా, హిందీలో ఓ సినిమా చేస్తున్నాను' అని కశ్మీర అన్నారు.

గిరిజన గోసే...

'రాష్ట్రంలో గిరిజనాభ్యుదయం..', 'ఇది ఎరుగని ఆదివాసీ పల్లెలు..', 'అర్ధరాత్రి.. అటవీ ప్రాంతం.. మార్గమధ్యంలో ప్రసవం...' మూడు ప్రధాన తెలుగు పత్రికల్లో ప్రధాన శీర్షికలతో బుధవారం ప్రచురితమైన కథనాలివి. మొదటిది మొన్నటి బడ్జెట్‌లో గిరిజనులు, ఆదివాసీల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను వివరిస్తే... మిగతా రెండూ కనబడుతున్నాయి.

> ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే..' అనే చందంగా ఉండటం విషయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎన్నో నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేది ఇప్పుడు తేలాల్సిన విషయం.

విద్య, వైద్య రంగాలు బాగున్న దేశాలు, రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నాయనేది అనుభవం చెబుతున్న నిజం. అవి రెండూ ప్రభుత్వ రంగంలో ఉండి... ప్రజలకు మెరుగ్గా సేవలందించగలిగితే మానవాభివృద్ధి సూచికలు సైతం ఆ స్థాయికి ఎగబాకుతాయి. కానీ బడ్జెట్‌లలో అంకెలు, సంఖ్యల చుట్టూ తమ రాజకీయాలను తిప్పుతూ పబ్బం గడుపుకునే మన పాలకులు మాత్రం... ఆ రెండు రంగాలను కార్పొరేట్, ప్రయివేటుకు అప్పజెప్పేశారు. ఈ క్రమంలో మైదాన ప్రాంతాల్లో సైతం విద్య, ఆరోగ్యం పేదోడి దరికి చేరటం లేదు. ఇక అటవీ ప్రాంతాల్లోని గిరిపుత్రుల సంగతి అందని ద్రాక్షలే. కొద్ది నెలల క్రితం ఆదిలాబాద్ అటవీ ప్రాంతంలో ఒక గర్భిణీ.. ఆమె కడుపులో ఉన్న బిడ్డతో సహా మరణించిన హృదయ విదారక ఘటనను చూశాం. తాజాగా నిర్మల్ జిల్లాలోనూ అర్ధరాత్రి... అటవీ ప్రాంతంలో ఓ ఆదివాసీ మహిళ ప్రసవించింది. అంబులెన్స్ రావటానికి కూడా దారిలేని దుస్థితిలో ఎడ్లబండే తొలుత ఆమెకు అంబులెన్స్‌యింది. మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల దుస్థితి... అక్కడి అడవి బిడ్డలను చదువులకు దూరం చేస్తున్నది. ఇప్పటికీ ఆ జిల్లాలో అసలు బడులే లేని గ్రామాలు 20 వరకు ఉన్నాయంటే వారి పట్ల మన పాలకుల చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఎస్టీల అభివృద్ధికి మొత్తం రూ.89,838 కోట్లను కేటాయించినట్టు సర్కారు చెబుతున్నది. 2014-15లో రూ.4,539 కోట్లను కేటాయిస్తే... రాబోయే ఆర్థిక సంవత్సరాని (2023-24)కి రూ.14,388 కోట్లను కేటాయించినట్టు విత్త మంత్రి హరీశ్‌రావు శాసనసభలో ప్రకటించారు. ఈ రకంగా ఎనిమిదిన్నరేండ్ల నుంచి ఇప్పటిదాకా గిరిజనాభివృద్ధికి నిధులు కేటాయింపులు పెరుగుతున్నప్పటికీ వారి ఎదుగుదల మాత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే..' అన్న చందంగా ఉండటం విషయకరం. అంటే వారికి కేటాయించిన నిధులను ఖర్చు చేయటం లేదా..? ఒకవేళ ఖర్చు చేసినా ఒక నిర్దిష్ట పద్ధతి లేకుండా వ్యయం చేస్తున్నారా..? లేక ఎలాగూ నోరు లేదు కదా అని ఎన్నో నిధులను ఇతర రంగాలకు మళ్లిస్తున్నారా..? అనేది ఇప్పుడు తేలాల్సిన విషయం. అది తేలితేనే అసలు సమస్యకు సినిపెరైన పరిష్కారం దొరుకుతుంది.

ఇక్కడే మనం ఒక విషయాన్ని కచ్చితంగా ప్రస్తావించుకోవాలి. కేరళలో మారుమూల ప్రాంతానికి చెందిన ఒకే ఒక విద్యార్థి కోసం అక్కడి వామపక్ష ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సు నడుపుతున్నదంటూ పత్రికల్లో వార్తలొచ్చాయి. అంటే విద్యకు, ముఖ్యంగా బాలికా విద్యకు అక్కడి సర్కార్ ఇస్తున్న ప్రాముఖ్యతేంటో విదితమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇటీవల బడ్జెట్ సందర్భంగా మన ప్రభుత్వానినేత నొక్కి వక్కాణించిన విషయాన్ని గుర్తు చేసుకుందాం. 'మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనేక పనులు చేశారు. కానీ ఆయన చేసిన పనులను చెప్పుకోలేకపోయారు. ఇప్పటి ప్రధాని చేసేదానికంటే చెప్పుకోవడం ఎక్కువ' అంటూ ఆయన తనదైన శైలిలో విమర్శనాస్త్రాలను సంధించారు. ఇది నిజమే. కానీ ఇక్కడ మనం కూడా అడ్డదిగుగన ఉన్న దళితులు, గిరిజనుల కోసం ఏం చేస్తున్నాం..? ఎంతంటి పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాం..? అని సత్యశితాలిస్తున్నాయా..? లేదా..? అనే ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఈ క్రమంలో ఎస్సీలు, ఎస్టీల అభివృద్ధి కోసం ఉనాకాతమైన, శాస్త్రీయమైన ప్రణాళికలను రూపొందించ కోవాలి. వాటిని పక్కాగా అమలు చేయాలి. అందుకోసం నిబద్ధతతో పని చేసే అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. అప్పుడే ప్రధాన పత్రికలో రాసుకున్నట్లుగా... 'గిరిజనాభ్యుదయం..' సార్థమవుతుంది. లేదంటే మన రాతలు రాతలు గానే... నేతల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయి.

సంపాదకీయం

'రెడ్‌బుక్స్‌డే' ఉత్సవంలో భగత్‌సింగ్‌ను అధ్యయనం చేద్దాం...

ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డేగా విశ్వ ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ప్రపంచంలో ప్రతి సందర్భానికీ రోజులున్నాయి. ఆ రోజుల వెనకాల కొన్ని కథలూ, అర్థాలూ, ఆశలూ, ప్రేరణలూ, మేల్కొల్పులాలూ ఉంటాయి. అలాగే పుస్తక దినోత్సవాలూ ఉన్నాయి. ఇవ్వడిది 'ఎరవస్తుత్ర దినోత్సవం'. ఎరువంటే విశ్వవ్ర పిస్తూం. మార్పునకు సంకేతం. వుస్తకాలలో ఎరువు వుస్తకాలు వేరుగానే ఉంటాయి. ప్రపంచంలో గొప్ప సృజనాత్మకమైన విషయం ఏదైనా ఉన్నదంటే అది పుస్తకమే అంటారు మేధావులు. మరి ఎర వుస్తకమంటే, నిత్యం శ్రమ చేస్తూ ప్రపంచ ప్రగతికి దోహదపడుతున్న అశేష ప్రజానీకపు ఆలోచనల అనుభవాల ఆశయ గుచ్ఛం. మానవులందరూ ఎదుర్కొంటున్న సమస్యలకు అనేలు కారణాలేమిటో తెలిసి, వాటిని పరిష్కరించే మార్గాన్ని సత్యాన్వేషణ ద్వారా విశదపరిచే భావాల ఆచరణ సంపుటి. అందుకే ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డేగా నిరర్షిస్థంకొంటూ సామూహిక వరణం చేవడు తున్నారు. అంటే మనం తప్పక చదవాల్సిన, మన మనుగడ గురించిన గ్రంథాలను ఈ సందర్భంగా ప్రచారంలోకి తెస్తున్నారు. మహాన్నత ఆశయంతో ఈ వరద దినోత్సవాన్ని ఆరంభించారు. రెడ్‌బుక్‌డే కోరుకునేది ఏమంటే... భావ జాల రంగంలో మానవత్వంపై జరిగే అనాగరిక దాడులను, విధ్వంసాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన నైతిక్యాన్ని అందించడం అలి ముఖ్యమైన లక్ష్యం. అందుకు ఈ ఫిబ్రవరి 21నే ఎందుకు? అంటే, ఇదే రోజున 1848లో ప్రపంచ మహోన్నత మేధా సంపన్నులు, విప్లవ యోధులు కారల్ మార్క్సు, ఫెడరిక్ ఎంగెల్స్‌లు కలిసి పీడిత జన విముక్తి నిర్దాంతం పోరాట ప్రణాళిక అయిన 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో'ను లండన్‌లో వుస్తక రూపంలో ప్రపథమంగా ప్రచురించి మానవాళికి అందించారు. ఆనాటి కమ్యూనిస్టు లీగ్ తరువున ఈ ప్రణాళికను వారు తీసుకొచ్చారు. ప్రపంచంలోని కార్మికులు, కర్షకులు చేసిన పోరాటంలో ప్రణాళికాంశాలు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. ప్రపంచాన్ని వ్యాపాన్నించడం కాదు, దాన్ని మార్చాలి అని చెప్పిన మొదటి వుస్తకం ఇది. ఈ ఒక్క వుస్తకం అశేష శ్రామికజనులకు, వారి విముక్తికి మహా ఆయుధాన్ని అందించింది. అదొక పిడుగుపు ధ్వనించింది. ఆ వుస్తకంలోని వాక్యాలు మంటలై అంటుకున్నాయి. అందులో వివరించిన భావాలు సమాజ భవిష్యత్తును వెల్లడించాయి. కానీ అది కేవలం 23పేజీల వుస్తక మాత్రమే.

'కమ్యూనిస్టు ప్రణాళిక పెట్టుబడిదారీ వ్యవస్థ విధానం పొట్ట చీల్చి చూపింది. అందులోని దోపిడీ, హింస, అసంబద్ధత, అసహ్యకరమను, అమానవీయతను తేటతెల్లం చేసింది. విప్లవాత్మకమైన ఆచరణను, ఒక కొత్త ఆశను అశేష జనావళికి అందించింది. ఫిబ్రవరి 21నే జరుపుకోవటానికి మరో రెండు కారణాలున్నాయి. కమ్యూనిస్టు మ్యానిఫెస్టోను గౌరవించు కోవటంతో పాటు ఆ రోజు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కూడా ఒక సందర్భం. ప్రపంచ ప్రజలు తమ తమభాషలో చదువుకోవటానికి, విజ్ఞానం పొందటానికి, పరస్పర సంబంధాలు కొనసాగించటానికి తమ మాతృభాషను ఉపయోగించుకునే హక్కు ఉన్నదని తెలిపే రోజు. ఇక మూడవ కారణం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, లెఫ్టవర్డ్ వుస్తక రచయిత గోవింద్ పన్సారేను హత్య గావించిన రోజు ఫిబ్రవరి 20. ఆయన స్మృతికి చిహ్నంగా, మతతత్వానికి వ్యతిరేకంగా, మితవాద శక్తుల దాడులకు వ్యతిరేకంగా ఈ రోజును ఎర వుస్తక పరనం చేస్తున్నాం. పన్సారేను హత్య చేసినట్టుగానే ప్రజా ఉద్యమ నాయకులను, ప్రగతి శీలురను హతమారుస్తున్నారు.

కె ఆనందాచారి

టునీషియాలో ధోక్రే బెలాయిద్‌ను, దక్షిణాఫ్రికాలో క్రిస్ హనీని, బ్రెజిల్‌లో మరియ్ ఫ్రాంకోను, జోర్డాన్‌లో నాహెద్ హటర్‌ను, భారత్‌లో గౌరీలంకేష్, కల్బుర్గీలను ఇలా ఎంతోమంది ఉద్యమ కారులను మతోన్మాదులు పొట్టన పెట్టుకున్నారు. వారంతా ప్రపంచ ప్రగతి కోసం తమ ప్రాణాలను అర్పించారు. అందుకనే అంతర్జాతీయ లెఫ్ట్ ప్రపరణ సంస్థల సంఘం (ఇంటర్నేషనల్ యూనియన్ లెఫ్ట్ పబ్లివర్స్) బయాఎలపి ఆధర్వర్యంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాలు నిరర్షించాలని పిలుపునిచ్చింది.



మనదేశంలో గత కొన్ని దశాబ్దాలుగా మితవాద, మతవాద శక్తులు లెఫ్ట్ ప్రచురణ సంస్థలను, రచయితలను, ప్రచురణకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పూనుకొంటున్నది. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ రోజురోజుకూ హరించిపోతున్నది. జర్నలిస్టుల మీద, రచయిత, కళల మీద, కళారూపం మీద, సినిమాల మీద, కళారూపం మీద, నటుల మీద, పాటల మీద దాడులు జరుగుతున్నవి. దేశానికి అన్నం పెట్టే రైతన్నల మీద మేధావుల మీద మతతత్వ శక్తులు దాడులకు పూనుకొంటున్నారు. అసలు రాజ్యమే మతోన్మాద దానికి అనరగా నిలుస్తున్నది. శాస్త్రీయ ఆలోచనకు, హేతువాద ఆచరణకు విరుద్ధంగా మూఢవిశ్వాసాను, ఆచారాలను రాజ్యమే ప్రోత్సహిస్తున్నది. కరోనా విలయ తాండవం చేస్తున్నపుడు దీపాలు వెలిగించమని, గంటలు కొట్టమని పిలుపునిచ్చింది. గోవు మూత్రం తాగమని చెప్పింది. ఇదరదో ధోర్మమని సెలవిచ్చింది. ఇప్పుడు గోవును కౌగిలించుకొమ్మని ఆదేశించింది. పీటర్నుంచీ వ్యతిరేకంగా శాస్త్రీయ ఆలోచనను ప్రచారం చేయాల్సిన అవసరం మరింత పెరిగింది. ఇప్పటికి మౌనాన్ని పీడి గొంతులు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే రెడ్ బుక్ డేను వ్యవస్థరించుకుని సైద్ధాంతిక విషయాలపై అధ్యయనం చేయాలి. దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలర్పించినవారి జీవితాలను, వారి ఆలోచనలూ, ఆనుభవాలనూ చదవాలి. రెండు వన్నులు వనాలు చేయడం చట్టవిరుద్ధమని న్యాయ నిపుణులు అభిప్రాయం. ఇవేవీ అమలుకాలేదు. ఈ అన్యాయానలే పాన్సారే ప్రశ్నించారు. ఇలై 27, 1998న పాన్సారే ప్రశ్నించారు. ఇలై 27, 1998న స్థాపించబడిన 'వి.వి.జి. లీజింగ్ అండ్ ఫైనాన్స్ ప్రయివేట్ లిమిటెడ్', ఆక్టోబర్ 30, 2006న పేరు మార్చుకొని, రియల్ ఎస్టేట్ కంపెనిగా ఎ.ఆర్.వి.గ్రూప్‌గా అవతరించింది. ముంబయి కేంద్రంగా పనిచేసే ఈ సంస్థకు వీరేంద్ర డి. మైస్నర్ సి.ఎం.డి. ప్రధాన నిర్వాహకులైన దీపాలి వి. మైస్నర్, నరేశ్ జి. కేర్వార్ గుజరాతీలు. ఈ సంస్థ మొదట ముంబయి-పూణే ఎక్స్‌ప్రెస్, అహ్మదాబాద్-వడోదర ఎక్స్‌ప్రెస్ హైవేలను నిర్మించింది. సంఘసంస్కర్తల హత్యల్లో ఈ సంస్థలు మతోన్మాదులకు తోడ్పడ్డాయని అనుమానం.

అధికారం చేపట్టగానే రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి, గడువు తీరిన టోల్ గేట్లను రద్దుచేస్తానని వ్యాఖ్యానించారు. అగ్రిమెంట్లు ముగిసిన ఆ కంపెనీలు అయితలో మాట్లాడిన తర్వాత, ఏ శక్తి పనిచేసిందో ఏమో గాని, నితిన్ గడ్కరి టోల్ వసూళ్ల కొనసాగింపునకు అనుమతించారు. జమ్ము, కశ్మీర్ ఎన్నికల ముందు పనిగట్టుకొని ఆరు సార్లు ఆ రాష్ట్రాన్ని సందర్శించిన ప్రధాని, అక్కడి సైనిక శిబిరాల ముందర, మీరిక్కడున్నారు కాబట్టే మేమక్కడ దీపావళి జరుపుకోగలుగుతున్నామని సైనికులను తెగ పొగిడారు. అయితే అక్కడ ఈ మాట అనక ముందే సైనికులకు అప్పటిదాకా ఉన్న టోల్ గేట్ మినహాయింపును రద్దుచేసి గుత్తేదారులకు తన వంతు "సేవ" చేయడమోరాయ. తర్వాత సైన్యాధికారుల మిన్నవంతో ఆ గుత్తేదార సేవను విరమించారు.

2010లో సామాజిక కార్యకర్త నరేశ్ శెట్టిని పూణేలో చంపారు. ఈయన మహారాష్ట్రలో అనేక భూకుంభకోణాలను బయటపెట్టారు. అందులో లోనవలలో ఐ.ఆర్.బి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ చేసిన భూమల ఆక్రమణలను కూడా వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రజా ఉద్యమ నాయకుడు, ప్రజా వైద్యుడు నరేంద్ర దాభోల్కరను పూణేలో ఆగస్టు 20, 2013న కాల్చిచంపారు. గోవింద్ పాన్సరే, ఎమను సతీమణి ఉమా పన్సారేలపై కొల్హాపూర్‌లో ఫిబ్రవరి 16, 2015న దాడిచేశారు. ఫిబ్రవరి 20, 2015న గోవింద్ పన్సారే మరణించారు.

వ్యవస్థలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి. ప్రజలను మోసగించి తమ వర్గ ఆధిక్యతను, అధికారాన్ని న్యాయబద్ధం చేయడానికి మాత్రమే పాలక వర్గాలు, దోపిడీదారులూ మతాన్ని సృష్టించలేదని అనుభవం. ప్రజలు మన్నుతిన్న పామల్లా పడివుండేట్లు జీవించటకూ అలా తమ వర్గానను సిల బలిపీఠంలో నమర్పుల చేతుల్లో పావుల్లా పడివుండే వారిగా తయారు చేయడానికి కూడా వారు మతాన్ని వినియోగించుకుంటారని, దానికంటే మిన్నగా మతం మానవుల అశ్లీల వఫనే సృష్టించబడిందని, తన చుట్టూ వున్న సమాజ చాతావరణాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తన జీవితాన్ని తన అభినంలో ఉంచుకోవడంలో విఫలమైనవ్యడు దేవుడు మానవునిని ఒక ఉపయోగకరమైన సాధనం కాగలడు' అని ఆయన చేసిన విశ్లేషణ మార్క్స్ చేసిన రచనల అవగాహననే ప్రతిబింబిస్తుంది. ఒక చారిత్రక పరిణామంలో ఏర్పడిన మతం తాలూకు విషయాల పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని భగత్‌సింగ్ ఎలా కనబడిందో కూడా మనకర్థమవుతుంది.

భగత్‌సింగ్ గొప్ప అధ్యయనశీల. ఆయన ఉగ్రవాద చర్యల నుంచి మార్క్సిజం వైపునకు మరలడం ప్రారంభమైన తర్వాత విపరీతంగా వ్యాసాలు చదివాడు. రష్యన్ విప్లవం పైన, సోవియట్ యూనియన్ పైన తనకు లభ్యమైన గ్రంథాలన్నింటినీ అధ్యయనం చేశాడు. వుస్తకాలు దొరకడం కష్టమైన నందర్భంలోనూ సంపాదించి చదివాడు. వుస్తకాలు చదవడం విప్లవాత్మక చర్యగా భావించాడు. తన సహచరులు దేశ చదివించడమూ చేశాడు. 'సిద్ధాంతాల అధ్యయనం ద్వారా విప్లవ కత్తి మరింతగా పదునెక్కుతుంది' అని ఉద్ఘాటించాడు. భగత్‌సింగ్ సొందర్యారాధకుడు. సంగీత మన్నా, కళలన్నా మంచి అభిరుచి. మంచి హాస్యప్రయుడు, గొప్ప స్నేహశీలి. అంతేకాదు ఆయన రాసిన వ్యాసాలు, కరపత్రాలు, 'నవ జవాన్ భారత్ సభ ప్రణాళిక' మొదలైనవన్నీ ఆతని భాషా వైవిధ్యాన్ని తెలియజేస్తాయి. ఆ విప్లవ వీరుని జీవన గమనాన్ని చూసి, ఆతనితో నడిచిన శివవర్మ రచించిన ఈ వ్యాసకం భగత్‌సింగ్ జీవితాన్ని, ఆతని ఆలోచనను ఎంతో అద్భతంగా ఆవిష్కరిస్తుంది. శివవర్మ తదనంతరం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో పనిచేశారు. ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా విప్లవ వీరుని చదవడం మహాశ్రేణాన్ని అందిస్తుంది. మతత్వ ఫాసిస్టు శక్తుల ఆలోచనలు ప్రబలుతున్న సందర్భంలో సామ్రాజ్య సమరయోధులు, విప్లవకారులు కోరుకున్న సమాజ నిర్మాణం జరగకపోగా తిరోగమనం పాలవుతున్న తీరు అవగాహనకు తుంది. కర్తవ్యమూ బోధపడుతుంది. వారి జీవితాలు మన అవరణకు స్ఫూర్తినిస్తాయి.

రెడ్‌బుక్స్ డే లక్ష్యాల్లో ముఖ్యమైనటువంటి మానవీయతను నిలబెట్టుకోవటం, అందుకు నేడు ఎదురవుతున్న సవాళ్ల పట్ల అవగాహనను పెంచుకుని సైద్ధాంతిక అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. భగత్‌సింగ్ వీరత్వం, ఆలోచనలు మనకది అందిస్తాయి. ఫిబ్రవరి 21 నుంచి భగత్‌సింగ్ వర్ధంతి మార్చి 23 వరకు అధ్యయన మాసోత్సవంగా ఈ రెడ్‌బుక్ డేను జరుపుకోవటం వల్ల భావితరాలకు విప్లవ చైతన్యాన్ని అందించగలుగుతాం! ప్రేరణాత్మక జీవిత భగత్‌సింగ్‌ది. మన అవరణకు అవసరమైన వదును పెంచుతుంది. ఇదొక అధ్యయనోత్సవం కుప్రంపై కదిలి త్యాలపై, అధ్యయాలపై చేసే అక్షర యుద్ధం. ప్రపంచ చదివేవ చదువుకోనేమే కాదు, సమాజ చదువ్యాన్ని తరిమికొట్టేందుకు. మంచి వైపు నిలబడేందుకు. రెడ్‌బుక్స్ డే' వర్ధిల్లాలి!

శివ వర్మ

ఫిబ్రవరి 21న రెడ్‌బుక్స్‌డేను భగత్‌సింగ్ ఆలోచన లను జీవితాన్ని అధ్యయనం చేయాలని నిర్ణయం జరిగింది. నేడు మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్న సందర్భంలో పౌరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అంటంలను కలిపిస్తూ హక్కులను కాలరాస్తున్న పరిస్థితిలో భగత్‌సింగ్ ఆలోచనల అధ్యయనం మనకు దిశా నిర్దేశం చేస్తుంది. "భారత స్వాతంత్ర్య సమరయోధుల్లోను, విప్లవకారులు, సోషలిస్టులలోను అగ్రగణ్యుడిగా పెరిన వారిలో భగత్‌సింగ్ ఒకరు. అంతేకాదు, మన దేశంలో మొట్టమొదటి మార్క్సిస్టు సిద్ధాంత ఆలోచనలురలో కూడా భగత్‌సింగ్ ఒకరు. అయితే ఆయన మార్క్సిస్టు దృక్పథాన్ని కలిగి ఉన్నారన్న విషయం చాలామందికి తెలియదు. ఆ కారణంగానే భగత్‌సింగ్ మొదలగు ఆయన సహచరులను మన దేశంలో గల బ్రాహ్మణవాదమైన పేరు ప్రతిష్ఠలను కరరరాల అభివృద్ధి నిరోధకులు, మూఢవిశ్వాసనరులు, మతోన్మాదులూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం అక్షమంగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది" అని సెప్టెన ప్రముఖ చరిత్రకారులు ప్రొఫెసర్ బిపిన్ చంద్ర మాటలు అక్షర సత్యం. భగత్‌సింగ్ విషయంలోనే కాదు, నేడు సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ విషయంలోనూ అదే జరుగుతోంది. ఏ రకమైన స్వాతంత్ర్యోద్యమ వారనతమూ లేని మతోన్మాద శక్తులు కొందరు యోధులను తమకను కూలంగా, తమ వారిగా ముద్ర వేయించుకోవటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కానీ వాస్తవిక చరిత్ర దానిని తిరస్కరిస్తుంది. అబద్ధం లలో, అసత్యాలలో చరిత్రను నిర్మించలేరు. స్వాతంత్ర్యమ యోధుల విప్లవకర వాస్తవిక చరిత్రను, వారి ఆలోచనలను మనకు చేయాల్సిన అవసరం నేడున్నది.

షహీద్ భగత్‌సింగ్‌ను తలచుకోగానే ఉరికొయ్యకు తలవంచని ధీరత్వం గుర్తుకొస్తుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్య కాంక్ష నినాదంతో పాటుగా జన విముక్తికై గొంతెత్తి పలికిన "ఇంక్విలాబ్ జిందాబాద్" రణధ్వని ప్రతిధ్వనిస్తుంది. త్యాగానికి వెరవని వీరత్వం సూరణకొస్తుంది. ఆశయం కోసం అంతిమ ప్రాణాన్ని తణప్రాయంగా అర్పించిన అమ రత్న గీతాన్ని వినిపిస్తుంది. ఆయన త్యాగధనుడే కాదు, శాస్త్రీయ ఆలోచనలతో ఈ దేశ ప్రజల విముక్తి గొంతెత్తి పలికిన మార్క్సిజాన్ని అధ్యయనం చేసినవాడు. ముఖ్యంగా మతం గురించి ఆయన చేసిన విశ్లేషణ ఆయనలో గల శక్తివంతమైన మేధస్సు, విప్లవ సాధన పట్ల నిబద్ధత, చారిత్రక భౌతికవాద పద్ధతిలో ఆలోచించే సామర్థ్యం మనకు కనిపిస్తాయి.

ప్రజలను మోసగించి తమ వర్గ ఆధిక్యతను, అధికారాన్ని న్యాయబద్ధం చేయడానికి మాత్రమే పాలక వర్గాలు, దోపిడీదారులూ మతాన్ని సృష్టించలేదని అనుభవం. ప్రజలు మన్నుతిన్న పామల్లా పడివుండేట్లు జీవించటకూ అలా తమ వర్గానను సిల బలిపీఠంలో నమర్పుల చేతుల్లో పావుల్లా పడివుండే వారిగా తయారు చేయడానికి కూడా వారు మతాన్ని వినియోగించుకుంటారని, దానికంటే మిన్నగా మతం మానవుల అశ్లీల వఫనే సృష్టించబడిందని, తన చుట్టూ వున్న సమాజ చాతావరణాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని తన జీవితాన్ని తన అభినంలో ఉంచుకోవడంలో విఫలమైనవ్యడు దేవుడు మానవునిని ఒక ఉపయోగకరమైన సాధనం కాగలడు' అని ఆయన చేసిన విశ్లేషణ మార్క్స్ చేసిన రచనల అవగాహననే ప్రతిబింబిస్తుంది. ఒక చారిత్రక పరిణామంలో ఏర్పడిన మతం తాలూకు విషయాల పట్ల శాస్త్రీయ దృక్పథాన్ని భగత్‌సింగ్ ఎలా కనబడిందో కూడా మనకర్థమవుతుంది.

భగత్‌సింగ్ గొప్ప అధ్యయనశీల. ఆయన ఉగ్రవాద చర్యల నుంచి మార్క్సిజం వైపునకు మరలడం ప్రారంభమైన తర్వాత విపరీతంగా వ్యాసాలు చదివాడు. రష్యన్ విప్లవం పైన, సోవియట్ యూనియన్ పైన తనకు లభ్యమైన గ్రంథాలన్నింటినీ అధ్యయనం చేశాడు. వుస్తకాలు దొరకడం కష్టమైన నందర్భంలోనూ సంపాదించి చదివాడు. వుస్తకాలు చదవడం విప్లవాత్మక చర్యగా భావించాడు. తన సహచరులు దేశ చదివించడమూ చేశాడు. 'సిద్ధాంతాల అధ్యయనం ద్వారా విప్లవ కత్తి మరింతగా పదునెక్కుతుంది' అని ఉద్ఘాటించాడు. భగత్‌సింగ్ సొందర్యారాధకుడు. సంగీత మన్నా, కళలన్నా మంచి అభిరుచి. మంచి హాస్యప్రయుడు, గొప్ప స్నేహశీలి. అంతేకాదు ఆయన రాసిన వ్యాసాలు, కరపత్రాలు, 'నవ జవాన్ భారత్ సభ ప్రణాళిక' మొదలైనవన్నీ ఆతని భాషా వైవిధ్యాన్ని తెలియజేస్తాయి. ఆ విప్లవ వీరుని జీవన గమనాన్ని చూసి, ఆతనితో నడిచిన శివవర్మ రచించిన ఈ వ్యాసకం భగత్‌సింగ్ జీవితాన్ని, ఆతని ఆలోచనను ఎంతో అద్భతంగా ఆవిష్కరిస్తుంది. శివవర్మ తదనంతరం కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)లో పనిచేశారు. ఫిబ్రవరి 21 రెడ్ బుక్ డే సందర్భంగా విప్లవ వీరుని చదవడం మహాశ్రేణాన్ని అందిస్తుంది. మతత్వ ఫాసిస్టు శక్తుల ఆలోచనలు ప్రబలుతున్న సందర్భంలో సామ్రాజ్య సమరయోధులు, విప్లవకారులు కోరుకున్న సమాజ నిర్మాణం జరగకపోగా తిరోగమనం పాలవుతున్న తీరు అవగాహనకు తుంది. కర్తవ్యమూ బోధపడుతుంది. వారి జీవితాలు మన అవరణకు స్ఫూర్తినిస్తాయి.

రెడ్‌బుక్స్ డే లక్ష్యాల్లో ముఖ్యమైనటువంటి మానవీయతను నిలబెట్టుకోవటం, అందుకు నేడు ఎదురవుతున్న సవాళ్ల పట్ల అవగాహనను పెంచుకుని సైద్ధాంతిక అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. భగత్‌సింగ్ వీరత్వం, ఆలోచనలు మనకది అందిస్తాయి. ఫిబ్రవరి 21 నుంచి భగత్‌సింగ్ వర్ధంతి మార్చి 23 వరకు అధ్యయన మాసోత్సవంగా ఈ రెడ్‌బుక్ డేను జరుపుకోవటం వల్ల భావితరాలకు విప్లవ చైతన్యాన్ని అందించగలుగుతాం! ప్రేరణాత్మక జీవిత భగత్‌సింగ్‌ది. మన అవరణకు అవసరమైన వదును పెంచుతుంది. ఇదొక అధ్యయనోత్సవం కుప్రంపై కదిలి త్యాలపై, అధ్యయాలపై చేసే అక్షర యుద్ధం. ప్రపంచ చదివేవ చదువుకోనేమే కాదు, సమాజ చదువ్యాన్ని తరిమికొట్టేందుకు. మంచి వైపు నిలబడేందుకు. రెడ్‌బుక్స్ డే' వర్ధిల్లాలి!

సెల్: 9948787660

గోవింద్ పన్సారే స్ఫూర్తి... టోల్‌గేట్ ఉద్యమాలు

ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ కంపెని ఐ.ఆర్.వి. (ఇడియల్ రోడ్ బిల్డర్స్) మహారాష్ట్ర లోని కొల్హాపూర్‌లో రోడ్లను నిర్మించింది. తన కంపెని అధికారికంగా వనూలు చేయవలసిన దాని కంటె రెట్టింపు రునం ఎత్తి తరలవి వనూలు చేసింది. దీనికి వ్యతిరేకంగా కీర్తిశేషులు గోవింద్ పందరీనాథ్ పన్సారే ఉద్యమాలు నడిపారు. ఎన్.డి.పాటిల్ వంటి ప్రముఖ నాయకులతో కలిసి టోల్ గేట్ రునమును ఆపడంలో ప్రధాన పాత్ర పోషించారు.

సంగీరెడ్డి హనుమంతరెడ్డి

ప్రపంచీకరణ ఆమలులో భాగంగా ఇతర రాష్ట్రాల కంటే ముందుగా మహారాష్ట్రలో బీజేపీ-శివసేన మిశ్రమ ప్రభుత్వం 1990 ల మధ్యలో 'నిర్మించు-నిర్వహించు-బదిలిచేయి' పద్ధతిలో రహదారునను (ప్రయివేటీకరించి, నిర్మాణ, నిర్వహణలను ప్రయివేట్ కంపెనీలకు అప్పజెప్పి 'టోల్ గేట్'ను ప్రవేశ పెట్టింది. ఆశోక్ బిల్డ్ కాన్, ఐ.ఎల్. అండ్ ఎఫ్.ఎస్. ట్రాన్స్‌పోర్టేషన్, సద్భావ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలతో పాటు ఐ.ఆర్.బి. గ్రూప్ సంస్థ ఈ పథకంలో ప్రధాన పాత్ర పోషించింది. దీని అనుబంధ సంస్థలు, ముంబయి ఎంట్రి పాయింట్ టోల్ వనూళ్ళను, ఐ.ఆర్.బి. ఇన్

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
ఖమ్మం
5
గురువారం 16 ఫిబ్రవరి 2023

అడ్‌హాక్ పద్ధతిలో పదోన్నతులకు డిమాండ్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

పదోన్నతుల నిర్వహణకు అవకాశం లేని ధృష్ట్యా అడ్ హాక్ పద్ధతిలో (తాత్కాలిక) ఉద్యోగోన్నతి కల్పించి,విద్యారంగంలో సంక్షోభాన్ని నివారించాలని డీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవి నాగమల్లేశ్వరరావు, పాపుళ్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలో అడ్ హాక్ పద్ధతిలో పదోన్నతులు కల్పించారని, ప్రస్తుతం కూడా అదే విధంగా ఖమ్మం వల్లభనేని బాలీ భర్త ఆచరణను తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో పేర్కొన్నారు. ప్రభుత్వం దీనిపై కోర్టులో కౌంటర్ దాఖలు చేసి ఐబిలీం నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్ ను యథావిధిగా కొనసాగించేందుకు కృషి చేయాలని కోరారు. ఏడున్నరేళ్ల నుండి పదోన్నతులు, నాలుగున్నరేళ్ల నుండి ఐబిలీం లేక విద్యారంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఉపాధ్యాయుల తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. విద్యారంగ సంక్షోభాన్ని, ఉపాధ్యాయుల అసంతృప్తిని తొలగించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఐబిలీం, పదోన్నతుల షెడ్యూల్ ని యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-ఎర్రుపాలెం

విద్యార్థులు దుర్వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని, వినయ విధేయతలతో మెలుగుతూ చదువు పట్ల అంకిత భావం కలిగి, గురువుల యందు సద్భావం కలిగి మెసలుకోవాలని, ఉన్నత చదువులు చదవాలని ఉత్తమ పౌరులుగా ఎదిగి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని మేమిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ దాత మేమిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువులో ప్రతిభ కన బరిచిన ప్రభ, దివ్యశ్రీ వారికి నగదు బహుమతులను అందించారు. ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలు, పెన్సిలును పంపిణీ చేశారు. వదవ తరగతి విద్యార్థులకు బ్యాగులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శీల జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు సంక్రాంతి కృష్ణారావు, ఎస్ఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కూల్ బస్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ- ఖమ్మనుయూరల్

పాఠశాల బస్సును లారీ ఢీకొన్న సంఘటనలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్ లోని ఓ ప్రయివేటు పాఠశాల బస్సు ఖమ్మం వైపుకు సాయంత్రం విద్యార్థులను ఇళ్లకు తీసుకెళ్లేందుకు మండలంలోని గొల్లగూడెం వైపు వెళ్లగా ఎదురుగుండా ట్రాస్ రోడ్డు వద్ద ఓ లారీ వెనుక నుండి బస్సును ఢీకొంది. ఈ సంఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. విద్యార్థులను బస్సులోంచి దించి తరువాత మరో వాహనంలో వారిని ఇళ్లకు పంపించారు. స్కూల్ బస్‌ను లారీ ఢీకొట్టగా ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, స్థానికులు శాంతించారు.

వ్యాకుల మాత వజ్రోత్సవం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

మండల పరిధిలోని బగిగండ్లపాడు గ్రామంలో గల వ్యాకుల మాత దేవాలయంలో వజ్రోత్సవ మహోత్సవం విశారల గురువులు ఫాదర్ తలనేని ఆంతోని ఆధ్వర్యంలో వరంగల్ పీఠాధి పతులు, ఖమ్మం పీఠం అపోస్టోలిక్ పాలన అధికారి ఉదుముల బాల, విశ్రాంత పీఠాధిపతులు నల్లగొండ పీఠం గోవింద జోజి వజ్రో త్సవ వేడుకలను దివ్య బలి పూజను ఘనంగా నిర్వహించారు. వారిని ముందుగా గ్రామ శివార నుండి కనక తప్పట్లు, తెళ్ళ భజన, కోలాటం, డప్పులాట, బ్యాండ్ మేళంతో గ్రామ వీధులు వెంట దేవాలయం వరకు స్వాగతం పలికారు. అనంతరం నూతన ముఖ ద్వార ము యరపల రాఘవేంద్రెడ్డి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు యరపల శ్రీనివాస్‌రెడ్డి, కవితతో కలిసి ప్రారంభించారు. నూతన దేవాలయ పున:ప్రతిష్ట కార్యక్రమాలను ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ విచారణ గురువులు ఫాదర్ లక్ష్మీ శెట్టి ప్రవీజ్, మేదర్ జయరాజు, మలమండి ఏసురత్నం, బజ్జక్, సిన్న ర్స్, సంఘస్థులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా 17న భారీ బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరం

నవతెలంగాణ-వైరా

ఈనెల 17వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని వైరా నియోజకవర్గ పరిధిలోని కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామం నుండి వైరా పట్టణ వరకు భారీ బైక్ ర్యాలీ మరియు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, మండల అధ్యక్షులు బాజాల వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా శానసనసభ్యులు లావుడియా రాములు నాయక్ హాజరుకానున్నారని తెలిపారు. ర్రెసిమిట్‌లో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీ కే రత్నం, ఆర్బి కోఆప్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆమరేని మాధవరావు, సీనియర్ నాయకులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కోటయ్య మద్దెల రవి, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, షేక్ బీభా సాహెబ్, సోషల్ మీడియా కన్వీనర్ మోపతోట సురేష్ పాల్గొంటారు.

నాటు సారా విక్రేతకి జైలు శిక్ష

నవతెలంగాణ-కామేపల్లి

బేకులతండా గ్రామానికి చెందిన బానోత్ విజయ తహసీల్దార్ కోట రవి కుమార్ 141 రోజుల జైలు శిక్ష విధించారు. నిందితురాలు నాటు సారా అమ్ముతూ గతంలో పట్టుబడగా ఎక్సైజ్ అధికారులు ఆమెను బైండోవర్ చేశారు. మళ్ళీ గతనెల 30న సారా అమ్ముతూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడగా తహసీల్దార్ కోట రవి కుమార్ ఆమెకు ఒక లక్ష రూపాయల జరిమానా విధించారు. అయితే నిర్ణీత గడువులోగా జరిమానా చెల్లించకపోవడంతో బియ్యకు 141 రోజుల జైలు శిక్ష విధించగా ఎక్సైజ్ ఎస్సై రమణ, సిబ్బంది ఆమెను ఖమ్మం జిల్లా జైలుకు తరలించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్

రానున్న ఎన్నికల్లో కేసుఆర్‌ను మళ్ళీ ముఖ్యమంత్రి సీఎంగా గెలిపించుకోవడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేసుకోవడం సాధ్యమవుతుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు బంధు జిల్లా కన్వీనర్ కమ్మగాని శ్రీధర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంబీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం, కొత్తగూడెం, మధిర, పాలేరు, వైరా, సత్తుపల్లి, కామేపల్లి తదితర మండలాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు రూ.24.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయా మండలాల నాయకులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఖమ్మం నగర మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్ , పార్టీ వైరా, తిరుమలాయపాలెం మండలాల అధ్యక్షులు బాజాల వెంకటేశ్వర్లు, బాజబోయిన పీరన్న, ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, కొడిజర్ల సొసైటీ చైర్మన్ చెరుకుమల్ల రవి, ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, పార్టీ నాయకులు విజ్జారు సింహాద్రి యాదవ్, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ ఎం. శ్రీనివాసరావు, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు మంకెన రమేశ్, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, చింతకాని మండలం కేసుబ్రహ్మగూడెం మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి బాబురెడ్డి పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

ఎర్రుపాలెం జిల్లా పరిషత్ పాఠశాల 10వతరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీ మోహనరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ మొగిలి అప్పారావు తెలిపారు. ఈ నెల 15వ తారీకు నుండి సాయం కాల సమయంలో స్టడీ అవర్‌లో అల్పాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి

కెవిఏఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

నవతెలంగాణ- ఖమ్మం

అంబేద్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని కెవిఏఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతి గ్రంథ ఆవిష్కరణను నిరసిస్తూ, అంబేద్కర్‌ను అవమానించిన హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని కెవిఏఎస్, ఇతర సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కెవిఏఎస్ జిల్లా నాయకులు బొట్ల సాగర్, కుక్కల సైదులు, కొమ్ము శ్రీనివాసరావు, గుమ్ముడి వీక్షణ, మట్టి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ : భారత రాజ్యాంగాన్ని తొలగించి మనుస్మృతిని అమలు చేయడమే ఆరెస్ఎస్, బిజెపి లక్ష్యమని కుల వృత్తిక వ్యతిరేక పోరాట సమితి (కెవిఏఎస్) రాష్ట్ర నాయకులు పాపిట్ల సత్య నారాయణ అన్నారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో బుధవారం మనుస్మృతి గ్రంథాలను తగలబెట్టారు. కార్యక్రమంలో కెవిఏఎస్ నాయకులు ఆరేంపుల ఉపేందయ్య, మిరియాల సాయయ్య, వెలుంరు వుల్లారావు, ఏపూరి వర కుమార్, వెంకట్, నారాయణ, పిడమర్తి కృష్ణ, గజేష్, లాలమ్మ మరియమ్మ, వెంకటేశ్వర్లు, అరుజ్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తే ఆత్మహత్యలు చేసుకుంటాం

- పంచాయతీలో అన్ని రకాల పనులను నిలుపుదల చేస్తాం
- గ్రామ పంచాయితీలకు వెంటనే నిధులు విడుదల చేయాలి : మండల సర్పంచులు
- సర్పంచుల అందోళనకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ - బోనకల్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా గ్రామపంచాయతీలు విద్యుత్ బిల్లులు చెల్లించాలని తమపై ఒత్తిడి చేస్తే ఆత్మహత్యలు చేసుకుంటామని దానికి ప్రభుత్వం, అధికారులే బాధ్యత అని మండల సర్పంచులు హెచ్చరించారు. మండల సర్పంచులు బుధవారం గ్రామపంచాయతీలకు వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నినాదాలు చేశారు. అనంతరం నమస్కులతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీఓ, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, తహసీల్దార్ నరేంద్రలకు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా అభివృద్ధి పనులు ఎలా చేయాలని ప్రశ్నించారు. గ్రామపంచాయతీలకు విడుదల చేయవలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచులు చేస్తున్న అందోళనకు సీపీఎం పూర్తిస్థాయిలో మద్దతు, సంపూర్ణభావం తెలుపుతుందన్నారు. గోవిందరావు ఏ, అభ్యర్థుల సర్పంచుల భాగం శ్రీనివాసరావు, మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ 8 నెలలుగా గ్రామపంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయటం లేదని, దీనివలన తాము ఆర్థికంగా అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులను విడుదల చేయకుండా తమపై విద్యుత్ బిల్లులు చెల్లించాలని, అభివృద్ధి పనులు చేయాలని తీవ్రమైన ఒత్తిడి తీసుకువస్తుందని, దీనివల్ల తాము మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని అందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించాలని అధికారులు ప్రతిరోజు తమపై ఒత్తిడి చేస్తున్నారని, ఈ విధంగా తమపై ఒత్తిడి పెంచితే మండల పరిషత్ కార్యాలయం ముందు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు. గ్రామపంచాయతీలకు చెల్లించవలసిన నిధులను విడుదల చేయకుండా తాము మాత్రం ప్రభుత్వానికి చెల్లించవలసిన విద్యుత్ బిల్లు చెల్లించాలని ఒత్తిడి చేయటం ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనం అని విమర్శించారు. ఒక్కొక్క సర్పంచ్ ఐదు లక్షల నుంచి 30 లక్షల వరకు గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేసి ఉన్నామని, కానీ ఎనిమిది నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా విడుదల చేయకుండా తమను అప్పుల పాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం, అధికారులు ఒత్తిడి వల్ల వడ్డీలకు తీసుకువచ్చి పంచాయతీలలో అభివృద్ధి పనులు చేశామని, కానీ ప్రభుత్వం సకాలంలో చేసిన అభివృద్ధి పనులకు కూడా నిధులు విడుదల చేయకపోతే గ్రామపంచాయతీ అభివృద్ధి ఎలా జరుగుతుందని వారు ప్రశ్నించారు. బుధవారం నుంచి గ్రామపంచాయతీలలో అన్ని రకాల వసూలను నిలిపివేస్తామని వారు హెచ్చరించారు. ట్రాక్టర్‌కు కనీసం డీజిల్ కూడా పోయించలేని పరిస్థితిలలో సర్పంచులు ఉన్నారంటే వాస్తవ పరిస్థితులను ప్రజలు, ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు విషయంపై అధికారులు సర్పంచులకు మాయమాటలు చెప్పి బిల్లులు కట్టిస్తున్నారని ఇది సరైన వద్దతి కాదని అధికారులు వాస్తవాలను అర్థం చేసుకోవాలని కోరారు. మండలం వ్యాప్తంగా నేటికి 11 గ్రామపంచాయతీలు గ్రామపంచాయతీలలో నిధులు లేక విద్యుత్ బిల్లులు చెల్లించలేదన్నారు. అదే విధంగా ప్రతినెల గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు వాయిదాలు (ఈ ఎం ఐ) చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా వాయిదాలు ఎలా చెల్లించాలని సర్పంచులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎనిమిది నెలల నిధులను వెంటనే విడుదల చేయాలని లేనియెడల మండల సర్పంచులందరం మండల పరిషత్ కార్యాలయం ముందు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం పెద్ద బీరవల్లి, మోటామర్రి, చిరునోముల, చొప్పకట్టుపాలెం, జానకీపురం సర్పంచులు సాధినేని చంద్రకళావతి, ఆళ్ల పుల్లమ్మ, కేతినేని ఐలు, ముంకరావు రవి, ఎర్రంశెట్టి సుబ్బారావు, చింత వెంకటేశ్వర్లు, గార్లపాటి సర్పంచ్ భర్త దారెల్లి సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఐకాయిల వివరాలు:

మండలంలో గ్రామపంచాయతీలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం విడుదల చేయవలసిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి. మోటమర్రి సర్పంచ్‌కి 18 లక్షలు, నారాయణపురం సర్పంచ్‌కు రెండున్నర లక్షలు, చొప్పకట్టుపాలెం సర్పంచ్‌కి 10 లక్షలు, జానకీపురం సర్పంచ్‌కి నాలుగు లక్షలు, పెద్ద బీరవల్లి సర్పంచ్‌కి రెండున్నర లక్షలు, చిరునోము సర్పంచ్‌కి 13 లక్షలు, గోవిందాపురం ఏ సర్పంచ్‌కి మూడున్నర లక్షలు, గార్లపాడు సర్పంచ్‌కి నాలుగు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసి ఉంది.

20 రోజులుగా మోటమర్రికి మిషన్ భగీరథ నీళ్లు బంద్

పట్టించుకునే వారే కరువయ్యారు

సర్పంచ్ కేతినేని ఇందు

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని మోటమర్రి గ్రామపంచాయతీకి 20 రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల బంద్ అయ్యాయని, అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని మోటమర్రి సర్పంచ్ కేతినేని ఇందు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలాన్ని మైమరిపించే విధంగా ఎండలు ఉన్నాయని అయినా అధికారులలో ఏమాత్రం చలనం లేదని ఆమె విమర్శించారు. మాట మరి గ్రామపంచాయతీకి 20 రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్ల బంద్ కావటంతో గ్రామస్తులు మంచినీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆమె తెలిపారు. మండల పరిషత్ సర్వసాధ్య సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు ఎంతో గొప్పగా ప్రతిరోజు నీటిని మిషన్ భగీరథ నీళ్ల అందిస్తున్నామని గొప్పలు చెబుతారని, కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా జరుగుతుందని ఆమె తెలిపారు. 20 రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్ల రావటం లేదని, అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని, మిషన్ భగీరథ అధికారుల పనితీరు ఇలా ఉందని ఆమె తెలిపారు. ప్రతిరోజు మిషన్ భగీరథ నీళ్లపై ఆధారపడి ఉన్న గ్రామస్తులు 20 రోజులుగా నీళ్ల రాకపోతే ఏమి తాగాలని ఆమె అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు స్పందించి వెంటనే నీటి సరఫరా చేయకపోతే గ్రామస్తులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు.

జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు బోనకల్ క్రీడాకారులు

నవతెలంగాణ - బోనకల్

41వ జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ముగ్గురు బోనకల్ క్రీడాకారులు ఎంపికైనట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేజెళ్ల సురేష్, జిల్లా కార్యదర్శి బొంత శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి, కోచ్ ఆమరేని లింగయ్య బుధవారం విలేకరులకు తెలిపారు. 41వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలు ఈనెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో రైల్వే స్టేడియం నందు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలకు మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బి.సహస్ర ఎంపికైంది. ఈమె చింతకాని మండలం నాగవరంలోని శ్రీ ఆదర్శ హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతుంది. సహస్ర సబ్ జూనియర్, సీయర్ స్థాయిలో జరిగిన వలు పోటీలలో పాల్గొన్నది. రైట్ బ్యాక్ క్రీడాకారిణిగా ప్రతిభ కనపరుస్తూ స్టార్ క్రీడాకారిణిగా రాణిస్తుంది. అనేకసార్లు జరిగిన జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ వచ్చింది. బోనకల్ గ్రామానికి చెందిన ఎం కీర్తి చిరునోములలో గల సెయింట్ మేరీస్ హై స్కూల్ నందు 9వ తరగతి చదువుతుంది. వలుపర్యు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటూ అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తుంది. సెంటర్ ఫ్లేయర్‌గా రాణిస్తుంది. పి.హర్షిని మండల కేంద్రంలో గల టీఎస్ డబ్ల్యూఆర్ఎస్‌లో పదవ తరగతి చదువుతుంది. చదువులో రాణిస్తూ బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో కూడా ఎంతో నైపుణ్యం కలిగిన క్రీడాకారిణిగా రాణిస్తుంది. రెండేళ్ల నుంచి బాల్ బ్యాడ్మింటన్‌లో కఠోర శిక్షణ పొందుతుంది. ఏదు సార్లు జూనియర్, సీనియర్ విభాగాలలో జరిగిన పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ వస్తుంది. బోనకల్ మండలం బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు వుట్టిముగా మారిపోయింది. బాల్ బ్యాడ్మింటన్ క్రీడ అనగానే మొట్టమొదట రాష్ట్రస్థాయిలో అందరికీ గుర్తుకు వచ్చేది బోనకల్ మండలం కావటం విశేషం. జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన ఈ క్రీడాకారులకు నాగలవంచ ఆదర్శ హై స్కూల్ యాజమాన్యం చావా అరుజ్ కుమార్, దోరవూడి కిరణ్ కుమార్, టిఎన్‌యడబ్ల్యూఓఎస్ ప్రిన్సిపాల్ బుక్య పార్వతీ, పీతకటి రాజేవేని, పీతకటి సంధ్యారాణి, సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

గిరిజన సంఘం మహాసభలను జయప్రదం చేయండి

ప్రచార కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే రాములు నాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

నవతెలంగాణ-వైరా

తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా మూడవ మహాసభలు ఉద్ఘాటన కేంద్రం కారేపల్లిలో ఈనెల 25 26న జరుగుతున్న సందర్భంగా మహాసభల విజయవంతం కొరకు రూపొందించిన ప్రచార కరపత్రాన్ని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బుధవారం ఆవిష్కరించారు. ఆదివేధంగా 25న జరిగే ప్రదర్శన ర్యాలీలో అందరూ పాల్గొనాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న గిరిజన సంఘం జిల్లా మహాసభలు విజయవంతానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 25న జరుగు గిరిజన సంస్కృతి సంప్రదాయాల తో జరుగు ర్యాలీలో అందరూ పాల్గొని ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు, ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, బానోత్ హరిచంద్, తేజావత్ కృష్ణకాంత్, బాదావత్ రమేష్, బానోత్ చరణ్, ప్రసాద్, మరియు వైరా మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలలో గీతాంజలి స్కూల్ విద్యార్థులు ప్రతిభ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని గీతాంజలి స్కూల్ విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ పతకాలు సాధించినట్లు గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ టివి. అప్పారావు తెలిపారు. ముంబాయిలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో గీతాంజలి స్కూల్ విద్యార్థులలో వి.మాన్య సాత్విక్ మొదటి స్థానాన్ని, కే.విశ్వక్ తేజ్ రెండవ స్థానాన్ని గెలుపొందుతూ కనబరిచి గోల్డ్ మెడల్ పతకాలు సాధించి మెరిట్ సర్టిఫికెట్లు పొందారు. మొత్తం 9 దేశాల నుండి వచ్చిన విద్యార్థులలో గీతాంజలి స్కూల్ విద్యార్థులు ఈ కరాటే పోటీలలో కనబరిచి గోల్డ్ మెడల్ పతకాలు సాధించడం చాలా ఇది ఒక గొప్ప వరం అని స్కూల్ విద్యార్థులుని గీతాంజలి స్కూల్ స్టాఫ్ కలిసి అభినందించారు. కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ డైరెక్టర్లు టి.వెర్ణు, టి.అరుజ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-ముదిగొండ

వెంకటాపురం గ్రామానికి చెందిన సూరపల్లి మణెమ్మ అనే మహిళా రైతు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆమెకు సొసైటీలో రుణం ఉండటంతో రూ లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్కు మంజూరు అయినది. సొసైటీ చైర్మన్ తుమ్మకుంట యలగొండస్వామి బుధవారం కార్యాలయంలో మృతురాలు కుమారుడు గోపికి బుధవారం ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం, సీతంతో కె.వెంకటరత్నం, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నూతన బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని బుధవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం కళ్ల అద్దాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని ప్రజలు, ఉద్యోగులు, ప్రయాణికులు సద్వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతి, రిజినల్ మేనేజర్ ప్రభులత, డివిజనల్ మేనేజర్ శ్రీనివాస్, గిరిసింహరావు, ఆసిస్టెంట్ మేనేజర్ రామయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రంను సద్వినియోగం చేసుకోండి

కొమ్మినేని మానవిత సునీత ప్రసాద్

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బదే వార్డులో సాయిబాబా మందిరం వద్ద గురువారం నుండి కంటి వెలుగు కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కంటి వెలుగు కేంద్ర

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
6
ఖమ్మం
గురువారం 16 ఫిబ్రవరి 2023

మతతత్వ బిజెపి విధానాలను తిప్పికొట్టండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

మతతత్వ బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం వేకినాటి వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ బీజెపి పార్టీని తెలంగాణ నుంచి తరిమికొట్టాలని, మతతత్వ చర్యలను సామాజిక ఉద్యమాకారులు, మేధావులు అందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పద్మనాభం సుధాకర్, తుళ్లూరి నాగేశ్వరరావు, ఆంగినేపల్లి నరసింహ్మ, వేముల ప్రసాద్, వర్షపాంగుల వీరన్న, బింగి రమేష్, కొత్తపల్లి వెంకన్న నన్నాయి ఇంద్రసేనారెడ్డి, దానెరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటప్పయ్య ఆశయాలను కొనసాగిస్తాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

ప్రముఖ న్యాయవాది పిండిప్రోలు గ్రామ వాసువ్వలు టి వెంకటేశ్వర్లు తండ్రి సిపిఎం సీనియర్ నాయకులు టి. పెద్ద వెంకటప్పయ్య ఆశయాలను కొనసాగిస్తామని పార్టీ జిల్లా నాయకులు బండి రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో పెద్ద వెంకటప్పయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాసరావు, సిపిఎంఎల్ ప్రజాపంథ సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు, మాజీ పంచాతి లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు తాతా రవీందర్, చామకూరి వెంకన్న, సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు పద్మనాభం సుధాకర్, తుళ్లూరి నాగేశ్వరరావు, పప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత తనిఖీ

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి కస్తూర్బాగాంధీ, మోడల్ స్కూల్ లలో బుధవారం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్ ఆహార పదార్థాల తనిఖీ చేశారు. జిల్లాలోని వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ పీపీ.గౌతమ్ ఆదేశాలతో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాణ్యతను పరీక్షించే ప్రత్యేక ఫుడ్ సేఫ్టీ వాహనం ద్వారా విద్యాలయాలలో తనిఖీలు చేశారు. స్టోర్ రూమ్‌లో నిల్వఉన్న నిత్యావసర వస్తువుల నాణ్యత, గడువు తేదీలను పరిశీలించారు. పాల నాణ్యతపై పరీక్షలు చేశారు. లాబ్ పరీక్షల కోసం శాంపిల్స్‌ను సేకరించారు. వసతి గృహాల్లో వంటలు వండుతున్న క్రమంలో సిబ్బంది తీసుకున్న జాగ్రత్తలను గమనించి తగు సూచనలు చేశారు. విద్యార్థులతో ఆహార నాణ్యతపై ఆరా తీశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వెంట ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్, స్పెషల్ ఆఫీసర్ రూప్‌సింఘన్న, మధ్రికార్జున్, విజయ్ పాల్గొన్నారు.

రైతు మృతికి భట్టి నివాళి

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో కమలాపురం పంచాయతీ శివారి అయ్యగారిపల్లిలో ఇలవల వెంకటరెడ్డి(61) అనే రైతు గ్రామంలోని గత ఏడాది డిసెంబర్‌లో భూవివాదంలో ప్రత్యర్థుల చేతిలో దాడికి గురై చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. వెంకటరెడ్డి మృతదేహాన్నిసీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి వందిరి అంజయ్య, నాయకులు బుద్దెల బాబు, పప్పుపాటి కృష్ణ, మట్ట బాబురాంరెడ్డి, వల్లూరి భద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ- కల్లూరు

మండల పరిధిలోని పెద్ద కొరుకొండ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ ఎస్సై రమ్య ఆధ్వర్యంలో పట్టుకున్నారు. అందులో 27.5 క్వింటాల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వాహనాను పోలీస్ స్టేషన్ కి తరలించారు.

ఏ పార్టీ వచ్చినా కలుపుకుపోతాం

మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హన్మంతురావు

నవతెలంగాణ- ఖమ్మం

కాంగ్రెస్లో కలిసి పనిచేస్తానంటే ఏ పార్టీ వచ్చిన కలుపుకుపోతామని మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంతరావు స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మంలోని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్‌లో పాత్రులైన రాహుల్ గాంధీ చెప్పిన మాటలకు కట్టుబడి ఉన్నామని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇస్తామని అన్నారు. రాబోవు రోజుల్లో కచ్చితంగా కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్, వైరా నియోజకవర్గ పిసిసి సెంబర్ వడ్డే నారాయణరావు, ఏఐఎస్ రవికుమార్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

జాజిరి శ్రీనివాస్‌కు మాతృ వియోగం

నవతెలంగాణ- సత్తుపల్లి

సీపీఐ(ఎం) సత్తుపల్లి మండల కార్యదర్శి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్‌కు మాతృ వియోగం కలిగింది. శ్రీనివాస్ తల్లి కాంతమ్మ (72)కు సోమవారం గుండెపోటు రావడంతో హుటాహుటిన ఖమ్మంలోని మమత హాస్పిటల్‌కు తరలించారు. ఆక్కడ చికిత్స పొందుతున్న క్రమంలో బుధవారం ఉదయం 11గంటల సమయంలో మళ్ళీ గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు. శ్రీనివాస్ స్వగ్రామం కామేపల్లి మండలం అడవి మద్దులపల్లిలో గురువారం 10గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని సత్తుపల్లి సబ్‌డివిజన్ సిపిఐ కార్యదర్శి పిసిసి సెంబర్ వడ్డే నారాయణరావు, ఏఐఎస్ రవికుమార్, సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, సంద్ర చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ- సత్తుపల్లి

సిద్దారం గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాలును మంజూరు చేయించిన ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్యతో పాటు మంజూరు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు ఆ గ్రామ సర్పంచ్ నల్లంటి ఉదయలక్ష్మీనాకిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉదయలక్ష్మీనాకిరెడ్డి, ఎస్సీ కాలనీ ప్రజలు మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా కమ్యూనిటీ హాలుకోసం ఎదురు చూస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సంద్ర ప్రత్యేక చొరవ చూపించి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 25లక్షలు మంజూరు చేయించడంపై ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ప్రజలు సంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రభాకరరావు, ఉప సర్పంచ్ కంచర్ల రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, సాదు రామవులు, జి.కృష్ణయ్య, రామకృష్ణ, మహేశ్, నాగరాజు, కిశోర్, కిశోర్, వెంకటేశ్వరరావు, శ్రీను, సాదు జానకిరామ్ పాల్గొన్నారు.

మిట్టపల్లి క్షాత్ స్టోర్స్‌ను పరిశీలించిన సిపిఐ (ఎం) నాయకులు

నవతెలంగాణ- వైరాటౌన్

పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న మిట్టపల్లి క్షాత్ స్టోర్‌లో బుధవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించింది. క్షాత్ స్టోర్‌లోని బట్టలు చాలా వరకు కాలిపోయినవి. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయిన మిట్టపల్లి శ్రీనివాసరావు క్షాత్ స్టోర్‌ను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంత రాంబాబు, పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శివర్గ సభ్యులు బోడపట్ల రవీందర్ పరిశీలించారు. అగ్ని ప్రమాదం వలన సుమారు 20 లక్షల రూపాయలు పైగా నష్టం వాటిల్లిందని తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

మొక్కలొన్న పంటలను పరిశీలించిన ఏడీఏ

నవతెలంగాణ- కూసుమంచి

మండలంలోని గట్టుసింగారం గ్రామంలో బుధవారం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ చంద్ర మొక్కలొన్న పంటను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కలొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లు గమనించడం జరిగిందని, తొలిదశ పురుగు యొక్క మొదటి దశ లార్వాలు ఆకులోని పత్ర హరితాన్ని తినడం వల్ల ఆకులపై తెల్లటి పోర ఏర్పడుతుందన్నారు. రెండు మరియు మూడో దశ లార్వాలు ఆకునుచుట్టుకొని ఉంటూ రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్ఛుకున్న ఆకుల్లో వరుసగా రంధ్రాలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో గట్టుసింగారం ఏతఁక వంశీకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

నేడు వైఎస్ఆర్‌టీపీ కార్యాలయం ప్రారంభం

హాజరుకానున్న వైఎస్ విజయమ్మ

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మండలంలోని పెద్దతండా పరిధిలోని సాయిగణేష్ నగర్ కాలనీలో నిర్మించిన వైయస్సార్ టీపీకార్యాలయాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి వైఎస్ విజయమ్మ చేతుల మీదుగా గురువారం ఉదయం 10 గంటలకు ప్రారంభం చేయనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వర్కింగ్ నవతెలంగాణ నిర్వాహక కార్యదర్శి నాగేశ్వర రావు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి జిల్లాలో ఉన్నటువంటి పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, వైఎస్ అభిమానులు అధిక సంఖ్యలో

హాజరై విజయవంతం చేయాలని కోరారు..

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి భారీకోత..

రాష్ట్రంలో రుణమాఫీ లక్ష వరకు వెంటనే చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-భౌదేష్ట

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయరంగంకు భారీ కోత విధించిందని, దీని వల్ల పరువులు ధరలు విపరీతంగా పెరిగి రైతులకు భారం రెట్టింపు అవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంత రాంబాబు అన్నారు. బుధవారం వింతపల్లి ప్రసాద్ అధ్యక్షతన మండల పరిధిలోని స్టేట్ నగర్ గ్రామంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు, బొంత రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీ ఏటి వేల కోట్ల రూపాయల తగ్గించటం జరిగింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ వెంటనే చేయాలి. ఇంధన సబ్సిడీ పెంచాలి ఉన్న పేదలకు గృహ నిర్మాణంకు బదు లక్షల రూపాయలు అందించాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మండల కార్యవర్గ చెరకుమల్లి కుటుంబరావు, జిల్లా నాయకులు చింతనిప్పు చలపతిరావు, మండల కమిటీ సభ్యులు, కట్టా రాంబాబు, వుల్లూరి వెంకటేశ్వరరావు, కాటయ్య, హరిచంద్, చిన్న దానయ్య, కుమారి, నరోజినీ, సాంబయ్య, గోపయ్య, ఆజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆ లాటరీని రద్దుచేసి తిరిగి నిర్వహించాలి

ఆర్డీవో కార్యాలయం ఎదుట లబ్ధిదారుల ధర్నా

నవతెలంగాణ- కల్లూరు

కాంతంపేట సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తీసిన లాటరీలో అవకతవకలు జరిగి అనర్హులకు ఇల్లు కేటాయించారని ఆరోపిస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట లబ్ధిదారులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఒకే కుటుంబంలో ఆరుగురికి ఇల్లు కేటాయించడం జరిగిందని, కల్లూరులో నివానం ఉండని వారికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించబడ్డాయని, ఈ విధంగా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. తీసిన లాటరీని రద్దుచేసి అర్హులను గుర్తించి అంతవరకే లాటరీ తీయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో సీపెచ్ సూర్యనారాయణకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె హెూమర్ ఖి, ఖుర్ర ఉమామహేశ్వరి, ఎస్ కే.జమీల, ఎస్.కె.కరిమున్, నాగమణి, రకియా నుల్సన్, వెంకట నాగలక్ష్మి పాల్గొన్నారు.

ముగిసిన రేజర్ల 'గుట్టసత్తెమ్మతల్లి' తిరునాళ్లు

నవతెలంగాణ- సత్తుపల్లి

సత్తుపల్లి మండలం రేజర్లలో వేంచేసిన గుట్ట సత్తెమ్మతల్లి అమ్మవారి తిరునాళ్లు ప్రతియేటా మూడు రోజుల పాటు అశ్వంత భక్తి శ్రద్ధలతో గత 26 యేండ్లుగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. 50 యేండ్లకు పైగా రేజర్ల గుట్టనుంచి ఈ ప్రాంతంలోని రోడ్లు, ఇతర వనులకు మట్టి, కంకరను తరలించుకునే క్రమంలో అమ్మవారి ఆశీస్సులు ఉండాలనే ఉద్దేశంతో గుట్ట కింద భాగంలో రోడ్డు పక్కగా రాతితో గుట్టసత్తెమ్మతల్లి అమ్మవారిని ప్రతిష్ఠించి చిన్నపాటి పందిరి వేసి పూజలు జరుపుకుంటూ వస్తున్నారు. రేజర్ల గ్రామస్తులు అమ్మవారికి గుడి కట్టించాలని సంకల్పించుకొని గుడి నిర్మాణాన్ని పూర్తిచేసి నవంబరు 17, 1996వ సంవత్సరంలో గుడిని ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో తిరునాల మహోత్సవాలను మూడు రోజుల పాటు అశ్వయోగంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ఈనెల 13నుంచి ప్రారంభమైన అమ్మవారి తిరునాళ్ల బుధవారం అర్ధరాత్రితో ముగిశాయి.

సత్తెమ్మతల్లి అమ్మవారిని దర్శించుకున్న సంద్ర...

రేజర్లలో గత మూడు రోజులుగా జరుగుతున్న గుట్టసత్తెమ్మతల్లి తిరునాలను ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య బుధవారం సందర్శించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సంద్ర ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, అత్త కమిటీ ఛైర్మన్ శీలంవారి హరికృష్ణారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకరరావు, ఎస్సీ రవి, అంకమరాజు, భీమిరెడ్డి గోపాలరెడ్డి, చింతల సురేందర్‌రెడ్డి, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి (ఎర్రబాబు), గొర్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పోపూరి క్రషర్

పనులు నిలుపుదల చేయాలని తహశీల్దార్ ఆదేశం

నవతెలంగాణ- పెనుబల్లి

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న దేవతల గుట్టలోని పోపూరి క్రషర్ పనులను వెంటనే నిలుపుదల చేయాలని బుధవారం తహశీల్దార్ రమాదేవి ఆదేశించారు. ఈ మేరకు రెవెన్యూ ఆర్ఐ శ్రీనివాస్ పోపూరి క్రషర్ స్థలానికి చేరుకుని క్రషర్ పనులు నిలుపుదల చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సరియైన వత్తాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ నడుపుతున్నారని వెంటనే నిలుపుదల చేయాలని లేనిపక్షంలో చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగేళ్లుగా పోపూరి ఆంటీపుడు లంక సాగర్ చర్ద ఉన్న క్రషర్ దేవతల గుట్ట కింద భాగంలోని ప్రభుత్వ భూమిలో కళ్లు చేసి నాలా కన్వర్షన్ చేయకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దర్జాగా నడుపుతున్నాడు. కాగా సైతం పశ్చిమగోదావరి చింతలపూడి కి చెందిన వ్యక్తి పేరు తప్పుడు సాగర్ సృష్టించి మైనింగ్ అధికారుల అండతో తాత్కాలిక లైసెన్స్‌లో కాగా పనులను నిర్వహిస్తున్నాడని రెవెన్యూ పరిశీలనలో వెల్లడైనట్లు సమాచారం. కాగా ద్వారా ప్రభుత్వానికి రావలసిన ఆదాయం గండిపడటంతో కాగా నిర్వహణపై తాసిల్దార్ సుందిలి క్రషర్ మానిపేతకు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కాగా నిర్వహణ జరిగితే సహించేది లేదని నిర్వాహకులను తహసిల్దార్ హెచ్చరించారు.

కాంట్రాక్ట్ కార్మికులతో ఒప్పందం జరగాలి

4వ రోజు డోలమైట్ రైల్వే కార్మికుల ఆందోళన

నవతెలంగాణ-కారేపల్లి

విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ పరిశ్రమ మాధారం డోలమైట్ మైన్స్‌లో రైల్వే కాంట్రాక్ట్ కార్మికులతో యాజమాన్యం 26 రోజుల పని కల్పన, ఇతర సమస్యలపై ఒప్పంద చేసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న ఆందోళన బుధవారంతో నాల్గవ రోజుకు చేరుకుంది. రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మాధారం సివిల్ ఇంజనీర్ కు సీపీటీయూ, ఏఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీటీయూ మైన్స్ కార్మిక్ గుంపెనవల్లి నర్సింహారావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్‌లు మాట్లాడుతూ మాధారం మైన్స్‌లో రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు తక్కువ రోజుల పని కల్పనతో ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కనీసం 26 రోజుల పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నో ఏండ్లుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కరువైందన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యం స్పందించి చర్చలు జరిపి రాతపూర్వక ఒప్పందం జరపాలని డిమాండ్ చేశారు. లేకుండే అందోళన తీవ్రతరం చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌టీయు, సీపీటీయు నాయకులు బాదావత్ వీరు, ఎసికె ఖైరుద్దిన్, ఎసికె ఇబ్రహీం, ఖి.రవికుమార్, ఇస్రాపత్ హుస్సేన్, గుండెబోయిన లక్ష్మీనారాయణ, బి.కళావతి, బి.వీరన్న, ఎసికె.ఇబ్రహీం, ప్రసాద్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణాభివృద్ధి

జడ్పీ చైర్మన్ బిందూల కమల రాజు

నవతెలంగాణ-మధిర

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణాభివృద్ధి జరిగిందని జడ్పీ ఛైర్మన్, టీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ బిందూల కమల రాజు పేర్కొన్నారు. మధిర మున్సిపాలిటి పరిధిలో వట్టుల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గడ్డి మార్నింగ్ మధిర కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మొండితోక లత తో కలసి ఆయన పాల్గొన్నారు అందులో భాగంగా 11, 12, 22 వార్డులో మార్నింగ్ వాక్ చేస్తూ ఆయా వార్డులలో మొత్తం కలియ తిరిగారు. ఆ వార్డులలో ఉన్న సమస్యలు పరిష్కారం తో పాటుగా చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ప్రజలతో ఆయన నేరుగా చర్చించారు. కార్యక్రమంలో ఏతఁ నరేష్ రెడ్డి, వైస్ ఛైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, వార్డు కౌన్సిలర్లు గద్దల మాధురి నాని, యన్నం శెట్టి ఆప్పారావు, ఆరిగే శ్రీనివాసరావు, కంచెర్ల సుధాకర్ రావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

వైరా పట్టణ జిల్లా వైఎస్ పార్టీ అధ్యక్షునిగా మద్దెల రవి నియామకం

నవతెలంగాణ-వైరా

వైరా పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షునిగా మద్దెల రవిని నియమించారు. బుధవారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జరిగిన ఒక కార్యక్రమంలో రవికి ఎమ్మెల్యే రాములు నాయక్ నియామక పత్రాన్ని అందజేసారు. మద్దెల రవి గత కొన్నేళ్లుగా మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా పని చేస్తూ బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘంలో పని చేస్తూ కార్మిక సమస్యలపై పోరాడుతూ ఆ పార్టీ నాయకత్వ దృష్టిని ఆకర్షించాడు. మంగళవారం పట్టణ అధ్యక్షుడిగా పనిచేసిన ధార్ల శేఖర్ ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం వైరాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన వర్గంలో చేరటంతో మద్దెల రవిని పట్టణ అధ్యక్షుడిగా నియమించారు.

హామీల అమలులో బీఆర్ఎస్, బీజేపీలు విఫలం

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుట్టేరు గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పిసిసి పొలిరు ఇంచార్జ్ రాయల నాగేశ్వరరావు గడప గడపకు వెళ్లి ఏపికి, టీఆర్ఎస్‌ల వైఫల్యాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు మందడి ఇజ్జాయిల్, ఉన్నం రాజశేఖర్, భాజ సత్యనారాయణ, పొట్టు కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లంజపల్లి శ్రీను, మనవాసం బ్రైల్ రెడ్డి, పిదమర్తి రాజేష్, గుట్టేరు మాజీ సర్పంచ్ భూక్య పీరన్న, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

తీర్థాల జాతర ఏర్పాట్లు పరిశీలించిన డీపీవో

నవ తెలంగాణ-ఖమ్మంరూరల్

మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని తీర్థాల సంగమేశ్వర ఆలయంలో నిర్వహించనున్న జాతర ఏర్పాట్లను డీపీవో అప్పారావు బుధవారం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, భక్తులకు అవసరమైన తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తారం హైస్కూల్లో మోటివేషన్ తరగతులు

నవతెలంగాణ-ముదిగొండ

మండలపరిధిలో ముత్తారం హైస్కూల్ నందు పదవతరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఖమ్మం బాలాజీ ఎస్టేట్స్, కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులను బుధవారం నిర్వహించారు. ఇంపాక్ట్ ఫౌండేషన్, మోటివేషనల్ స్పీకర్ ఆకుల వెంకటేశ్వర్లు విద్యార్థులకు అవసరమైన స్టడీ స్కిల్స్, మెమొరీ టెక్నిక్స్, గోల్ సెట్టింగ్స్, మేనేజ్మెంట్ తదితర అంశాలపై బోధించారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉపేందర్, బాలాజీ ఎస్టేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి, బాలాజీ ఎస్టేట్స్ మార్కెటింగ్ డైరెక్టర్స్ చిలకల రామకృష్ణ, ఉపేందర్ పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ- కల్లూరు

పట్టణంలోని నిరుపేదలకు డబల్ బెడ్‌రూమ్ గృహాలను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. స్థానిక మేజర్ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ లక్ష్మినేని నీరజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాసిల్దార్ బాల్ ప్రసాద్ లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. పట్టణం పట్టణంలోని నిరుపేదల కోసం ఖాన్ ఖాన్ పేట సమీపంలో నిర్మించిన 96 డబల్ బెడ్‌రూమ్ గహాలకు పట్టణంలోని 1230 మంది నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు, వీరిలో లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో. 96 మంది లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో. వైస్ చైర్మన్ మందల జన్నెనర్ లక్ష్మినేని. రఘు, ఈవో కృష్ణారావు, ఎంపిటిసి మారిరాజు. లక్ష్మణరావు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.జాన్‌పాషా, ఆర్ఐ అనర్ పాషా వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి

నవతెలంగాణ-తల్లాడ

విద్యార్థులు లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని కర్రవల్లి సర్పంచ్ బలారి లక్ష్మి ఆకాంక్షించారు. మండలంలోని కర్రవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్బాస్ట్ పరీక్ష కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శీలం శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ పోతరాజు వెంకటయ్య, శివారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు పట్ల ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

సమావేశంలో ఎంపీపీ లక్కినేని లలిక్య వినీల్

నవతెలంగాణ- పెనుబల్లి



పెనుబల్లి మండలాన్ని అభివృద్ధిపదం వైపు నడిపించే

అనువనం...జనస్పరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సత్యమేవ జయతు
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 16 ఫిబ్రవరి 2023
7

తాగునీటి సమస్య ఉంటే తెలియజేయండి

- సర్పంచ్ మహేష్

నవతెలంగాణ-పెనుపాక

పంచాయతీలో తాగునీటి సమస్య ఉంటే తెలియజేయాలని సర్పంచ్ కోరారు. బుధవారం పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిరావుపేట గ్రామం లోని 8వ వార్డులో ట్యాంకు దగ్గర మెయిన్ గేట్ వాల్ ఇంటర్నల్ పైపు లీకేజీ అవడంతో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా ఉండడంతో స్థానిక సర్పంచ్ మహేష్ వెంటనే స్పందించారు. గ్రామమంచాయతీ సిబ్బందితో మరమ్మత్తు పనులను చేయించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలని సర్పంచ్ మహేష్ తెలియజేశారు. ప్రతిరోజు గ్రామపంచాయితీ పరిధిలో శానిటేషన్ పనులు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నాగిని, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

నీలాద్రికి స్పెషల్ బస్సులు

నవతెలంగాణ-చంద్రుగొండ

మహాశివరాత్రిని పురస్కరించుకొని కొత్తగూడెం డిపో నుండి కొత్తగూడెం, చందుగొండ మండలాల నుండి నీలాద్రికి, అన్నపురెడ్డిపల్లికి స్పెషల్ బస్సులు నడవబడునని డిపో మేనేజర్ బాజాల వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా మహాసభకు బయలుదేరిన ఆర్ఎంపీలు

నవతెలంగాణ-పెనుపాక

ఖమ్మంలో జరుగుతున్నటువంటి గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 22వ మహాసభకు మండల ఆర్.ఎం.పి కమిటీ సభ్యులు బుధవారం బయలుదేరారు. ఆర్ఎంపీ సంఘం మండల అధ్యక్షులు రవి శేఖర్ వర్మ ఆధ్వర్యంలో మండలంలో 50 మందికి పైగా మహాసభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల సంఘం జిల్లా నాయకులు ఎగ్గని శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామాలలో ఆర్ఎంపీల సేవలు మరువలేనివని తెలియజేశారు.

ఘనంగా శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి

200 మందికి అన్నదాన కార్యక్రమం

బంజారా కమ్యూనిటీ భవన్ కు చందు నాయక్

రూ.5,16,000 విరాళం

నవతెలంగాణ పాల్వంచ

ప్రపంచ బంజారా 5వ ధర్మ గురువు సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాలను పాల్వంచలోని బొల్లోరు గూడెం బంజారా కమ్యూనిటీ భవన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో గనియా నాయక్, కేటీపీఎస్ ఏడవ దశ టీఏ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, కేటీపీఎస్ 5 వారి దశల టీఏ ఇంజనీర్ ప్రభాకర్ రావు, దీక్ష మంగీలాల్, దీక్ష రాందాస్, ప్రముఖ న్యాయవాదీ హరి చందు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బానోత్ బాలు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా చందు నాయక్, ప్రధాన కార్యదర్శి కుర్ర రాములు, జాయింట్ సెక్రెటరీ భూక్య హిరత్ గాంధీ, వాసు నాయక్, పాల్గొన్నారు.

బంజారా భవన్ కు చందునాయక్ 5,16,000 విరాళం

పాల్వంచ పట్టణంలోని బొల్లోరు గూడెంలో నూతనంగా నిర్మిస్తున్న బంజారా కమ్యూనిటీ భవన్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ బాలు నాయక్ 5,16,000 విరాళం అందింది తద్వారా దశ నిర్మాణ పనులు పూర్తి చేయించినారు,

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఏసీపీ

నవతెలంగాణ- సత్తుపల్లి

సత్తుపల్లి (కల్లూరు) ఏసీపీగా ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన బొజ్జ రామానుజం బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామానుజం ఎమ్మెల్యే సండ్రకు పుష్పగుచ్ఛం అందించారు. ఏసీపీ రామానుజంకు ఎమ్మెల్యే సండ్ర అభినందనలు తెలిపారు.

ఘనంగా ఉడతనేని వెంకట్రావు వర్ధంతి

నవతెలంగాణ-దమ్మపేట

దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామంలో సిపిఎం నాయకులు అమరజీవి కామ్రేడ్ ఉడతనేని వెంకట్రావు 31వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఉడవనేని స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస్ రావు ఎగురవేశారు. ఉడవనేని వెంకట్రావు చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉడవనేని వెంకట్రావు ఈ ప్రాంతంలో సీపీఎం పార్టీ ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని, రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల పేదల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారాని అన్నారు. తన ప్రాణం ఉన్నంతకాలం ఎర్రజెండా పట్టుకొని దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా పెత్తందారులకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం నికరంగా పోరాటం చేశారని మహనుభావుడని ఆదర్శ జీవి అని ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో ముష్టిబండ పార్టీ గ్రామ కార్యదర్శి కొదిపోగు శ్రీనివాసరావు, కే జగపతి, కే రంభయ్య, జగన్నాధపు శ్రీనివాసరావు, కోకలకుంట చిట్టారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వ సభ్య సమావేశం

చంద్రుగొండ : గురువారం మండల పరిషత్ సమావేశం నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అనూహ్యపూర్వ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతన జరిగేసమావేశానికి సభ్యులందరూ ఉదయం 10.30 గంటలకు సమావేశానికి హాజరు కావాలని సూచించారు. మండల స్థాయి అధికారులు తమతమ శైలామానిక అభివృద్ధి నివేదికలు వది కాపీలు కార్యాలయంలో అందజేయాలని అన్నారు.

అంజనాపురంలో ఘనంగా సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

బూర్గంపాడు : బంజారాలు తమ సాంస్కృతి సాంప్రదాయాలను అందించాలని వాటిని మర్చిపోకుండా ముందు తరాలకు కానుకగా ఇవ్వాలని అంజనాపురం గ్రామ సర్పంచ్ భూక్య భారతి అన్నారు. అంజనాపురంలోని అంజనేయ స్వామి అలయం వద్ద సేవాలాల్ మహారాజ్ 283వ జయంతిని బుధవారం లంబాడీ జాతి ముద్దుబిడ్డలు యువకులు ఉద్యోగస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి భోగ్ బండారు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య సీతారాములు నాయక్, భూక్య నరసింహ నాయక్, బానోత్ హుస్సేన్ నాయక్ భూక్య సేవాలాల్ నాయక్ పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం

జెట్ సోర్సింగ్ కార్మికుల నిరవధిక సమ్మె సంఘీభావం

నవతెలంగాణ-ఇల్లందు

గత 43 రోజులుగా ఇల్లందు బదీడీఏ, ఏడీడీఓ ఆఫీసు ముందు నిరవధిక సమ్మె చేస్తున్న బ్రైల్ వెల్ఫేర్ ఏంఎహెచ్ హాస్టల్ జెట్ సోర్సింగ్ కార్మికుల శిబిరాన్ని ఆచాజీ, డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆబ్బల నవి, కాళంగి హరికృష్ణలు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం సీబదీయూ జిల్లా నేత తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ 24 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని గత 43 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులు ఆర్థికపరంగా ఇబ్బందులు ఈదుస్తున్నారు. న్యాయంగా రావాల్సిన పెండింగ్ జీతాల కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి రావడం దుర్మార్గం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను ఆర్భాటంగా జనరంజక బడ్జెట్ అని చీరాలు పోతున్నది, కానీ వీరికి న్యాయంగా రావాల్సిన జీతం కోసం సమ్మె చేయాల్సిన దుస్థితి రావడం కోతనీయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో సమ్మె చేస్తున్న కార్మికులకు ప్రత్యక్షంగా మద్దతు ఇస్తామని, పోరాటంలో పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసం పద్మ, భుంజ జయ, ఈసం సుధామ, ఈసం భద్రమ్మ, వర్సా సుధ, తాటి భారతి, ముక్కటి శైలజ, బీజ్జ దీవ, పాయం విజయ భారతి,తోరేం సుజాత, గుంపెన నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతి పనుల ఆలస్యంపై ఆగ్రహం

మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములను పరిరక్షించండి

రానున్న 15 రోజుల్లో క్రీడా ప్రాంగణాలు పూర్తి చేయాలి

కలెక్టర్ అనుదీప్

పట్టణ ప్రగతి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-పాల్వంచ

మున్సిపాలిటీలలో ప్రజలకు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అనుదీప్ అధికారులకు ఆదేశించారు బుధవారం కలెక్టరేట్లో మిని సమావేశపు హాల్లో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులు, డీఇలు, ఏఇలు, శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పనులు ఎందుకు జరగడం లేదని, భయం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి ఎందుకు తాత్సారం చేస్తున్నారని పబ్లిక్ హెల్త్ డిఈ శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. కాంట్రాక్టరేతో ఏ సమస్య ఉంది ఎందుకు పనులు జరగడం లేదు ఆస్తి ఎందుకు తగ్గింది, ఎందుకు చలనం లేకుండా పోయిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు వారాల నుండి పనులు జరగడం లేదని కారణాలు చెప్పడాని పనులు జరగాలని సూచించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. వైకుంఠధామాలకు రహదారి, విద్యుత్తు, మంచినీరు, మరుగుదొడ్డి సౌకర్యాలు ఉండాలని చెప్పారు. వైకుంఠధామాలు నిర్మాణపు నిరంతర పర్యవేక్షణ చేయాలని చెప్పారు. మార్చి 5వ తేదీ నాటికి ఇల్లంది మున్సిపాలిటీలో ఎఫ్ఎస్‌టిపి (ఫ్రీఫ్ కాల్ స్లెడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) లో గ్రీనరీ మియావకీ ఏర్పాటు కావాలని చెప్పారు. ఎఫ్ఎస్‌టిపి పనులు ప్రారంభించాలని చెప్పారు. కొత్తగూడెం, ఇల్లందులలో ఐస్ రింకాలనల్లో పనులు పూర్తిచేసి ఈ నెలాఖరి వరకు ప్రారంభించాలని చెప్పారు. సీఇంధన కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. కొత్తగూడెం 15, ఇల్లందులో 10, మణుగూరులో 10, పాల్వంచలో ఐదు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉందని రానున్న 15 రోజుల్లో పూర్తి చేయాలని గుర్తించినవి కూడా ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన వుట్‌వాల్, బాస్కెట్‌బాల్ కోర్టును, టోర్నులు ఏర్పాటు చేయాలని చెప్పారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో నర్సరీలో మొక్కలు పెంచడానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములు పరిరక్షణకు బరన్ ఫెన్సింగ్ వేయాలని భూములు పరిరక్షణపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందజేయాలని చెప్పారు. రహదారుల వెంబడి నీళ్ళు నిలుచుకుంటా చర్యలు చేపట్టాలని చెప్పారు. సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై మున్సిపల్ అధికారులు వేగం పెంచాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ వర్సన్ సీతాలక్ష్మి, పాల్వంచ ప్రత్యేక అధికారి డాక్టర్ పురంధర్, పాల్వంచ, ఇల్లంది మున్సిపల్ కమిషనర్లు శ్రీకాంత్, అంకుష్ వలి, వర్కింగ్ హెల్త్ డి.శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్‌ఈడీ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు పూజారి ఉపాధ్యాయురాలిదే.

ఏటిలో నూరు శాతం ఫలితాలు పొందించాలి

కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-పాల్వంచ

విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలంటే ఆ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కలెక్టర్ అనుదీప్ అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో 10వ తరగతి పరీక్షలు, యుడైస్ ప్లస్, ఆధార్ నమోదు, మన ఊరు మన బడి కార్యక్రమాలపై సెక్టోరల్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, తొలిమెట్టు మండల నోడల్ అధికారులు, అన్ని ప్రభుత్వ లోకల్ బాడీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పరీక్షలో ఫెయిల్ అయితే అది టీచర్ ఫెయిల్యూర్ గానే పరిగణించాలని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలని చెప్పారు. జిలాల్లో 334 పాఠశాలలకు చెందిన 6074 మంది బాలురు, 6416 మంది బాలికలు మొత్తం 12490 మంది పరీక్షకు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరుగనున్నాయని చెప్పారు. అల్పాహారం అందించుటకు 20 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో 80.8 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించాలని చెప్పారు. 10వ తరగతి పరీక్షల్లో భద్రాద్రి జిల్లా టాప్ లో ఉండాలని ఆయన సున్నం చేశారు. మన ఊరు మనబడి పాఠశాలల మనుబలి ఈ నెల 28, మార్చి 15, 25 వరకు జరగాల్సిన పనులపై కార్యదర్శుల నివేదిక ఇవ్వాలని ఆయన ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్, మన ఊరు మన బడి వర్కింగ్ గ్రూప్ ఇంజినీరింగ్ అధికారులు, అన్ని మండలాల ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

సాయంత్రం అల్పాహారం అందజేత

మండలంలో 180 మంది విద్యార్థులకు లబ్ధి

మొత్తం రూ.91760లు వ్యయం

నవతెలంగాణ-అశ్వాపురం

వదీ తరగతి విద్యార్థులకు బుధవారం నుంచి ఉదయం, సాయంత్రం పూట ప్రత్యేక తరగతులను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులుంటాయి. కరోనా తర్వాత వందశాతం హాజరుతో పాఠశాలలో పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నుంచి వదీ తరగతిలో ఆరు సబ్జెక్టులకు ఆరు పేపర్లతోనే పరీక్షలను నిర్వహిస్తారు. ఉత్తీర్ణత శాతం పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో భాగంగా విద్యార్థులకు పరీక్షల పూర్తయ్యేంత వరకూ ప్రత్యేక తరగతులను నిర్వహించాలని నిర్ణయించింది. ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు వదీతరగతి పరీక్షలను నిర్వహిస్తున్న విషయం విదితమే. అయితే బుధవారం నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు 34 పని దినాలపాటు అయా విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం (స్నాక్స్) అందించనున్నారు. ఈ క్రమంలో అల్పాహారం కోసం ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 ఖర్చు చేస్తున్నట్లు వివరించింది. తద్వారా మండల వ్యాప్తంగా 6 పాఠశాలల్లో 180 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారు. వారికి స్నాక్స్ కోసం రోజుకు రూ.2700 లు ఖర్చు అవుతుందని, 34 రోజులకు వారికి రూ.91,760 ఖర్చు చేస్తున్నామని ఎంఈఒ క్రిష్ణయ్య బుధవారం తెలిపారు. ఈ నిధులను అయా పాఠశాలల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. అప్పటికప్పుడు వండి వేడిగా ఉండే పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒక్కో జిల్లాలో ఒక్కో వంటకాన్ని సాయంత్రం అందించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డీఈవోలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అరటిపండు తోపాటు ఏదైనా వేడిగా ఉండే వంటకం అందించాలని నిర్ణయించారు. ఉడికించిన శనగలు, అటుకులు, చుడువ, వేయించిన వర్షీలు, బెల్లం, ఉడికించిన గుడ్డు, రెండు సమోసాలు, బిస్కెట్ ప్యాకెట్, వకోడీ, ఉడికించిన వర్షీలు ఇచ్చే అవకాశమున్నది. సోమవారం నుంచి శనివారం వరకు ఒక్కో రోజు ఒక్కో వంటకాన్ని విద్యార్థులకు అందించాలని భావిస్తున్నారు.

పాఠశాలలు	విద్యార్థులు	వ్యయం
అశ్వారావుపేట	87	44370
మామిళ్ళవారిగూడెం	39	19890
అశ్వారావుపేట(బి)	16	8160
నారాయణపురం	16	8160
గుమ్మడవల్లి	12	6120
అమ్మకుంటపురం	10	5100
మొత్తం(6)	180	91890

పామాయిల్ సాగుపై దృష్టి సారించాలి

వ్యవసాయ శాఖ ఏడిఏ అశ్వల్ బేగం

నవతెలంగాణ-చంద్రుగొండ

పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ ఏడిఏ అశ్వల్ బేగం అన్నారు. బుధవారం మండలంలోని మద్దుకూరు గ్రామంలో ఉద్యమన ఉద్యానవన, పట్టు పరిశ్రమ, గోదావరి ఆగ్రిటెక్ ఆధ్వర్యంలో జరిగిన పామాయిల్ రైతుల అవగాహన సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం పామాయిల్ సాగు కోసం నల్లిడి ఇవ్వడానికి సిద్ధంగా ఉందని రైతులు సాగుపై దృష్టి సారించాలని, పామాయిల్ కు మార్కెట్ ఎప్పుడూ ఉంటుందన్నారు. పామాయిల్ తో పాటు అంతర్ పంటగా ఉమాస జాతర పంటలు సాగు చేసుకోవచ్చని చెప్పారు. రైతులందరూ పెస్టి సైడ్స్ వాడకుండా గోవు ఆధారిత సాగుపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి వినయ్, అశ్వపు రెడ్డిపల్లి మండల వ్యవసాయ అధికారి అనూష, హార్టికల్చర్ అధికారి కీరత్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు లింగయ్య పంచాయతీ సర్పంచ్ మినీర్, వ్యవసాయ విస్తరణ అధికారులు విజయ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా జర్నలిస్ట్ క్రికెట్ సెమీ ఫైనల్స్

- ఫైనల్ కు చేరిన పినపాక ప్రెస్ క్లబ్ టీం

నవ తెలంగాణ పినపాక

పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ మ్యాచ్ లు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. బుధవారం పినపాక మండలం గోపాలరావు పేట గ్రామంలో జరిగిన పినపాక జర్నలిస్ట్ టోర్నమెంట్ కమిలో పినపాక మండల టీఆర్ఎస్ పార్టీ టీంపై, పినపాక ప్రెస్ క్లబ్ విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది. గురువారం ఫైనల్ మ్యాచ్ టీంర్స్ జబ్బుకు పినపాక ప్రెస్ క్లబ్ మధ్య జరుగుతుంది ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు భరత్, అధ్యక్షులు నాగేందర్ తెలియజేశారు. అనంతరం పినపాక మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు మాట్లాడుతూ స్నేహపూర్వకమైన వాతావరణంలో అధికారులకు, విలేకరులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంతోషకరమైన వాతావరణంలో క్రీడలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిల్ల నాగిరెడ్డిబాబు ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు పాత్రికేయులు తమ సహకారం ఎల్లవుడుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం బుధవారం జరిగిన సెమీఫైనల్ లో మ్యాచ్ ఆఫ్ ది మ్యాచ్ సాధించిన ప్రెస్ క్లబ్ టీమ్ సభ్యులు కెప్టెన్ దిరిసి, సతీష్‌కు అధికారులు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, తోగ్గూడెం ఎంపీటీసీ సత్యం, గోపాలరావుపేట ఉప సర్పంచ్ ఐసీ శ్రీను, పార్టీ సీనియర్ నాయకుడు బొల్లికొడ్డి నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ కుజరు గణేష్, ప్రెస్ క్లబ్ సభ్యులు కేటి, దిరిసి, సతీష్, బోడ లక్ష్మణరావు, సుధాకర్ రెడ్డి, రమేష్, నిట్టు వెంకటేశ్వర్లు, కొంచల్ల సంతోష్, శ్రీ వివేకానంద కమిటీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ భుజాస్వని, సారయ్య పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి మహిళా చెస్ ఛాంపియన్‌షిప్ టోర్నీ

నవతెలంగాణ-పాల్వంచ

రాష్ట్ర క్రీడా ప్రాధికారక సంస్థ ఆదేశానుసారం ఈనెల 17న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా మహిళలకు జిల్లా రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు 16న సింగరేణి హై స్కూల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ కొత్తగూడెంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి టి. సీతారాం బిరేకరులకు తెలిపారు. ఆసక్తి కల మహిళా చెస్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనాని విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విన్నర్, రన్నర్ ను ఎల్బీ స్టేడియం హైదరాబాదులో 17న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని చెప్పారు. ఈ పోటీలలో పాల్గొన్న దర్పినవారు నేరుగా సింగరేణి హై స్కూల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ కొత్తగూడెం రావాలని చెప్పారు.

నాగులమ్మ తల్లి భక్తి గీతాలు సిడి ఆవిష్కరించిన ఎంపీపీ

నవ తెలంగాణ-పెనుపాక

మండలంలోని ఆమరారం పంచాయతీలో వెలసిన శ్రీ నాగులమ్మ తల్లి మహా జాతర భక్తి గీతాలు సిడి ఆని పినపాక మండల ఎంపీపీ గుమ్మడి గాంధీ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ప్రముఖ ప్రజా కళాకారుడు సిద్దెల హుస్సేన్ రచించి ఆలపించిన గీతాలు 65 సంవత్సరాల చరిత్రను పాట రూపంలో ప్రజలకు ఆర్థమయ్యే విధంగా ఆదివాసీ సాంస్కృతి సాంప్రదాయాలు చెప్పివిధంగా పాటలను రూపొందించడం అనేతీకరమన్నారు. ఈ నెల 21న ప్రారంభం కానున్న సందర్భంగా ఆమరారం నారుంబమ్మ జాతర పాటలను ముందుగానే పాటలను ప్రజలోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తి గీతాలు రచించి ఆలపించిన ప్రజా కళాకారుడు సిద్దెల హుస్సేన్, ఆమరారం ఎంపీటీసీ భాయం శేఖర్, సర్పంచులు సంఘం అధ్యక్షులు మొగిలిపల్లి నరసింహారావు, ఆదివాసీ జేఏసీ అధ్యక్షులు తోలెం శ్రీనివాస్, పట్టిక రాములు, దేవర బాల కురుసం నాగార్జున, మహిళలు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
O.S. NO. 416/2022
Between :
భూక్యా కాంత ....వాది
మరియు
నల్లపు వెంకటేశ్వర్లు ....ప్రతివాది.
వాదివాది: నల్లపు వెంకటేశ్వర్లు, తండ్రి : పిచ్చయ్య, వయస్సు : 55 సం.లు, వృత్తి : కేటిపిఎస్ ఉద్యోగి, నివాసం : ఇ.నెం. 6-11-48, ఒద్దుగూడెం, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
వాది తెలిపిన వాది మీద పిటి తనకు భార్య వున్న సంబ్ధ మరియు బల్లితో కలిసి వున్న ప్రకటనను రాబట్టుకొనుటకై వైనం తెలిసిన గొడవ కోర్టు వారి యందు మీద దావా కాలాలు చేసుకున్నారు. సదరు దావాలో ఎన్ని వర్యాయములు పిలిచి నోటీసులు పంపించియున్నను తీరుకొనుటలో మీరు కాలయాపన చేయుచున్నది. అట్టి దావా యందు మీ పాటకు కొరకు గౌరవ కోర్టు వారు ది. 07-08-2023న వాయిదా కేటాయించారు. కావున ఆరోజు మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని ఆజాబు చెప్పుటకు పైన తెలిసిన న్యాయ స్థానం యందు ఉ.గం. 10.30 నిలకు హాజరు కాగలరు. లేని యెడల మీ పరీక్షణం కోర్టు వారు తీర్పు ఆవ్యజులను తెలియజేయడమైనది.
వాయిదా : 07-03-2023
// కోర్టు వారి ఆనుమతిలో//
కాంతమ్మ గడిదేకి
కార్యాలయం
ది.15-02-2023 న్యాయవాది, కొత్తగూడెం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
సెల్ : 9441746826

నియంత్రిత సంస్థల ద్వారానే ప్రజలు రుణాలు తీసుకోవాలి

ప్రతి ఒక్కరూ పాడుపును పాటించాలి

సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కలెక్టర్ అనుదీప్

రిజర్వ్ బ్యాంక్ గోదవత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-పాల్వంచ

ప్రజలు గుర్తించు కలిగిన నియంత్రిత సంస్థల నుండి మాత్రమే రుణాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి, కలెక్టర్ చాంబర్‌లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారిచే ప్రజాహితం కోసం జారీ చేయబడిన గోద పత్రికలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలని, ఏదైనా కొను

www.praja.khammam@gmail.com
అమరజీవి జంక్షన్ రోడ్
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 16 ఫిబ్రవరి 2023
8

బడ్జెట్‌లో రైతులకి పెద్దపీట వేయలేక పోయాయి

ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కుంజా కృష్ణ

నవతెలంగాణ-పాల్వంచ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో రైతులకి పెద్దపీట వేయలేక పోయిందని, కనీసం సొసైటీ రుణాలు మాఫీ చేసే పరిస్థితి కూడా లేదని, వారికి మొండి చేయి చూపించాయని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కుంజా కృష్ణ ఆరోపించారు. ఈనెల 27న బొగ్గరపాడు మందలం మొరంపల్లి బంజర్‌లో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం పాల్వంచలోని నబరాజ్ సెంటర్, ఐస్లాండ్ సెంటర్లలో కరపత్ర ఆవిష్కరణ ప్రచారం చేశారు. అనంతరం పాల్వంచ సబ్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ నాయకులు కుంజా భద్ర అధ్యక్షతన జరిగిన ఈ ప్రచారంలో జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు,జిల్లా నాయకులు కుంజా కృష్ణ మాట్లాడారు. ఈ జనరల్ కౌన్సిల్లో వ్యవసాయ రంగంపై పన్నుల మార్పులను గిట్టుబాటు ధర పోడు భూముల పరిరక్షణ రైతు కూలీల ధరలపై చర్చిస్తామని కావున రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ రెడ్డి, కుంజా ఙద్ర, వీరమల్ల మల్లయ్య, మాదిగొండ మల్లయ్య, పొడుగు నరసింహారావు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వీరమ్మ ఉమా తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య నగర్‌లో సమస్యలను పరిష్కరించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ-బూర్గంపాడు

సారపాక, సుందరయ్య నగర్ లోగల ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వర్కషాప్ ప్రజల్లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవటం లేదని ఆయన ఆన్నారు. మంచి నీళ్ల సమస్య తీవ్రంగా ఉందని, రోడ్లు సరిగా లేవని, డ్రైనేజీ కాలువలు లేక వర్షాకాలంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మిషన్ భగీరథ పైపులైను సుందరయ్య నగరంలో అందరికీ సంపూర్ణంగా వేయలేదని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయితీ అధికారు లకు అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన అన్నారు. సీపీఐ ప్రజల తరపున నిత్యం పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నామని దానికి ప్రజాబంధరూ ముద్దతు ఇచ్చి ఉద్యమాలకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐం మండల కమిటీ సభ్యులు పాపినేని నరోజన, ఎస్.కె ఆబిద, కనకం వెంకటేశ్వర్లు, ఎస్.డి. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుడిసె వాసుల నిరాహార దీక్షలు

తహశీల్దార్ హామీతో విరమణ

నవతెలంగాణ-ఇల్లందు

రాజీవ్‌నగర్ తండాలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గుడిసెవాసులు గత వారం రోజులుగా చేస్తున్న దీక్షలను పోలీసుల సూచనలు, తహశీల్దార్ హామీతో బుధవారం విరమించారు. చర్చలకు స్థానిక తహశీల్దార్ కృష్ణవేణి, ఇద్దంపల్లి పోలీసులు సయోధ్యకు క్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్ఐ చంద్రశేఖర్ ఆయన సిబ్బందితో దీక్షల వద్దకు వచ్చి తహశీల్దార్ కార్యాలయంలో భూ పోరాట నేతలు ఎమ్మార్వీతో చర్చలు జరిపారు. ఇళ్ల పేసుకున్న వారందరూ తమ ఆధార్ కార్డులు ఇవ్వాలని వాటిని పరిశీలించి పై అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. తాగునీరు తదితర సమస్యలను ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లడంతో సూచించారు. అనంతరం దీక్ష శిబిరంలో నాయకులు అజ్జల్ నబీ మాట్లాడుతూ తహశీల్దార్ హామీతో దీక్షలు విరమణ చేస్తున్నామని, హామీ నెరవేరకపోతే తిరిగి ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లరి కృష్ణ, మన్యం మోహన్, నుల్లాస, దారావత్ రాందాస్, వైకుంఠం, పాష, హుస్సేన్ వెంకన్న, సుధాకర్ కొనుకు, భైరన్, మహిళా నరిత, తదితరులు పాల్గొన్నారు.

సరైన నిర్ణయాలు తీసుకుంటేనే విజయం

ఎస్సీ వినీత్

నవభారత్‌లో కోలాహలంగా ముగిసిన వార్షికోత్సవం

నవతెలంగాణ-పాల్వంచ

విద్యార్థి జీవితంలో సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటే సఫలీకృతమైన విజయాలు సాధించడం సులభమని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. పట్టణం లోని నవభారత్ పబ్లిక్ స్కూల్ 43వ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అట్టహాసంగా ప్రారంభమైన ఈ వార్షికోత్సవ వేడుకలు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వరంగల్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ తొలి రోజు ప్రారంభించగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎంవి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. రెండవ రోజు నవభ మహోత్సవాన్ని బుధవారం జరిగిన కార్యక్రమానికి ఎస్పీ వినీత్ పాల్గొని ప్రసంగిస్తూ ప్రతివిద్యార్థి ఉద్యోగ బాధ్యతతో విరామం లేకుండా మాకు పాఠశాల విద్యాయం ప్రతిభ పాటవాలు తనను ప్రేరణ కలిగించాయని ఆన్నారు. ఈ కార్యక్రమంలో యూనిటీ జనరల్ మేనేజర్ వైని శ్రీనివాసరావు, వీస్ అడ్మినిస్ట్రేటర్ సిఎస్ఆర్ శ్యాంసుందర్, ప్రధాన ఉపాధ్యాయులు కొత్తి పాఠశాల విద్యా సమన్వయకర్త ఎ శ్రీదేవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఎస్ఐ సూరి

అభినందనలు తెలిపిన పలువురు పుర ప్రముఖులు

నవతెలంగాణ -చర్ల

ఇంతకాలం పినపాక మండలం ఏకశ్లా జయ్యారంలో విధులు నిర్వహించిన టిఎిఆర్ నూరి బుధవారం చర్లలో విధుల్లో చేరారు. తనచరద్భగం ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు సంఘవిద్రోహక చర్యలకు పాల్పడకుండా జీవితాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. తమ తమ సమస్యల కోసం నేరుగా

నన్ను కలిసి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సీమలమర్రి మురళీకృష్ణ కార్యదర్శి కారం నరేష్, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సోయం రాజారావు, నక్క బోయిన శ్రీనివాస్ యాదవ్, పోలిస లంక రాజు, శ్రీనివాస్ రెడ్డి, డొక్కి తాతారావు పంజా రాజు, సిపిఐ నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, అడ్డగర్ల తాతకే, వివిధ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, యువత నూతన ఎస్సై కు శుభాభినందనలు తెలిపారు.

సింగరేణి ఉద్యోగంతో
ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

జీఎం రాంచందర్

నవతెలంగాణ-మణుగూరు

సింగరేణి ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ డి.రాంచందర్ అన్నారు. బుధవారం మణుగూరు ఏరియాలో కారుణ్య నియామకం కింద మొత్తం నలుగురు డిపెండెంట్లతో పాటు ఒక మహిళా డిపెండెంట్ కు సింగరేణిలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ డి రాంచందర్ మాట్లాడుతూ సింగరేణి వంటి సంస్థలో ఉద్యోగం దొరకడం గొప్ప అదృష్టం అన్నారు. సింగరేణి ఉద్యోగం ప్రత్యక్షంగా సంస్థ అభివృద్ధికి, పరోక్షంగా రాష్ట్ర ప్రగతికి కూడా దోహదపడుతారన్నారు. కావున నిబద్ధతగల ఉద్యోగిగా పేరు పొంది, ఉద్యోగ విరమణలో వచ్చే లక్షల రూపాయలకంటే తమ బిడ్డల భవిష్యత్తు ముఖ్యం అని భావించి మీకు ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతగా నాకాలు లేకుండా రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.లలిత్ కుమార్, లక్ష్మీపతి గౌడ్, డిజిఎం పర్సనల్ సంగర రమేష్, శ్రీనివాస మూర్తి, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, సింగు శ్రీనివాస్, కాపా శివాజీ, రాకూర్, తదితరులు పాల్గొన్నారు.

సత్తి మనెజ్మెంట్ షైన్ వెలుగులో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సింగరేణి కోల్ మైన్స్ రెగ్యులేషన్స్ (సిఎంఆర్) 2017 సత్తి మనేజ్మెంట్ షైన్ వెలుగులో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మణుగూరు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కేవి రమణ అన్నారు. బుధవారం పీకే ఓసి రక్షణ విభాగం ఆధ్వర్యంలో పీకే ఓసి 2 ఆవరణలో జరిగిన సత్తి మనేజ్మెంట్ షైన్ స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ కార్యక్రమంలో రక్షణ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గనిలో పని ప్రారంభించడానికి ముందు ఏదైనా ప్రమాదం పొంది ఉంటా,,వుండి దాని ఏలా నివారించాలి అనేది సేఫ్టీ మనేజ్మెంట్ షైన్ అని అన్నారు. వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించడం, దుర అలవాట్లకు దూరంగా ఉండటం, ట్రూపిక్ రూల్స్ పాటించటం, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోనుల దూరంగా ఉంచటం, సీట్ బెల్ట్ ధరించడం, అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగి ఉండటం, సరైన విశ్రాంతి, అనుక్షణం మనిలో అప్రమత్తత మొత్తంగా రక్షణలో కూడిన ఉత్పత్తికి పాటుపడటం ప్రమాద రహిత సింగరేణిజై యాజమాన్యం చేపడుతున్న చర్యలలో భాగస్వాములు కావలం ఇదే స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ అని అన్నారు. కార్మికులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పీకే ఓసి ప్రాజెక్ట మనేజర్ మాలోత్ రాములు, రక్షణ అధికారి జి.శంకర్, సీనియర్ పిఓ, ఎండి మదార్ సాహెబ్, అధికారులు భూక్య భాగ్యం, నాగేంద్ర, బి బాల్జి, కృష్ణమూర్తి, సూచరిజార్జు కోల వెంకటేశ్వర్లు, సుకుమార్, గుర్తింపు సంఘం నాయకులు ఐ.శంకర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-కొత్తగూడెం

కార్మిక వర్గం కోసం, పేద ప్రజల కోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు నుర్గించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక నళ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దేవూరి శేషగిరిరావు 75వ వర్ధంతి, మాజీ ఎంపి, సాయుధపోరాట యోధులు బొమ్మగాని దర్శవిక్షం 101వ జయంతిని బుధవారం శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత నేతల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సింగరేణి ప్రధాన కార్యాలయంలో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు నాటి బ్రిటీష్ తెల్లదొర కార్మికుల శ్రీకారం చుట్టారన్నారు. బొగ్గుగనుల్లో మహిళలు, పిల్లలతో పనిచేయించే విధాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. శేషగిరావుతోపాటు అయనతో నచాచరులు రంగయ్య పాపయ్యు అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారని పేర్కొన్నారు. సమాజానికి ఎంచేయాలనుకున్నాడో దాన్ని నెరవేర్చేందుకు విద్యార్థి దశ నుంచి సాంఘత్రం అనంతరం వరకు జరిగిన విరోధిత తెలంగాణ పోరాటంలో ధర్శవిక్షం ప్రముఖపాత్ర పోషించారని, ఎమ్మెల్యేగా, ఎంపీగా నిస్వార్థంగా ప్రజాసేవ చేశాడని అదేవిధంగా రాష్ట్ర వ్యాపితంగా గీత కార్మికుల హక్కులకోసం నిర్విరామంగా కృషి చేశాడని కొనియాడారు. ఖు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్‌కె.సాబీర్ పాషా, జిల్లా నాయకులు సరిగండి శ్రీనివాస్, దమ్మాపాటి శేషయ్య, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్‌రావు, చంగా వెంకట్, కె.రత్నకుమార్, వుట్టి భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి, ఆకుర తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ పంటల సాగుతో లాభాలు

అధునాతన పద్ధతులతో వ్యవసాయం చేయాలి

రేడియో కిసాన్‌దివాస్ కార్యక్రమంలో వక్తలు

ఆకాశవాణి ఆధ్వర్యంలో ఘనంగా రెడియో కిసాన్‌దివాస్

నవతెలంగాణ-కొత్తగూడెం

రైతులు సాగు చేస్తున్న వంటలతో పాటుగా అనుబంద వ్యవసాయ వంటల సాగుతో అధిక లాభాలు సాధించవచ్చని, వ్యవసాయంలో వస్తున్న అధునాతన సాగు పద్ధతులతో వ్యవసాయం చేయాలని పలువురు వ్యవసాయ, ఉద్యనశాఖ అధికారులు రైతులకు సూచించారు. బుధవారం ఆకాశవాణి కొత్తగూడెం, రామవరంలోని రేడియో స్టేషన్‌లో రేడియో కిసాన్ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రోగాం హెడ్ ఎస్.రమేష్ నుంకసారి అధ్యక్షతన జరిగిన

కార్యక్రమంలో జిల్లా ఉద్యానన అధికారి జనుగు మరియన్న, గరిమెళ్లపాడు ఉద్యాన వన అధికారి కె.కిరణ్ కుమార్, ఉద్యానవనశాఖ సూపరింటెండెంట్ ఎస్.విజయ్ కుమార్ అధికారులు హాజరై రైతులకు పలుసూచనలు, సలహాలు, పంటల అధిక గిగుబడికి తీసుకోవాల్సిన పద్ధతులు, అధునాతన వ్యవసాయంతో రైతుకు కలిగే లాభాలు తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు పద్ధతులు, తేనెటీగల పెంపకం గురించి కూలంకుషంగా వివరించారు. రెడియో కిసాన్ దివాస్ సందర్భంగా అభ్యుదయ రైతులను, ఉద్యన, వ్యవసాయ అధికారులను కొత్తగూడెం రెడియో స్టేషన్ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు గొడ్డిపాటి వెంకటేశ్వరరావు, నాయుకులగూడెం రైతు మండే పీరభద్రం, సంవతనగర్ రైతు గుంటి దుర్గబాబు, ఇద్దంపల్లి రైతు మోహన్‌రాజ్ నాయక్, ఆకాశవాణి రేడియో సిబ్బంది. ఖైరి శ్రీనివాస్, కొలిపాక శంకరరావు, బొల్లవరపు ప్రసాద్, సాంకేతిక సిబ్బంది పి.ప్రభాకరరావు, పి.సుదర్శనలు పాల్గొన్నారు.

హైద్రాబాద్ ఎగ్జిబిషన్ లో సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ద్వితీయ బహుమతి

జీఎం కో- ఆర్డినేషన్, సేవా సమితి ఉపాధ్యక్షులు ఎం.సురేశ్ అభినందనలు

ఎగ్జిబిషన్‌లో రూ.5 లక్షల విలువైన సేవా ఉత్పత్తుల విక్రయం

నవతెలంగాణ-కొత్తగూడెం

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్‌లో జరిగిన 82వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్‌కు ద్వితీయ బహుమతి లభించింది. 2500 స్టాళ్లను ఏర్పాటు చేయగా ఇందులో కార్పొరేట్ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ద్వితీయ బహుమతి లభించడం విశేషం. బుధవారం ఎగ్జిబిషన్ ముగింపు సేవధ్భంగా అత్యత్తమ స్టాళ్లకు ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ అవార్డులను ప్రకటించింది. స్టాల్ జెకెవోవన్, వస్త్ర విత్తన తీరు, ప్రచారం తదితర విషయాలను పరిగణనలోకి తీసుకొని సింగరేణి సేవా సమితి స్టాలను అవార్డుకు ఎంపిక చేసినట్లు ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ అధికారులు ప్రదానం చేసిన ఈ బహుమతిని అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్, సీనియర్ పీఆర్ఓ.శ్రీకాంత్‌లు జీఎం కో-ఆర్డినేషన్, సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎం.సురేశ్‌కు సింగరేణి భవన్‌లో అందజేశారు. దాదాపు18 ఏళ్లుగా నాంపల్లి ఎగ్జిబిషన్‌లో సింగరేణి సేవా సమితి మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు వీలు కల్పిస్తోందని తెలిపారు. 45 రోజుల పాటు జరిగిన నాంపల్లి ఎగ్జిబిషన్‌లో సింగరేణి లోని 10 ఏరియాలకు చెందిన మహిళలు పాల్గొన్నారని, దాదాపు రూ.5 లక్షల విలువైన ఫ్రాక్ బ్యాగులు, మగ్గంతో తయారు చేసిన వస్త్రాలు, ఇతర వస్తువులను విక్రయించారని తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ

నవతెలంగాణ-కొత్తగూడెం

లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పేదలకు కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధిలోని కూలీ లైన్‌లో నివాసం ఉంటున్న వలువురు పేద మహిళలకు బుధవారం కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. పేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం పలుసేవా కార్యక్రమాలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వివిధ పాఠశాలల ఆవరణలో బోర్స్ వేశామని, తరగతి గదిలో బల్లలు, విద్యార్థులకు వర్షిక్షా ప్యాక్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ కొనేరు హూర్ చందర్ రావు, మోదెం మోహనరావు, కూర శ్రీధర్, మోరిసెట్టి మోహనరావు, మైనేని మోహనరావు, కొయ్యడ నగేష్, మస్లెం జవహర్ రెడి, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే బదిలీలు చేపట్టాలి

నవతెలంగాణ-అశ్వాపురం/పేట

నిలిచిపోయిన ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులను తక్షణమే కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని యూ.ఎస్.పి (ఉపాధ్యాయ సంఘం పోరాట సమితి) బాధ్యులు కోరారు. స్థానిక ఎంఆర్సీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ..

రాష్ట్ర వ్యాప్తంగా బదిలీలు, పదోన్నతుల కోసం మూడు లక్షల మంది ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారని అన్నారు. పదోన్నతులు లేని కారణంగా ఉన్నత విద్యాయాల్లో చీచర్ కొరత ఏర్పడి, విద్యార్థుల చదువులు కుంటువడుతున్నాయని, ఇప్పటికైనా నరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పోరాటాలతోనే సాధించుకోవాలని, వ్యక్తిగతంగా వీటిని పరిష్కరించుకోలేమని అన్నారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్, యూటీఎఫ్, ఏటీఎఫ్, ఎస్టీఎఫ్ సంఘాల బాధ్యులు జీ లక్ష్మీనర్సు, టీ.వీరేశ్వరరావు, కే మాధవరెడ్డి, ఎస్ శ్రీనివాస్, కే హరినాథ్ బాబు ఉన్నారు.

బహుజనుల వికృతతోనే సమసమాజ స్థాపన

యెర్రా కామేష్ టీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ-పాల్వంచ

సమసమాజ స్థాపన కోసం జనాభాలో 85 శాతానికి పైన ఉన్న బహుజనులు అందరూ ఐక్యం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ....బహుజనుల హక్కులను,స్వేచ్ఛను అగ్రవర్ణ పాలకులు కలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక సంఖ్యలో ఉన్న టీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణాలలోని పేదల అభున్నతిని పాలకులు విస్మరిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో బహుజనులుంటేనే విన్న చూపు చూస్తున్నారని అవేవన వ్యక్తంచేసారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్ కమిటీలను వేసి పార్టీని బలోపేతం చేస్తేనే సమసమాజాన్ని నిర్మించుకునేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం చింతలచెరువు కమల, మహంకాళీ స్వాతి, కనుమ సుశీల, ఎస్.కె మీరాబి, లాలారాం తదితరులు పార్టీలో చేరారు. వారికి కామేష్ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి రమణి, ఆసెంబ్లీ మహిళా కన్వినర్ కోరా మళిక, వట్టం అర్థమ్మదుర్గ కోళ్ళపాటి ప్రవీణ్ కుమార్, కుమారి, మర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి మేధస్సును పెంచుతుంది

వ్యవసాయ కళాశాల ఎ.డీ మాధవి

నవతెలంగాణ - అశ్వాపురం/పేట

విద్యార్థులు చదువుతూ ఆటల్లో పాల్గొనాలని, క్రీడా స్ఫూర్తి మేధస్సును పెంచుతుందని కావున చదువు, ఆటలు రెండు కళ్ళు గా భావించినప్పుడే ఆ విద్యార్థి అన్ని రంగాల్లో రాణించగలుగుతారని వ్యవసాయ కళాశాల ఏడీ డాక్టర్ ఎ.మాధవి అన్నారు. ఇటీవల హైదరాబాదు రాజేంద్రనగర్ లో ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాయం ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల క్రీడా పోటీ ల్లో అశ్వాపురంపేట కళాశాల విద్యార్థుల ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీ సాధించుకున్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ చాలామంది క్రీడల్లో రాణించలేపోవడానికి కారణం భయం అన్నారు. ఒక్కసారి బరిలో దిగాక ఎదురుగా ఎవరున్నారు అనేది ఆలోచించకుండా క్రీడా స్ఫూర్తితో ఆడటమే విజయానికి సోపానం అని అన్నారు. అశ్వారావుపేట కళాశాల నుంచి వందమంది విద్యార్థులు పలు రకాల క్రీడల్లో పాల్గొనగా 110 బహుమతులు ఈ కళాశాలకు దక్కడం నిజంగా అభినందనీయం అని అన్నారు. ఇటీవల జరిగిన పీజీ పరీక్షల్లో సైతం అశ్వారావుపేట విద్యార్థులు అగ్రభాగాన ఉన్నారన్నారు. శాస్త్రవేత్తల నియామకాల్లోనూ అశ్వారావుపేట విద్యార్థులే ఉన్నారు. ఇది మనందరికీ, విశ్వవిద్యాలయానికి గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందుకున్న ట్రోఫీలు, బహుమతులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశా ఇన్‌చార్జులు గోపాలకృష్ణమూర్తి, మధుసూదనరెడ్డి, నీలిమ, నాగాంజలి, వీడీ రెహమాన్, సిద్ధపు, శిరీష పాల్గొన్నారు.

ప్రతి ఆటలో యువత ముందుండాలి

-వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభ సభలో పలువురు వక్తలు

నవతెలంగాణ-చర్ల

యువత ప్రతి క్రీడలో ముందంజలో ఉండాలని సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఆసిస్టెంట్ కమాండెంట్ సామత్ భగత్ అన్నారు. బుధవారం చర్ల మండల కేంద్రంలో ప్రమఖ ఇంజనీర్ కొర్సా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మక్క- సారమ్మ గ్రాండ్ వాలీబాల్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించి మాట్లాడారు. వాస్తవానికి ఈ క్రీడల ప్రారంభ కార్యక్రమానికి చర్ల సీఐ బి.ఆశోక్ రావాల్సి ఉండగా విధి నిర్వహణలో అందుబాటులో లేకపోవడం వలన ముఖ్య అతిథిగా సీఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఆసిస్టెంట్ కమాండెంట్ సామత్ భగత్, ఇన్సైకటర్ బుద్దిరామ్ సింగ్ టోర్నమెంట్ ప్రాంభోత్సం చేయడం జరిగింది. అనంతరం వాలీ బాల్ క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. యువత ఈ టోర్నమెంటు సద్వినియోగం చేసుకోవాలని మంచి మార్గంలో నడవాలని చెడు అలవాట్లకు ఆర్థినులు కాకూడదని ఆయన సూచించారు. ఆదేవిధంగా కొర్సా వెంకటేశ్వరుకి నిరహణలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కేవి ఉన్నత ఉ ద్యోగం చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడం అనేది చాలా మంచి ఆలోచన చేశారని కొనియాడారు. అటల వలన వలన సూతన పరిచయాలు ఏర్పడతాయని, ఉల్లాసాన్ని ఇస్తుందని చెప్పారు. బుధవారం నుండి రెండ్, దుమ్మగూడెం రెండు మండలాల స్థాయి వాలీ వాల్ గవర్నమెంట్ మూడు రోజులపాటు మండల కేంద్రంలోని ఎమ్మేవీవీ బ్యాంక్ వెనుక నిర్వహణ లేయడం జరుగుతుందని నిర్వహణ కమిటీ తెలిపింది. ఎంట్రీ ఫీజు 300 పెట్టింది క్రీడాకారులు తమ తమ జట్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు బహుమతి దాత, కొర్సా వెంకటేశ్వర్లు తోపాటు ఇంక కొంతమంది ఏపీఎన్‌పీ ఉపాధ్యాయులు కలరని తెలిపారు. సోయం కామరాజు, ఏడిఎ నాయకులు, సేవలం వీరాస్వామి, శ్యామల రామారావు నిర్వాహకులు నూపా నాగేశ్వరావు, పాండ్రు హేమ సుందర్, సొందె మల్లు దొర మిడియం విజయ్ రామ్, సోయం శ్రీను, మల్లు లక్ష్మినర్సు, చర్ల పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

క్యారెట్ మెంతి కూర

కావలిసిన పదార్థాలు: నాలుగు పలకలుగా కోసిన క్యారెట్ ముక్కలు – రెండు కప్పులు, మెంతి ఆకులు – రెండు కప్పులు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఉల్లిగడ్డ ముక్కలు – ముప్పావు కప్పు, పచ్చిమిర్చి – ముక్కలు – టీస్పూను, వెల్లుల్లి తురుము – టీస్పూను, పసుపు – పావు టీస్పూను, ధనియాల పొడి – రెండు టీస్పూన్లు, ఉప్పు – తగినంత.

తయారు చేసే విధానం: కడాయిలో నూనె పోసి వేడి చేసి, జీలకర్ర వేయాలి. అది చిటపటలాడాక ఉల్లిగడ్డ ముక్కలు, ఆ తర్వాత పచ్చిమిర్చి ముక్కలు, వెల్లుల్లి తురుము వేసి కాసేపు వేయించాలి. ఇప్పుడు తురుమిన మెంతాకులు, పసుపు, ధనియాల పొడి వేసి బాగా కలిపి కాసేపు ఉడికించాలి. తర్వాత క్యారెట్ ముక్కలు, ఉప్పు, కప్పు నీళ్ల పోసి మూత పెట్టి క్యారెట్ ముక్కలు మెత్తగా అయ్యేంత వరకు ఉడికించాలి. ఈ కూర అన్నం, చపాతీల్లోకి చాలా బాగుంటుంది.

మినపప్పు కూర

కావలిసిన పదార్థాలు: పొట్టు మినపప్పు – కప్పు, పెరుగు – అరకప్పు, నూనె – రెండు టీస్పూన్లు, జీలకర్ర – అర టీస్పూను, ఇంగువ – పావు టీస్పూను, కరివేపాకు – రెబ్బ, పచ్చిమిర్చి – పేస్టు – టీస్పూను, అల్లం పేస్టు – అర టీస్పూను, ఉప్పు సరిపడా, కొత్తిమీర తురుము – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: పొట్టు మినపప్పును శుభ్రంగా కడగాలి. ప్రెషర్‌కుక్కర్‌లో ఒకటిన్నర కప్పుల నీళ్లపోసి మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. గిన్నెలో ఉడికించిన మినపప్పు వేసి దాంట్లో పెరుగు, ఒకటిన్నర కప్పుల నీరు పోసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, ఇంగువ, కరివేపాకు వేసి వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి, వెల్లుల్లి తురుము వేర్చి కాసేపు వేయించి తర్వాత మినపప్పు మిశ్రమాన్ని జతచేసి బాగా కలుపుతూ కాసేపు ఉడికించి దించేయాలి. చివరగా కొత్తిమీర తురుము చేయాలి. రోటీలలో రొండే బాగా చాలా బాగుంటుంది.

విటమిన్ - ఎ ఎముకలు, దంతాలు, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. రేచీకటిని దరిచేరనీయదు. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తుంది. ఈ విటమిన్ క్యారెట్, మోరంగక్ర, పాలకూర, ఎర్ర మిర్చిల్లో ఉంటుంది.

విటమిన్ - బి నరాలు సక్రమంగా పని చేయడానికి, ఎర్రరక్త కణాలు ఏర్పడటానికి, రక్తహీనతను నివారించడానికి, మెదడు చురుగ్గా పని చేయడానికి, జీవక్రియ సక్రమంగా జరగడానికి విటమిన్ - బి6, బి-12, బి-9 ఉపకరిస్తాయి. మాంసం, కీవెన్, చేప, సముద్ర ఉత్పత్తులు, గుడ్లు, పాల నుంచి ఇవి లభిస్తాయి.

ప్రస్తుత పరిస్థితుల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవడం చాలా అవసరం. విటమిన్ ఎ, బి, సి, డి మెండుగా ఉండే ఈ వంటకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

విటమిన్లు మెండుగా

ఆరెంజ్ పోహా

కావలిసిన పదార్థాలు: అటుకులు – కప్పు, నన్నగా తరిగిన ఉల్లిగడ్డ ముక్కలు – రెండు, నన్నగా తరిగిన పచ్చిమిర్చి – రెండు, ఆవాలు – అరటీస్పూను, కరివేపాకు – రెబ్బ పసుపు – పావు టీస్పూను, కారం – టీస్పూను, నూనె – టేబుల్‌స్పూను, తాజా ఆరెంజ్ జ్యూస్ – ముప్పావు కప్పు, ఉప్పు – తగినంత, నానబెట్టిన ఎండుద్రాక్ష – రెండు టేబుల్ స్పూన్లు.

తయారు చేసే విధానం: అటుకులను రెండుసార్లు కడిగి నీళ్ల పోయేలా జాలీలో వేయాలి. వీటిని కమలారసంలో కాసేపు నానబెట్టాలి. కడాయిలో నూనె పోసి వేడి చేసి ఆవాలు, కరివేపాకు, ఉల్లిగడ్డ ముక్కలు వేసి తక్కువ మంట మీద వేయించాలి. దీంట్లో అటుకులు వేసి మరికాసేపు వేయించి మూతపెట్టి మగ్గించాలి. దించిన తర్వాత ఐదు నిమిషాలాపాలు అలాగే ఉంచిన తర్వాత మూత తీయాలి. చివరగా నానబెట్టిన ఎండుద్రాక్షలో అలంకరించాలి.

విటమిన్ - సి ఈ విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. నిమ్మజాతి పండ్లు, బొప్పాయి, స్ట్రాబెర్రీలు, బ్రకోలి, ఆకుకూరలు నుంచి లభిస్తుంది.

పుట్టగొడుగుల కూర

కావలిసిన పదార్థాలు: పుట్టగొడుగులు – వని, నూనె – మూడు టీస్పూన్లు, చిన్న దాల్చిన చెక్క – ఒకటి, జీలకర్ర – అర టీస్పూను, నన్నగా తరిగిన ఉల్లిగడ్డ – ఒకటి, అల్లం – వెల్లుల్లి పేస్టు – టేబుల్ స్పూన్, చిన్నగా కోసిన టొమాటోలు – రెండు, పసుపు – అర టీస్పూను, గరం మసాలా పొడి – అర టీస్పూను, ఉప్పు – తగినంత, నీళ్ల – సరిపడా, జీడిపప్పు పేస్టు – పావు కప్పు, కొత్తిమీర తురుము – రెండు టేబుల్‌స్పూన్లు, కసూరిమేథి – అరటీస్పూను.

మసాలా పొడికి: ధనియాలు – టీస్పూను, జీలకర్ర – అర టీస్పూను, మిరియాల పొడి – పావు టీస్పూను, ఎండుమిర్చి – నాలుగు.

తయారు చేసే విధానం: ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చిని నూనె లేకుండా వేయించి పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర, దాల్చినచెక్క వేయాలి. దీంట్లో ఉల్లిగడ్డ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి తగ్గాక టమాటా ముక్కలు వేసి నూనె పైకి తేలేంత వరకు ఉడికించాలి. దీంట్లో పసుపు, గరం మసాలా పొడి, ముందుగా తయారుచేసి పెట్టుకున్న మసాలా పొడి, ఉప్పు వేసి ఉడికించాలి. ఇప్పుడు పుట్టగొడుగు ముక్కలు వేసి వేయించి పైన మూతపెట్టాలి. తర్వాత కప్పు నీళ్ల పోసి, జీడిపప్పు పేస్టు వేసి బాగా కలపాలి. మూతపెట్టి పుట్టగొడుగు ముక్కలు మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. చివరిగా కొత్తిమీర తురుము, కసూరిమేథి వేసి బాగా కలిపితే బాగుంటుంది.

విటమిన్ - డి ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచే ఈ విటమిన్ సాల్మన్ చేపలు, కాడ్‌లిఫిష్, ఆల్బిన్‌పల్లు, పాలు, గుడ్లు, పుట్టగొడుగులు, సూర్యరశ్మి నుంచి లభిస్తుంది.

పెరుగుతో అరటిపండు

ప్రస్తుత రోజుల్లో మన జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. రాత్రిపూట అలస్యంగా ఆహారం తీసుకోవడం, ఆయిల్ ఫుడ్ ఎక్కువగా తినడం, ఇతర చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో కడుపు సమస్య కారణంగా మరిన్ని ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆహారం సరిగా జీర్ణం కావడుగు మలబద్ధకం ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో మార్పులు చేసుకోవటం మంచిదంటున్నారు ఆహార నిపుణులు. ఏ ఏమైనా వేసవి కాలం ప్రారంభం కానుంది. కాబట్టి పెరుగు, అరటిపండును సరిగ్గా ఉపయోగిస్తే మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు. ఈ రెండు మార్కెట్లో చాలా తొలగా లభిస్తాయి కూడా. మీ శరీరానికి ఎంతో ఆరోగ్యకరమైనవి. మలబద్ధకం నమస్యను నివారించగలుగుతాయంట్నారు.

మలబద్ధకం నుండి ఉపశమనం: మలబద్ధకంతో బాధపడేవారు ఆల్సాహారంలో అరటిపండు, పెరుగు తీసుకోవాలి. ఈ రెండు ఆహారాలు మీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. మలబద్ధకం నమస్యను అధిగమించేందుకు కూడా ఇవి మేలు చేస్తుంది. అరటిపండు, పెరుగు కలిపి తింటే ఎన్నో లాభాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. అదనంగా ఇందులో విటమిన్ల, కాల్షియం, ఖనిజాలు కూడా ఉన్నాయి. అరటిలో బరన్, విటమిన్ల, ఫైబర్ ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీరు ఆల్సాహారం నమయంలో ఈ రెండు ఆహారాలను తీసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రోజంతా శక్తి లభిస్తుంది.

పెరుగుతో కలిపి తింటే: అరటిపండ్లు తినడం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఫైబర్, పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. దీని కారణంగా కాల్షియం శోషణ జరుగుతుంది. ఆల్సాహారంలో అరటిపండు, పెరుగు చేర్చడం వల్ల మీ ఎముకలు దృఢంగా ఉంటాయి. అరటిపండుతో పాటు పెరుగు తింటే కొవ్వు కరుగుతుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. అలాగే దీనిని తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

మరకలు పోవాలంటే..?

ఆహారపదార్థాలకు తీపి తెచ్చే పంచదారతో మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయంట. అవేంటంటే చూద్దాం...

- ఫ్లవర్‌వాజుల్లో నీళ్ల మార్చిన ప్రతిసారీ ఆ నీళ్లలో పావుకప్పు పంచదార కూడా కలిపితే పూలు వాడిపోకుండా తాజాగా ఉంటాయి.
- బేక్ చేసిన బిస్కెట్లు, పఫ్‌లు నిల్వ చేస్తుంటే ఆ డబ్బాలో ఓ చిన్నమూటలో పంచదారని వేసి పెట్టండి. పదార్థాలు నిల్వ వాసన రాకుండా ఉంటాయి.
- దుస్తులపై పడ్డ ఆకు మరకలు పోవాలంటే గోరువెచ్చని నీళ్లలో పంచదారని కలిపి ఆ నీళ్ని మరకపై చిలకరించి పావుగంటపాటు వదిలేయాలి. కాసేపటికి నమ్ముతో తుడిస్తే మరక మాయమవుతుంది.
- చేతికంటిన మొండి గ్రీజు మరకలు పోవాలంటే కొద్దిగా పంచదార చల్లుకుని తర్వాత నమ్ముతో కడిగేనుకుంటే నరి. నులువుగా వదులుతుంది.

సహజ మెరుపు కోసం



సరిగ్గా ఏడైనా వేడుక ఉంటుందా వచ్చేస్తుందండీ పింపుల్. అందంగా కనిపించాలనుకున్నవుడే అలనట వేధిస్తుంటుంది. ప్రత్యేక రోజుల్లో మీరీ ఇదే పరిస్థితా? మెరిపించే చిట్కాలివిగో..

- చేవ పొడిలో తగినన్ని గులాబీ నీటిని కలిపి ముఖానికి పట్టించేయండి. ఆరాక తడిచేనుకుంటూ వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే నరి. మొదిమల పరిమాణాన్ని తగ్గించడమే కాదు చర్మానికో లోత్తైన శుభ్రత.
- నిద్ర లేకపోవడం వల్ల ముఖం కాంతి వీహీనంగా తయారవుతుంది. అందుకే ఉదయం లేవగానే ముఖాన్ని శుభ్రం చేసుకొని కొద్ది లేదా బాదం నూనెను ముఖానికి, ఒంటికి పట్టించేయండి. స్నానం తర్వాత విటమిన్ ఇ నూనెలున్న మాయశ్చరైజరిని రాస్తే నరి.
- బియ్యప్పిండి, బాదం పొడి, శనగపిండిల్లో ఏదో ఒకదాన్ని బేబుల్ స్పూను తీసుకొని దానిలో నిమ్మ రసాన్ని కలిపి ముఖానికి చెంచా చొప్పున పాలపొడి, తేనె కలిపి ముఖానికి అయిదు నిమిషాలు రుద్దేయండి. ఆపై నన్నిన పండు లేదా టొమాటోగానీ, ఆలారసం కానీ పట్టింది ఆరాక కడిగేస్తే నహజ మెరుపు వచ్చేనినట్టే.

కొండగట్టుకు రూ.500 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కళ్యాణ కట్ట, పుష్కరిణిని అభివృద్ధి చేస్తాం' అని ముఖ్యమంత్రి కేసీఆర్ కొండగట్టు అంజన్నక్షేత్ర అభివృద్ధిపై మాట్లాడారు. రెండున్నర దశాబ్దాల తరువాత జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ఈ క్షేత్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. పరిసరాలను పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా కొండగట్టు ప్రాంతాన్ని వీక్షించారు.

అలయ విస్తరణకు సేకరించాల్సిన భూమిని, సంబంధించిన అంశాలపై లోకేషన్ మ్యాపులో వూర్తిగా పరిశీలించారు. అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో రెండుగంటలపాటుపైగా నమీక్షించారు. యాదాద్రి తరహాలో కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని రూపురేఖలుమార్చి ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం మొత్తంగా రూ.600కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. వక్షం రోజుల కిందటే రూ.100కోట్లు మంజూరు చేసిన సీఎం.. మరో రూ.500కోట్లు ఇస్తామని చెప్పారు. కొండగట్టుపైకి ఘాటీరోడ్డును ఎలాంటి ప్రమాదాలకూ తావులేకుండా పునరుద్ధరించాలన్నారు. నిధులకు ఎలాంటి కొరతా లేదని, అవసరమైతే రూ.వెయ్యి కోట్లు కేటాయించేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యాదగిరిగుట్ట ఆలయ నిర్మాణం నమయంలో చేపట్టిన నూళ్ళ పరిశీలన, విస్తుతస్థాయి నమావేశాల మాదిరి అంజన్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు కూడా చేపడతామని చెప్పారు. ఏటా లక్షలాది మంది దీక్ష చేపడారని, వారికి అన్ని సౌకర్యాలతో కూడిన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నిర్మాణానికి సంబంధించి శిల్పులను నమతూర్చాలని ఆర్కిటెక్ట్ ఆనంద్ సాయికి సూచించారు. నమావేశంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత, వ్రభుత్వ చీఫ్‌విప్ బూస ప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, డాక్టర్ సంజయ్ కుమార్, రసమయి బాలకిషన్, బాల్క సుమన్, జీవన్ రెడ్డి, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్ నవ దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పట్టాలు తప్పిన గోదావరి

(మొదటిపేజీ తరువాయి)

మిగతా బోగీల్లో వ్రయాణికులను హైదరాబాద్‌కు తరలించారు. అయితే రైలు చాలా సేపు పట్టాలపై నిలవడంతో కొంతమంది వ్రయాణికులు రోడ్డుమార్గాన తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ వైతం ఇదే ట్రాక్‌పై వ్రయాణం చేస్తున్నది. దాని వేగానికి ఈ ట్రాక్ సామర్థ్యం మీద పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వ్రమాదంతో తెగిన రైలు పట్టాలు

రైలు పట్టాలు తప్పడంతో 219/31 మైలురాయి వద్ద పట్టాలు తెగిపోయాయి. మొత్తం 400 మీటర్ల మేరకు రైలుపట్టాలు వూర్తిగా ధ్వంనమయ్యాయి. అధికారులు యంత్రాలను తీనుకొచ్చి పట్టాలకు మంటామంటిన మరమత్తులు చేపట్టారు. విద్యుత్, ఇంజనీరింగు, మెకానికల్, సిగ్నలింగ్ కమ్యునల్, ఆర్పీఎస్ విభాగాల అధికారులు, సిబ్బంది తమ వనిల్లో నిమగ్నమయ్యారు. పట్టాల మరమత్తు సందర్భంగా రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని రైళ్లను దారి మళ్లించారు. దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుజ్ కుమార్ జైన్ వనునను దగ్గరుండి వర్యవేక్షించారు. వ్రమాదం జరిగిన తీరును వూర్తిగా దర్యాప్తు చేనిన తర్వాతే వెల్లడిస్తామని జీఎం తెలిపారు. కీనర ఆర్డీవో, ఘటకేనర తహనీల్దారు విజయలక్ష్మి తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని రైల్వే అధికారులు, సిబ్బందికి భోజన నౌకర్యం కల్పించారు. అలాగే మల్కాజిగిరి డీనీపీ జానకి, ఘుట్టేనర ఏనీ ఆళోక్ రెడ్డి వనులను వర్యవేక్షించారు. దాదాపు 400 మంది రైల్వేశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని పట్టాలకు మరమత్తులు చేస్తున్నారు. ఐదవారం అర్ధరాత్రి వరకు వనులు కొనసాగే అవకాశం ఉంది.

బీబీసీ విశ్వసనీయత ఎంతో గొప్పది..

(మొదటిపేజీ తరువాయి)

కామెడీగా కనపడుతోంది" అని అన్నారు.

రిషి నునాక్ నుందన అత్యంత పేలపం..

ఐటీ దాడులపై బ్రిటీన్ వ్రభుత్వం, ఆ దేశ వ్రధాని రిషి నునాక్ నుందించిన తీరును కూడా ఎన్.రామ్ తప్పుబట్టారు. బ్రిటీన్ వ్రభుత్వం, రిషి నునాక్ నుందన అత్యంత పేలవంగా ఉందన్నారు. బ్రిటన్ వ్రధాని రిషి నునాక్ ఈ విధంగా నుందించడం చాలా కొత్తగా ఉందన్నారు. "అత్యగౌరవం కలిగిన వ్రభుత్వంగా బ్రిటన్ నుంచి నేను ఆపించిన నుందన రాలేదు. మోడీ నర్కార్ చర్యలపై ఆందోళన వ్యక్తం చేన్తుందని ఆంచనవేశాను. రిషి నునాక్ చాలా కురరగా కనపించారు"అంటూ ఘాటుగా విమర్శించారు. మంగళవారం బీబీసీపై ఐటీ దాడులు ఎందుకు జరిగాయన్న దానిపై ఐటీ అధికారులు మీడియాకు ఒక వ్రకటన విడుదల చేశారు. 2012 నుంచి ఆదాయ వ్యయాలకు నంబంధించిన వివరాలను వరిశీలిన్తున్నట్లు మీడియాకు వెల్లడించారు. ఈ వరిశీలన సోదాలు కాదు, నర్వే మాత్రమేనని ఐటీ శాఖ విభాగం పేర్కొనటం గమనార్హం.

మనకేం అభ్యంతరం..

"ఈ వ్రకటనలో పేర్కొన్న ఆరోవణలు ఏకవక్షం, నవైన ఆధారాల్లేనివే. ఉద్దేశవూర్వకంగా ఆరోవణలు చేయటం తవు ఇండలో (ఐటీ ఆరోవణల్లో) నారాంశం లేదు. విచారణలో నిలబడేని కాదు. గతంలోనూ ఐటీ చేనిన ఏ ఆరోవణలూ నిరూపితం కాలేదు" అని వివరించారు. బీబీసీ డాక్యుమెంటరీకి, ఐటీ దాడులకు నంబంధముందా? అన్న వ్రశ్నపై మాట్లాడుతూ, "నృష్టంగా కనపడుతోంది. 99శాతం మంది అభివ్రాయం అదే. వ్రతీకారంతోనే ఐటీ దాడులు చేశారన్నది నృష్టంగా కనపడుతోంది. మంగళవారం రాత్రి, బుధవారం కూడా ఐటీ సోదాలు నిర్వహించారు. బీబీసీని ఒక రకమైన డిఫెన్స్‌లో పడేయాలన్నదే వ్యూహం. మీడియా స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యపై దాడులు ఇంతకు ముందూ ఉన్నాయి. అయితే ఇప్పుడు బీబీసీపై జరిగిన దాడి చాలా పెద్దది. భారత్ వ్రతిష్టను ఎక్కువగా నష్టపరిచింది. వ్రపంచంలోనే అతిపెద్ద వ్రజాస్వామ్య దేశమని, వ్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని వ్రధాని మోడీ చెవ్తుంటారుకదా. తాజా ఉదంతంతో ఆ మాటలకు విశ్వసనీయత తగ్గిందని" అన్నారు.

రెండో రోజూ ఐటీ సోదాలు

- అధికారుల వ్రశ్నలకు నమగ్ర నమాధానమిచ్చాం : బీబీసీ నూచన

భారత్‌లో బీబీసీ కార్యాలయాల్లో బుధవారం ఐటీ సోదాలు కొనసాగాయి. వ్రస్తుతానికి వీటిని ఐటీ నర్వేగా దర్యాన్న నంస్థ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. మన్ను ఎగవేతలకు పాల్పడుతోందన్న అనుమానంతో నర్వే నిర్వహిస్తున్నా మని ఒక వ్రకటనలో ఐటీ శాఖ తెలిపింది. తత్ఫలంలో బీబీసీ తన నిబ్బందికి మెయిల్ చేసింది. ఐటీ అధికారులకు నిబ్బంది అంతా నహకరించాలని, వారు అడిగిన వ్రశ్నలకు నమగ్రంగా నమాధానం ఇవ్వాలని నూచించింది. టీకథళ్లాల గురించి అడిగిన వ్రశ్నలకు వివరంగా బదులివ్వాలని కోరింది. బ్రాడ్‌కాస్ట్ విభాగంచారు కార్యాయాలకు రావాలని, మిగిలిన నిబ్బంది ఇంటి నుంచి పనిచేయాలని చెవ్పింది.

అలాగే ఈ నర్వే గురించి నామాజిక మాధ్యమాల్లో నుందించవద్దని ఇప్పటికే నిబ్బందికి నంస్థ నృష్టం చేనింది. గోద్రా మారణకాండ వెనుక ఆప్పటి గుజరాత్ నీఎం నరేంద్రమోదీ వ్రమేయం ఉందంటూ 'ఇండియా : ద మోదీ క్వశ్చన్' పేరిట రెండు భాగాలుగా విడుదలైన డాక్యుమెంటరీలో బీబీసీ పేర్కొంది. ఈ డాక్యుమెంటరీ ఎక్కడా వ్రనారం చేయరాదు..ఒంటూ కేంద్రం నిషేధం విధించింది. ఐటీ శాఖను రంగంలోకి దింపి..సోదాలు చేవట్టింది.

నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఉపనంహరణకు అవకాశముందన్నారు. మార్చి 13వ తేదీన ఉదయం 8గంటల నుంచి నాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నోడల్ ఆఫీనర్లను నియమించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

అధికారి పేరు	హోదా	అంశం
జి.వెంకటేశ్వర్లు	ఎన్‌డీనీ	బ్యాలెట్ పేపర్ల ముద్రణ, బ్యాలెట్ బాక్సులు
పి.వోజేష	ఏనీ(జడ్పీ)	ఎన్నికల నామగ్రి
నంధ్య	కేబీ(శాసనమభ)	మానవ వనరులు, నిబ్బంది నియామకం
వద్మజా	నీంబంపిహెచ్	హెల్ప్ డేనీ కార్యక్రమాలు
జె.నిర్మలాదేవి	దీఆఓ(జడ్పీ)	బలీ కార్యక్రమాలు
శ్యామ్‌బాబు	ఏనీ(యూనీడీ)	శిక్షణ కార్యక్రమాలు
నౌజన్య	పీడీ,యూనీడీ	శిక్షణ కార్యక్రమాలు
ఎన్.వ్రనాద్‌రెడ్డి	డైరెక్టర్, తవీడీఎం	మొబల్ కోర్ట్ ఆఫ్ కంవక్ట్, ట్రాన్స్‌పోర్ట్
ఎండీ జయాపుల్లీన్	ఈఎంవీ	డీఆరీఓ, పోలింగ్ కేంద్రాలు
మురుకు అలీ	నీనీఓర్‌ర్	మీడియా నెల్, మీడియా మానిటరింగ్ నెల్
బాషా	ఎన్టీటీ ఆఫీనర్	24/7 కాల్ నెంటర్
మహేష్ కులకర్ణి	నీబీఓ	బలోకర్లు, రిటర్నులు
విజయభాస్కర్‌రెడ్డి	ఎరీరబ్బున్‌ఎం	పోస్టల్ బ్యాలెట్

అదానీ గ్రూపుపై రేపు సుప్రీంకోర్టులో విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ పిఎస్ నరసింహలు అందుకు అంగీకరించారు. తొలుత దీనిని ఈ నెల 24న విచారిస్తామని కోర్టు చేర్కొన్నగా.. జే విషయంపై మరో రెండు పిటిషన్లు 17న విచారణకు రానున్నాయని ధర్మానన రృష్టికి న్యాయవాది తీనుకెళ్లారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీనుకొన్న న్యాయస్థానం ఈ పిల్‌పైనా అదే రోజున విచారణ జరుపుతామని తెలిపింది.

ఈ కుబేర్‌లో పేరుకుపోయిన బిల్లులు

- వెంటనే చెల్లించాలి టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బ్రైజరీల్లో ఆమోదం పొందినప్పటికీ వ్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈ కుబేర్‌లో బిల్లులు పేరుకుపోయాయని తెలంగాణ రాష్ట్ర బళ్ల ఉపాధ్యాయ పెడరేవన్ (టీఎస్‌యూటీఎఫ్) విమర్శించింది. వాటిని వెంటనే చెల్లించాలని రాష్ట్ర వ్రభుత్వాన్ని డిమాండ్ చేనింది. ఈ మేరకు ఆ నంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, వ్రధాన కార్యదర్శి చావ రవి ఐదవారం ఒక వ్రకటన విడుదల చేశారు. నమ్మిపెండ్ బిల్లులు, వీఆర్ఏ బకాయిలు, సెలవు వేతనాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్ వంటి బిల్లులన్నీ బ్రైజరీలో ఆమోదం పొంది నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయుల ఖాతాల్లో నగదు జమకావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆర్థిక నంవత్సరం ముగింపు దశలో ఆదాయపు పన్ను రిటర్స్‌లు నమర్పించే నంద్భంలో వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమ కాకున్నా బ్రైజరీలో ఆమోదం పొందిని కాబట్టి ఆ మొత్తాన్ని ఆదాయంలో చూపిని పన్ను కట్టాలంటూ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వివరించారు. ఆ నగదు ఈ నంవత్సరం మార్చి 31 లోగా ఖాతాలో జమవుతుందో లేదో తెలియదు కానీ ఈ నంవత్సరమే పన్ను కట్టాల్సి వస్తున్నదని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గతేడాది మార్చి 31లోపు నగదు విడుదల కాక పలు బిల్లులు రీ వ్యాలిడేట్ చేయించుకోవలసి వచ్చిందని పేర్కొన్నారు. ఈ ఏడాది అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఇప్పటివరకు బ్రైజరీల్లో ఆమోదం పొంది రాష్ట్ర వ్రభుత్వం చర్ల పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులకు నంబంధించిన నగదును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ వ్రత్యేక వ్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావుకు వారు లేఖ రాశారు.

టిప్పు సుల్తాన్ ఫాలోవర్స్ బతికుండటానికి వీల్లేదు..

(మొదటిపేజీ తరువాయి)

విద్వేన వ్యాఖ్యలు చేశారు. టిప్పు సుల్తాన్ ఎంతోమంది హిందువుల్ని బలవంతంగా మత మార్పిడికి గురిచేనారని, కర్ణాటకలో హిందూత్వ గ్రూపులు మెజార్టీ వ్రజలి వ్రభావితం చేస్తున్నాయి. టిప్పు నుల్తాన్ జయంతి అంశాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకుంది. జయంతి ఉత్సవాలు నిర్వహించాలన్న అధికార బీజేపీ వ్యూహానికి చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ టిప్పు నుల్తాన్‌ను తొలితరం స్వతంత్ర పోరాటయోధుడిగా పేర్కొందింది. నిర్వరామయ్య వ్రభుత్వం ఆయన జయంతి ఉత్సవాల్ని నిర్వహించింది. టిప్పు నుల్తాన్ అంశానికి బీజేపీ మతంరంగు పులుముతోంది. మెజార్టీ హిందువుల్ని భావోద్వేగానికి గురిచేస్తోంది. కాలీ గతంలోనూ బీజేపీ వ్రనంగించిన చేశారు. మతవరంగా హిందువుల్ని రెచ్చగొడుతూ వ్రనంగించటం ఆయనకు వరిపాటిగా మారింది త్వరలో జరగబోయే అనెంబ్లీ ఎన్నికల్ని టిప్పు వర్సెస్ సావార్కర్‌గా పేర్కొన్నాడు. ఈ ఏడాది ఏవ్రిల్-మేలో కర్ణాటక అనెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.

త్రిపురలో స్వేచ్ఛయుతంగా ఎన్నికలు జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీనుకోకపోవడం అదాని-మోడీల బంధాన్ని బహిర్గతం చేన్తున్నదన్నారు. వ్రభుత్వ రంగ నంస్థలైన ఎల్ఐనీ, ఎనీబీఐ నుంచి అదానీ నంస్థలు వేలకోట్ల రూపాయల రుణాలు తీనుకుని.. భ్రుతిమ లాభాలు చూపించే వ్రయత్నం చేశాయని, దేశ నంవదను దోపిడీ చేయడమూ దేశం కోనమేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్రజాస్వామ్యాన్ని బూనీ చేయడానికి వ్రయత్నిన్తున్న బీజేపీ వ్రభుత్వాన్ని ఓడించాలని ఎవరైనా చరిత్ర గర్భంలో కలిసి పోవాల్సిందేనని.. జే గతి మోడీ, కాషాయ కూటమికీ పడుతుందని హెచ్చరించారు. త్రిపురలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రీవ్రమైన హింనకాండ కొనసాగుతున్నదని, వ్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై, వ్రజలపై దాడులు చేస్తూ వ్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక

ఓటువేస్తామా?

బీజేపీ తీరుతో భయం గుప్పెట్లో త్రిపుర ఓటరు

బెదిరింపులు.. దాడులు.. విధ్వంసాలతో కాషాయపార్టీ భయానక తీరు
వామపక్ష పార్టీల నాయకులపై వరుస దాడులు
పార్టీ కార్యాలయాలు, అనుబంధ సంస్థల ఆఫీసుల ధ్వంసం
నగదు, మద్యం ప్రవాహం.. అధికార దుర్వినియోగం
నేడే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

ఈశాన్య రాష్ట్రం త్రిపుర అసెంబ్లీ ఎన్నికల సమరానికి సిద్ధమైంది. నేడు ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార బీజేపీ-ఐపీఎఫ్‌టీ కూటమి, ప్రధాన ప్రతిపక్షం సీపీఐ(ఎం) నేతృత్వంలోని కూటమి, ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు నేడు ఎన్నికల సంగ్రామంలో ఓటరు తీర్పును కోరనున్నారు. బీజేపీ పాలనలో మాత్రం త్రిపురలో రాజకీయ పరిస్థితులు గతంలో ఎన్నడూ లేనంతగా కిందకు దిగజారాయి. అధికార పార్టీకి కాస్త వ్యతిరేకంగా ఉన్నా.. ప్రతిపక్షానికి మద్దతు ఇచ్చినా.. భౌతిక దాడులు, బెదిరింపులు, హత్యా రాజకీయాలతో బీజేపీ చొకబారు రాజకీయాలు చేసిందని విశ్లేషకులు, ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు సాధారణ ఓటరూ అభిప్రాయపడ్డారు.

అగర్తల : గతంలో ఎన్నికలు ఎప్పుడున్నా.. ప్రజలు టీస్టాళ్ల వద్దనో, దుకాణాల వద్దనో.. తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా పంచుకునే వారు. అయితే, ఇప్పుడు మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధంగా మారింది. బీజేపీ పాలనలో రాజకీయాలపై చర్చ చేసుకునేంత స్వేచ్ఛకూడా ఇప్పుడు త్రిపురలో కనబడటం లేదు. 2018లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపురలో రాజకీయాల దారుణంగా దిగజారాయని విశ్లేషకులు తెలిపారు. బదేంద్ర బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య విలువలు పడిపోయాయన్నారు. ఈ బదేంద్ర పాలనలో లోక్‌సభ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, ఇతర ఉప ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కునూ స్వేచ్ఛగా వినియోగించుకోలేకపోయారని అన్నారు. దీంతో ఈ ఎన్నికల్లోనూ ఇవే పరిస్థితులు ఎదురవుతాయేమోనన్న భయంలో త్రిపుర ఓటరు ఉన్నారని విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్ర చరిత్రలో గతంలో చూడని పరిస్థితులను మించిన దృశ్యాలు బీజేపీ పాలనలో కనబడ్డాయన్నారు. బదేంద్ర పాలనలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలు, ఎంపీ ఎన్నికలలో బెదిరింపులు, అభ్యర్థులను నిలువుటుగ్గాయి. ఇంకొక స్థానాన్ని ఇండిపెండెంట్‌కు ఇచ్చాయి. ఇక టీఎంసీ పార్టీ 28 స్థానాల్లో, టిప్రా మోతా 43 సీట్లలో అభ్యర్థులను నిలిపింది. ఇతర చిన్న పార్టీల నుంచి 14 మంది, ఇండిపెండెంట్లు 55 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. త్రిపురలో మొత్తం 28 లక్షల మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించనున్నారు. మొత్తం 3337 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 28 బూత్‌లను తీవ్ర సమస్యాత్మక బూత్‌లుగా గుర్తించారు.

బరిలో 259 మంది

ఈనెల 4న నామినేషన్ల ఉపసంహరణ తర్వాత చివరకు ఎన్నికల బరిలో 259 మంది నిలిచారు. మొత్తం 60 స్థానాలకు గానూ బీజేపీ 55 మందిని, బరిలోకి దాని మిత్రపక్షం ఐటీఎఫ్‌టీ నిలుపుతున్నది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వామపక్ష కూటమి 46 స్థానాలు (ఇందులో సీపీఐ(ఎం) 43 స్థానాలు, సీపీఐ, ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చెరొక స్థానాల్లో), అలాగే ఈ కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్ 13 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలిపింది. తిప్రా మోతా పార్టీ 42 స్థానాల్లో పోటీ చేస్తున్నది. ఇక బీజేపీ మిత్రపక్షం ఐపీఎఫ్‌టీ 9 స్థానాల్లో పోటీ చేస్తున్నది. ఇక ఈ ఎన్నికల్లో ఆప్ 28 స్థానాల్లో పోటీ చేస్తున్నది. ఇక ఈ ఎన్నికల్లో ఆప్ 28 స్థానాల్లో పోటీ చేస్తున్నది. ఇక ఈ ఎన్నికల్లో ఆప్ 28 స్థానాల్లో పోటీ చేస్తున్నది.

మద్యం.. నగదు ప్రవాహం
ఈ ఎన్నికల్లో అధికార బీజేపీ మద్యం, నగదును విచ్చలవిడిగా ప్రవాహిస్తున్నది. రాష్ట్రమంతటా ఇవే పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇందుకు బీజేపీ తన చేతిలో ఉన్న అధికారాన్ని వినియోగిస్తున్నది. గోవితి జిల్లాల్లో లక్షల రూపాయల్లో నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 15 కార్టన్ల మద్యం, 7500 గంజా మొక్కలను ధ్వంసం చేసినట్లు ఎన్నికల అధికారి చెప్పారు.

హింస వంటివి చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. 2008, 2013, 2018 ఎన్నికలలో ఎన్నడూ కనిపించని అంతోనా ఇప్పుడు త్రిపుర ఓటరులో కనిపిస్తున్నదన్నారు. గతేడాది డిసెంబర్ 31న 'జీరో హింసకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కిరణ్ గిట్టి పిలుపునిచ్చే స్థాయికి వెళ్లడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నదని అన్నారు. అయినప్పటికీ.. ప్రజలలో మార్పు భయం పోవడం లేదు. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఓటరు లేవనెత్తుతున్న ప్రశ్న ఒక్కటే.. ' ఈ సారి మనం ఓటు వేయగలమా?' అని.

రాష్ట్రంలో బీజేపీ పాలనపై ప్రజలు విసుగు చెందారని సీపీఐ(ఎం), కాంగ్రెస్‌లు ఆరోపించాయి. దీంతో బీజేపీ ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేయడమే లక్ష్యంగా సీపీఐ(ఎం)-కాంగ్రెస్ కూటమి ఎన్నికల బరిలో నిలుస్తున్నది. విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు మా ఎత్తుకే కొదువన్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరీ, అలిండియా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గత ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య ఓట్ల చీలి అది బీజేపీకి లాభం చేకూర్చిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 నుంచి భయానక వాతావరణం నెలకొని ఉన్నది. రాష్ట్రంలో మంత్రుల ప్రమాణస్వీకారానికి ముందు బీజేపీ కార్యకర్తలు సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయాలు, లెనిన్ విగ్రహ ధ్వంసానికి దిగడం గమనార్హం. పంచాయతీ ఎన్నికలు, ఇతర స్థానిక ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు.. ఇలా ఏ ఒక్కటీ ఈ బదేంద్ర కాలంలో శాంతియుతంగా జరగలేదని విశ్లేషకులు తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో తూర్పు త్రిపుర ఎంపీ నియోజకవర్గంలోని 160 బూత్‌లలో రీపోలింగ్ జరిగింది. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ తీరు ఎంత దారుణంగా ఉన్నదో ఇలాంటి ఘటనలే తెలియజేస్తాయని జితేంద్ర చౌదరీ అన్నారు.

త్రిపుర శాసనసభ ఎన్నికల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని ప్రభావితం చేస్తుండటంపై సీపీఐ(ఎం) అందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి ఏచూరి లేఖ రాశారు. సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి రాసిన లేఖను

త్రిపుర ఎన్నికల్లో అమిత్ షా ప్రత్యక్ష జోక్యం
ఎన్నికల సంఘానికి సీపీఐ(ఎం) లేఖ

అయన ఆత చేశారు. శాసనసభ ఎన్నికల్లో నేరుగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకోవడం చాలా అందోళనకర అంశమని ఏచూరి పేర్కొన్నారు. ఇవిపరకు జరిగిన ఇసి నమూనేశంలో కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకొనే వీలుందని తాము అందోళన వ్యక్తం చేశామని అయన తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహిస్తామని ఆ నమూనేశంలో ఈసి హామీ ఇచ్చిందని ఏచూరి గుర్తు చేశారు. ఆ హామీకి భిన్నంగా కేంద్ర హోంమంత్రి జోక్యం చేసుకుంటున్న వ్యవహారాలపై మీడియాలో కథనాలు వస్తున్నాయన్నారు. తక్షణమే జోక్యం చేసుకొని ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఆడుగుపున్న జోక్యాలను తక్షణమే అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక పరిశీలకుల ద్వారా నివేదికలు తెప్పించుకొని కేంద్ర హోంమంత్రితో నమూనేశమైన ఎన్నికల అధికారులపైనా, బీజేపీ వ్యాప్తైనా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నామని అయన తెలిపారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

లోక్‌సభ ఎన్నికలు ముగిసిన కొన్ని నెలలకు వచ్చిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ 96.6 శాతం సీట్లను సాధించిందని దూరదర్శన్ న్యూస్ రానుకొచ్చింది. 6,646 సీట్లలో 5,652 సీట్లు ఏకగ్రీవం అయ్యాయని చెప్పొన్నది. ఎన్నికలు జరగకుండా అంత భారీ మొత్తంలో సీట్లు ఏకగ్రీవం కావడమేది ఎన్నికల సక్రమంగా జరిగాయనడానికి నిదర్శనం కాదని విశ్లేషకులు తెలిపారు.

ఈ ఎన్నికల్లో బెదిరింపులు, దమ్ము పంపకం, అధికార దుర్వినియోగం కీలక పాత్ర వహించిందని చెప్పారు. ఈ ఆసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇంాంటి పరిస్థితులే ఎదుర కావచనానికి హామీ ఏమిటని ప్రశ్నించారు.

కరోనా కాలంలో 2020లో త్రిపుర ట్రైబల్ ఏరియా అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్ (టీటీఏడీసీ) పదవీ కాలం ముగిసింది. ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం జరపకుండా చాలా కాలం పాటు వాయిదా వేశారు. అయితే, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరపాలని త్రిపుర హైకోర్టు ఆ సమయంలో ఒక ఉత్తర్వును జారీ చేయడం గమనార్హం.

సుదీర్ఘ వాయిదా అనంతరం 2021 ముగింపులో రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. హింస, రిగ్గింగ్ ఘటనలు పోటు చేసుకున్నాయి. అభ్యర్థులు పోలింగ్ బూత్‌లలోకి వెళ్లే అవకాశాలు లేకుండా పోయింది. బయటి వ్యక్తులు తమ ఏంపిల బదులు నొక్కుతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాలలో నిక్షిప్తం కావడం గమనార్హం. ఈ ఘటనలతో అదనపు బలగాల మోహరింపునకు ఆ నమయంలో సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

2022, జులైలో రాష్ట్రంలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. హింస చోటు చేసుకున్నదని సాక్షాత్తు సీతఱమనే ధ్రువీకరించారు. అయితే ఆ తర్వాత మాత్రం తమ ఎలాంటి దిద్దుబాటు చర్యలకూ దిగలేదు. మహిళలు, చిన్నారులు, విద్యార్థులు, ఆర్థికనిపుణులు ఎన్ని తేదాలు లేకుండా.. వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులపై బీజేపీ కార్యకర్తలు దాడులు గత బదేంద్రలో నిత్యకృత్యమయ్యాయి. ఓటర్లను బెదిరించడం.. వినకపోతే భౌతిక దాడులకు దిగడం వంటివి కాషాయపార్టీ చేసింది. ఇంట్లు, దుకాణాలు, పార్టీ కార్యాలయాలు, సొంత వ్యాపారాలు.. ఇలా ప్రతిపక్ష పార్టీలు, సంబంధిత నాయకులు, వ్యక్తులకు చెందినవాటికి నష్టం చేకూర్చే చర్యలకు దిగింది. ఓటర్ల వద్దకు, పోలింగ్ బూత్ దగ్గరకు సీపీఐ(ఎం) అభ్యర్థులెవరూ వెళ్లకుండా చూడాలని బీజేపీ పార్టీ నాయకులే వారి కార్యకర్తలకు పిలుపునివ్వడం గమనార్హం.

ఏఐఏడబ్ల్యూయూ మహాసభలు షురూ...



కష్టజీవులపై దాడి

(మొదటిపేజీ తరువాయి)

కలుపుకుపోవాలని సూచించారు. అలాగే బెంగాల్‌లో కార్మిక ఉద్యమం అనేక ఒడిదుకులు ఎదుర్కొంటూనే ముందుకెళ తోందని అన్నారు.

పేదరికం పోవాలి : సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

పేదరికం పోవడం ద్వారానే ప్రజల మనుగడ సార్థకమవుతుందనీ, దీనికోసం కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా పోరా డాలని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ అన్నారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పదో మహాసభలో ఆయన సౌహార్ద సందేశమిచ్చారు. ఇటీవల కాలంలో అస్సిరంగాల కార్మికులు తీవ్ర దుర్భర పరిస్థితులను, అలాగే మతోన్మాదుల దాడులను ఎదుర్కొంటున్నారని వివరించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రక్రియ మరింత వేగవంతమైందని తెలిపారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థను బీజేపీ దెబ్బతీస్తున్నదనీ, నియంతృత్వ విధానాలు అమలు చేస్తున్నదని వివరించారు. దీన్ని అడ్డుకోవాలంటే ప్రజలను మరింత చైతన్యం చేయాలని తెలిపారు. కలిసి పనిచేయడానికి ఉన్న అన్ని అవకాశాలూ గుర్తించి ముందుకెళ్లాలని అన్నారు.

అన్ని పోరాటాలకు మా మద్దతు : భారతీయ శ్రేణి మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల్

దేశంలో శీలమైన వరిస్తి తుల్లో ఏఐఏడబ్ల్యూయూ మహాసభలు జరుగుతు న్నాయనీ, పేదరికం పోవా లనీ, సామాన్య ప్రజల మను గడ కోసం సంఘం నిర్వ హించే అన్ని పోరాటాలకు బీకేఎంయూ తరుపున పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఏఐఏడబ్ల్యూయూ మహాసభల్లో సౌహార్ద సందేశమిచ్చారు.

కేంద్రంలో బీజేపీకి వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లోకి చొచ్చుకొస్తు ప్రజల మధ్య చీలికలు తెస్తోందని అన్నారు. ఈ తరహా చర్యల వల్ల నష్టపోయేది పేదలు, ముఖ్యంగా వ్యవసాయ కార్మికులేనని అన్నారు. దీన్ని ఐక్యంగా అడ్డుకోకపోతే దేశం తీవ్ర ఇబ్బందుల్లో పడుతుందని అన్నారు.

అమరవీరులకు నివాళి...

దేశంలో వివిధ ఘటనల్లో అశువులు బాసిన అమరవీరులకు మహాసభ నివాళులర్పించింది. ఏఐఏడబ్ల్యూయూ కాయింట్ సెక్రెటరీ అమియపాత్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో చనిపోయిన 33 మందికి సంతాపం ప్రకటించారు.

అలాగే వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఉంటూ మరణించిన 95 మందికి సంతాపం తెలిపారు. వైశాఖ పోరాట సమయంలో మరణించిన 735మందితోపాటు లఖింపూర్ ఖేరీ ఘటనలో మృతిచెందిన వారికి మహాసభ సంతాపం ప్రకటించింది. వీరితోపాటు బెంగాల్, త్రిపుర, కేరళలో ఉన్నుదల చేతుల్లో హత్యకు గురైన వామపక్ష నాయకులు, కార్యకర్తలకు మహాసభ సంతాపం ప్రకటించింది. ఆత్మహత్యకు పాల్పడిన రైతులు మహిళలు, యువత, విద్యార్థులకూ సంతాపం ప్రకటించారు. హింపాత్మ వాదుల చేతుల్లో హతులైనవారికి, సీఏఏ ఆందోళనల్లో ప్రభుత్వ హింసలో ప్రాణాలు కోల్పోయిన వారికీ, వేర్పాటువాదులు, ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైన వారికీ సంతాప సూచకంగా ఒక నిముషం మౌనం పాటించారు.

మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీల ఏర్పాటు

మహాసభ నిర్వహణకు వేర్వేరు కమిటీలను ప్రధాన కార్యదర్శి వెంకట్ ప్రతిపాదించారు. దీనికి మహాసభ ఆమోదం తెలిపింది. అధ్యక్షవర్గం : ఎ.విజయరాఘవన్, అమియపాత్ర, ఒ.ఎన్. అంబిక, ఎ.లాజర్, వి.వెంకటేశ్వర్లు, భూపేంచంద్ ఛానూ, బ్రిజ్‌లాల్ భట్ట

తీర్మానాల కమిటీ : వి.శివదాసన్, ఎన్.చంద్రన్, తుషార్‌హోమ్, ఆర్.వెంకటాముులు, దుర్గాసొమి, శ్యామలేదే, చంద్రప్ప హెూప్లేర,

అర్హత కమిటీ : విక్రమ్‌సింగ్, సిబి దేవదర్శనమ్, ఎ.అమృతలింగం, డి.సుబ్బారావు, బి.ప్రసాదు, బోలాప్రసాదు దివాకర్, సరితా శర్మ, ప్రేమసింగ్, నిర్మన్ సర్కార్

మినిట్స్ కమిటీ : బలిరామ్ బుంజే, నిర్మల్‌నాయక్, పి.అరవిందాక్షన్ మాస్టారు, వజీర్ హుస్సేన్, సతీష్‌మహార్, గీతా సాగర్ రామ్, నయన్‌భూయాన్, టి.బాబూమోహన్

స్వీరింగ్ కమిటీ : ఎ.విజయరాఘవన్, బి.వెంకట్, ఎం.వి.గోవిందన్‌మాస్టర్, అమియ పాత్ర, భానులాల్ సోహా, నిత్యానందస్వామి, ఎ.లాజర్‌భూన్, చాందీఛాను, కె.కోమలకుమారి, తుషార్‌హోమ్, వి.వెంకటేశ్వర్లు, బ్రిజ్‌లాల్ భట్ట, వి.శివదాసన్, విక్రమ్‌సింగ్.

క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం

ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య
మరింత బలోపేతం దిశగా కార్యాచరణ

బెంగాల్లో తృణమూల్ గూండాగిరీ, మతోన్మాద బీజేపీ దాడులను ఎదుర్కొంటున్నామనీ, అదే నమయంలో కార్యకర్తలు, వాందీర్లు ప్రస్తుతి ఏర్పాటును పూర్తి చేశారని ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదీప్ భట్టాచార్య తెలిపారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ నందర్భంగా తొరోజు ఆయన మాట్లాడారు. తీవ్ర ఒత్తిడుల మధ్య ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. బెంగాల్‌లోని మిద్నాపూర్‌లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ మరోసారి ఇక్కడ జరగడం అనందంగా ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో తృణమూల్ దాడునను ఎదుర్కొంటున్నామని వివరించారు. వామపక్ష ఉద్యమంలో బెంగాలీకు ముఖ్యంగా హౌరా ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. వ్యవసాయ కార్మిక నంఘం ఏర్పాటు అనంతరం జబీవల కాలంలో బలోపేతమవుతోందని పేర్కొన్నారు. ఏర్పాట్ల విషయంలో అన్నివైపుల నుంచి ఒత్తిడి వచ్చిందనీ, అయినా తాము ముందుకు వెళ్లామని చెప్పారు. వేదికలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం నిరాకరించిందని, ఇన్ని వారిపైనా ఒత్తిడులు పెంచిందని వివరించారు. అయినా మొక్కవోని ధైర్యంతో తాము మహాసభ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అయినా ఏర్పాట్లలో నుల్లు లోపాలు ఏర్పడ్డాయనీ, వాటిని అధిగమించామని అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన బెంగాల్లో ముఖ్యంగా కోల్‌కతా, హౌరా లాంటి నగరాల్లో ప్రస్తుత భయానక వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రజాతంత్ర ఉద్యమాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, కార్యకర్తలను, నాయకులను కోల్పోతున్నామని చెప్పారు. ప్రశ్నిస్తే చంపడం, దాడులు చేయడం తృణమూల్ పనిగా పెట్టుకుందని అన్నారు. వాటిని కూడా ధైర్యంగా ఎదుర్కొంటున్నామన్నారు.

విలేకర్లు కావలెను
కావాల్సిన ప్రాంతాలు :
* ఖమ్మం కలెక్టరేట్
* ఖానాపురం హవేలి
* గాంధీచౌక్
* ఏమ్మార్లు
* కొత్తగూడెం కలెక్టరేట్
* చుంచుపల్లి
* లక్ష్మీదేవిపల్లి
* గుండాల
* కొత్తగూడెం టౌన్
* భద్రాచలం రూరల్
* సారపాక
* మధిర రూరల్

అమలిపం జసపురం నివాదంతో పడుస్తున్న, నవతెలంగాణ బవపత్రికలో పని చేసేందుకుబలితిగ్గిన అవలేఖ. చక్కని రాత, నమాజాపట్ల రాజకీయ, నామాజిక, ఆర్థిక అంశాలపై అవగాహన ఉన్న వైతి ఒక్కటీ చక్కటి అవలాన. వెంటనే దరఖాస్తు చేసుకోండి. ఇంటర్. ఆపైన చదవిన వారు అర్హులు.

రాత పరీక్ష తేది : 20-02-2023

ప్రాంతాలకు విలేకర్లు కావలెను.

:సంప్రదించవలసిన చిరునామా :
సీపీఎం ఆఫీస్ ప్రక్కన, ఎన్ఎస్‌పి క్యాంప్,ఖమ్మం.
సెల్: 9490099343,341,342

అమలిపం జసపురం నవతెలంగాణ నమగ్ర తెలుగు బవపత్రిక

ఉద్యోగ అవకాశం
ప్రముఖ తెలుగు దినపత్రిక నవతెలంగాణ అడ్వర్టైజ్‌మెంట్ విభాగంలో పనిచేయుటకు ట్రాన్స్‌లేటర్లు (ఇంగ్లీషు నుండి తెలుగు అనువాదకులు) కావలెను. ఆకర్షణీయమైన వేతనం + ఇతర లలమెట్లు ఉంటాయి. ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్ల పై లేదా క్రింది చిరునామాలో నేరుగా సంప్రదించగలరు.
నవతెలంగాణ యు.ఎన్.ఐ. భవన్, ప్లాట్‌నెం. 21/1, అజామాబాద్, జర్నలిస్ట్ కాలనీ, బంజారాహిల్స్ రోడ్ నెం.2, హైదరాబాద్-500020. ఫోన్: 9490099090, 9490099054

ష నిర్యాణము ష
ఓం నమో వేంకటేశాయ
ఓం నమో వేంకటేశాయ
ఓం నమో వేంకటేశాయ